తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం 05.07.2024 | సంపుటి : 10 సంచిక : 356 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.APTEL / 2013 /50370
తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698




# మా బొగ్గు గనులు మాకే ఇవ్వండి

## బొగ్గు బ్లాకులు సింగరేణికే కేటాయించండి

తెలంగాణ అభివృద్ధికి సహకరించండి • విభజన సమస్యలు పరిష్కరించండి



ప్రధాని నరేంద్ర మోడీని ఆప్యాయంగా పలకరిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

- హైదరాబాద్‌కు ఐటీఐఆర్‌ను పునరుద్ధరించాలి
- రాష్ట్రానికి 25 లక్షల ఇళ్లు మంజూరు చేయండి
- రక్షణ శాఖ భూముల 2,450 ఎకరాలు కేటాయించండి
- విభజన చట్టంలో పేర్కొన్న అంశాలను నెరవేర్చాలి
- ప్రధానమంత్రి మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

ఢిల్లీ(జనంసాక్షి): సింగరేణి పరిధిలోని బొగ్గు గనులను సింగరేణికే కేటాయించాలని, ప్రస్తుతం వేలంలో పెట్టిన శ్రావణపల్లి బొగ్గు బ్లాక్ ను వేలం జాబితా నుంచి తొలగించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ రంగంలో ఉన్న సింగరేణి కాలరీస్ కంపెనీ (ఎస్‌సీసీఎల్)లో తెలంగాణ ప్రభుత్వానికి 51 శాతం, కేంద్ర ప్రభుత్వానికి 41 శాతం వాటాలున్నట్లు ప్రధాన మంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. గనులు, ఖనిజాభివృద్ధి నియంత్రణ చట్టంలోని (ఎంఎండీఆర్) సెక్షన్ 11ఏ/17 (ఏ) (2) ప్రకారం వేలం జాబితా నుంచి శ్రావణపల్లి గనిని తొలగించాలని, అదే సెక్షన్ ప్రకారం గోదావరి లోయ బొగ్గు నిల్వల క్షేత్రం పరిధిలోని కోయగూడెం, సత్తుపల్లి బ్లాక్ 3 గనులనూ సింగరేణికే కేటాయించాలని ప్రధాన మంత్రి మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. రాష్ట్రంలోని విద్యుదుత్పత్తి కేంద్రాల అవసరాలు తీర్చేందుకు ఈ గనుల కేటాయింపు కీలకమైనందున, సింగరేణికే కేటాయించాలని

మిగతా 2లో..

## అధిష్టానానిదే తుదినిర్ణయం

మంత్రివర్గ విస్తరణ, పీసీసీ నియామకంపై సీఎం రేవంత్ రెడ్డి

టార్చిలైట్ వేసి వెతికినా బీఆర్ఎస్ కనిపించదని ఎద్దేవా

న్యూఢిల్లీ(జనంసాక్షి): మంత్రివర్గ విస్తరణ, పీసీసీ నియామకంపై అధిష్టానందే తుది నిర్ణయమని సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మరోసారికి ఢిల్లీకి వెళ్లిన ఆయన అధిష్టానం ఇంకా ఏమీ ఖరారు చేయలేదని,మంత్రి వర్గ పునర్వ్యవస్థీకరణ అవుతుందనే దానికి

మిగతా 2లో..

## నిఘా విభాగం పటిష్టతకు నిధులు కేటాయించండి

- అదనపు ఐపీఎస్ పోస్టులు మంజూరు చేయండి
- సీఆర్పీఎఫ్ జేటీఎఫ్ క్యాంపులు ఏర్పాటుచేయాలి
- కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు సీఎం రేవంత్ రెడ్డి వినతి

ఢిల్లీ(జనంసాక్షి): రాష్ట్ర స్థాయి అత్యున్నత నిఘా విభాగాలైన తెలంగాణ యాంటీ నార్కొటిక్స్ బ్యూరో (టీజీ న్యాబ్), తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీ సీఎస్‌బీ) ఆధునీకరణకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు

మిగతా 2లో..



## హైదరాబాద్‌లో రియల్ బూమ్

- గత ఆరు నెలల్లో ఈ రంగం గణనీయమైన పురోగతి సాధించింది
- ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2లో

## రాజ్యసభకు కేకే రాజీనామా

ఛైర్మన్ ధన్‌కడ్‌కు రాజీనామా పత్రం సమర్పణ



న్యూఢిల్లీ(జనంసాక్షి): కాంగ్రెస్‌లో చేరిన వెంటనే రాజ్యసభ సభ్యత్వానికి కే కేశవరావు గురువారం రాజీనామా సమర్పించారు. ఈ మేరకు ఆయన రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్‌కు రాజీనామా అందజేశారు. గురువారం ఆయన ఛైర్మన్ దన్‌కడ్‌ను కలిసి రాజీనామా లేఖను అందచేశారు. బిఆర్ఎస్ పార్టీ ఆయనను రాజ్యసభకు

మిగతా 2లో..

## ద్వితీయ శ్రేణి నగరాల్లోనూ ఐటీ విస్తరణ

రాక్స్ ఐటీ పార్కు ప్రారంభోత్సవంలో శ్రీధర్ బాబు

విదేశాల్లోని తెలంగాణ వాసులు రాష్ట్రానికి వచ్చి ఐటీ కార్యాలయాలు స్థాపించాలి

వారికి ఇక్కడ అన్ని సదుపాయాలు కల్పిస్తామని వెల్లడి



హనుమకొండ(జనంసాక్షి): రాష్ట్రంలోని ద్వితీయ శ్రేణి నగరాల్లోనూ ఐటీ విస్తరించాలన్నదే తమ సంకల్పమని తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. హనుమకొండలో రాక్స్ ఐటీ పార్కును ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఐటీ పరిశ్రమకు పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. విదేశాల్లోని తెలంగాణ వాసులు రాష్ట్రానికి వచ్చి ఐటీ కార్యాలయాలు

మిగతా 2లో..

## పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోండి

రాహుల్‌కు కేటీఆర్ వినతి



హైదరాబాద్(జనంసాక్షి): రాజ్యాంగం గురించి పదేపదే మాట్లాడి రాహుల్ గాంధీ రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టడంలో విఫలమయ్యారని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాజ్యాంగంలోని పదవ షెడ్యూల్ కి కట్టుబడి ఉన్నామని చెప్తున్న రాహుల్ గాంధీ, ఒకవైపు ఇతర పార్టీలలో గెలిచిన వారిని కాంగ్రెస్లో

మిగతా 2లో..

## చిగురించిన ప్రజాస్వామ్యం

మళ్లీ ముఖ్యమంత్రిగా హేమంత్ సోరెన్‌ప్రమాణం



రాంచీ(జనంసాక్షి): జేఎంఎం నేత హేమంత్ సోరెన్ ఝార్ఖండ్ ముఖ్యమంత్రిగా మూడోసారి పగ్గాలు చేపట్టారు. గురువారం సాయంత్రం ఆయన సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. రాంచీలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ఆయనతో ప్రమాణం చేయించారు. భూకుంభకోణం కేసులో అరెస్టయి ఇటీవలే బెయిల్‌పై విడుదలైన హేమంత్.. 5 నెలల తర్వాత మళ్లీ ఇప్పుడు ముఖ్యమంత్రి

మిగతా 2లో..

## మమ్మల్ని మా తెలంగాణకు పంపండి



- మా రాష్ట్రానికి పదేళ్లుగా దూరం పెడతారా!
- ఆంధ్రాలో తెలంగాణ ఉద్యోగుల వేడుకోలు

అమరావతి(జనంసాక్షి): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత.. ఏపీకి చెందిన కొందరు ఉద్యోగులు తెలంగాణలో.. తెలంగాణకు చెందిన మరికొందరు ఉద్యోగులు.. ఆంధ్రప్రదేశ్‌లో విధుల్లో కొనసాగుతూనే ఉన్నారు.. అయితే, సొంత ప్రాంతానికి వెళ్లడానికి వాళ్లు ఎప్పటి నుంచో ప్రయత్నాలు సాగిస్తూనే ఉన్నారు. ఇప్పుడు మరోసారి ఈ అంశం తెరపైకి వచ్చింది.. తమను ఆంధ్రప్రదేశ్ నుంచి రిలీవ్ చేయాలని తెలంగాణ ఉద్యోగులు విజ్ఞప్తి చేస్తున్నారు.. ప్రస్తుతం ఏపీలో 712 మంది స్థానికత ఉన్న ఉద్యోగులు పని చేస్తున్నట్టు వెల్లడించారు.. సచివాలయం, వివిధ హెచ్‌వోడీల కార్యాలయాలు, 9, 10వ షెడ్యూల్ సంస్థల్లో పని చేస్తున్న 224 మంది రాష్ట్ర కేడర్

మిగతా 2లో..

## భారాస ఓటమి దేశ రైతాంగాన్ని నిరుత్సాహపరిచింది

కార్యకర్తలు, నాయకులతో సమావేశంలో కేసీఆర్ • అధైర్యపడొద్దని భరోసా



హైదరాబాద్(జనంసాక్షి): ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటైన తెలంగాణ అనతికాలంలోనే దేశానికి ఆదర్శంగా పాలనను అందించిందని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు అన్నారు. విద్యుత్, సాగునీరు, వ్యవసాయ తదితర రంగాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యాచరణ దేశ చరిత్రలోనే ముందెన్నడూ లేని విధంగా కొనసాగిందని పేర్కొన్నారు. తెలంగాణ వ్యవసాయ ప్రగతిని చూసి మహారాష్ట్రవంటి పక్క రాష్ట్రాల ప్రజలు తమకూ కేసీఆర్ పాలన కావాలని కోరుకున్నారని తెలిపారు. ఖమ్మం, మహబూబాబాద్, వేములవాడ, నర్సాపూర్, ఇబ్రహీంపట్నం తదితర ప్రాంతాల నుంచి తనను కలిసేందుకు వచ్చిన నాయకులు, కార్యకర్తలతో ఎర్రవెల్లిలోని వ్యవసాయక్షేత్రంలో కేసీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అన్నివర్గాలను కడుపులోపెట్టుకొని తెలంగాణను సకలం బాగుచేస్తున్న కేసీఆర్ పాలన పోతదనుకోలేదని, జరిగిన పొరపాటుకు తెలంగాణ సమాజం బాధపడుతున్నదని కార్యకర్తలు,

మిగతా 2లో..



## బాంబుల వర్షం

ఇజ్రాయెల్‌పై 200 రాకెట్లుతో విరుచుపడ్డ హెజ్‌బొల్లా

జెరుసలెం(జనంసాక్షి): ఇజ్రాయెల్ లెబనాన్‌లోని హెజ్‌బొల్లాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. గ్రూప్ సీనియర్ కమాండర్ మహమ్మద్ నామేహ్ నజీర్‌ను ఓ వైమానిక దాడిలో ఇజ్రాయెల్ హతమార్చిన విషయం తెలిసిందే. దీనికి ప్రతీకారంగా ఆ దేశ సైనిక స్థావరాలే లక్ష్యంగా 200కు పైగా రాకెట్లు, 20కిపైగా ఆత్మాహుతి డ్రోన్లు ప్రయోగించినట్లు హెజ్‌బొల్లా ప్రకటించింది. గాజాలో పోరు ప్రారంభమైన తర్వాత ఈ గ్రూపు జరిపిన అతిపెద్ద దాడుల్లో ఇదీ ఒకటి. లెబనాన్ భూభాగం నుంచి కొన్ని రాకెట్లు ఇజ్రాయెల్‌లోకి ప్రవేశించాయని, చాలా వాటిని కూల్చేసినట్లు టెల్‌అవీవ్ తెలిపింది. హెజ్‌బొల్లా దాడుల అనంతరం ఇజ్రాయెల్ సైన్యం కూడా దక్షిణ లెబనాన్ ప్రాంతంపై విరుచుకుపడింది. రామ్యెహ్, హూలా పట్టణాల్లోని ఆ గ్రూపు మిలిటరీ నిర్మాణాలపై పెద్ద ఎత్తున దాడులు జరిపినట్లు వెల్లడించింది. హూలాపై జరిగిన దాడిలో ఒకరు మృతి చెందినట్లు లెబనాన్ వార్తా సంస్థ తెలిపింది. ఇదిలా ఉండగా.. గతేడాది అక్టోబర్ 7న హమాస్ విధ్వంసం సృష్టించిన తర్వాత.. ఇజ్రాయెల్

మిగతా 2లో..

## రాజ్యాంగ ఉల్లంఘనలో మోడీకి సాటిలేదు

- తిరిగి కాంగ్రెస్‌పై ఆరోపణలు దారుణం
- సభను తప్పుదోవ పట్టించేలా మోడీ వ్యాఖ్యలు
- స్పీకర్‌కు మాణిగం ఠాకూర్ లేఖ



న్యూఢిల్లీ(జనంసాక్షి): రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతున్న మోడీ ప్రభుత్వం ..రాజ్యాంగానికి అతిపెద్ద వ్యతిరేకి కాంగ్రెస్ పార్టీయేనని మోడీ చేస్తున్న ఆరోపణలపై కాంగ్రెస్ మండిపడింది. ప్రజల్ని తప్పుదోవ పట్టించేందుకు కల్లబొల్లిమాటలు చెబుతోందని ప్రధాని మోదీ విమర్శించిన నేపథ్యంలో.. కాంగ్రెస్ పార్టీ లేఖాస్త్రం సంధించింది. మోదీ, భాజపా ఎంపీ అనురాగ్ ఠాకూర్ సత్యదూరమైన ప్రకటనలు చేస్తూ సభను తప్పుదోవ పట్టించారని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు కాంగ్రెస్ సీనియర్ నేత మాణికం ఠాగూర్ లేఖ

మిగతా 2లో..

## దిల్లీ,హరియాణాల్లో ఆప్‌తో పొత్తు ఉండదు



అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ నిర్ణయం

దిల్లీ(జనంసాక్షి): కాంగ్రెస్ నేతృత్వంలో ప్రతిపక్షాలు 'ఇండియా' కూటమి గా ఏర్పడి ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో సానుకూల ఫలితాలు సాధించాయి. ఇదే ఉత్సాహంతో త్వరలో జరగనున్న ఆయా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లోనూ సత్తా చాటేందుకు సన్నద్ధమవుతున్నాయి. ఈ క్రమంలోనే పొత్తుల విషయంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ కీలక వ్యాఖ్యలు చేశారు. దిల్లీ,

మిగతా 2లో..

## 8 నుంచి మోడీ రష్యా పర్యటన ఖరారు



న్యూఢిల్లీ(జనంసాక్షి): ప్రధాని నరేంద్ర మోదీ రష్యా పర్యటన ఖరారైంది. ఈ నెల 8-10వ తేదీల్లో ఆయన రష్యాతో పాటు ఆస్ట్రియాలో అధికారిక పర్యటన చేపట్టనున్నట్లు భారత విదేశాంగశాఖ ప్రకటించింది. గత అయిదేళ్లలో ప్రధాని మోదీకి రష్యా పర్యటన ఇది తొలిసారి కావడం గమనార్హం. ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర తర్వాత మాస్కోను సందర్శించనుండటం ఇదే మొదటిసారి. అదేవిధంగా.. భారత ప్రధాని ఆస్ట్రియాకు వెళ్లడం 41 ఏళ్లలో ఇదే ప్రథమం. రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ ఈ నెల 8, 9వ తేదీల్లో ఆ దేశంలో

మిగతా 2లో..

## యువతిపై అత్యాచార ఘటనపై మహిళా కమిషన్ సీరియస్

దర్యాప్తు జరిపి నివేదిక ఇవ్వాలని డిజిపికి ఆదేశం

న్యూఢిల్లీ(జనంసాక్షి): మియాపూర్‌లో రియల్ ఎస్టేట్ కార్యాలయంలో పనిచేస్తున్న యువతిపై అత్యాచారయత్నం జాతీయ మహిళా కమిషన్ తీవ్రంగా పరిగణించింది. పారదర్శకంగా విచారణ జరిపి మూడు రోజుల్లో వివరణ

మిగతా 2లో..

## శాంతి నెలకొల్పేందుకు కృషి చేయాలి

'వాస్తవాధీన రేఖ'ను గౌరవించాల్సిందే • చైనాకు భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ స్పష్టం



న్యూఢిల్లీ(జనంసాక్షి): వాస్తవాధీన రేఖను గౌరవించడంతోపాటు సరిహద్దులో శాంతిని నెలకొల్పేందుకు కృషి చేయాల్సిందేనని భారత విదేశాంగశాఖ చైనాకు స్పష్టంచేసింది. వీటితోపాటు సరిహద్దులో నెలకొన్న ఇతర సమస్యలను వీలైనంత తొందరగా పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపింది. కజఖిస్థాన్‌లోని అస్తానాలో జరిగిన షాంఘై సహకార సంస్థ వార్షిక సదస్సులో భాగంగా చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీతో భారత విదేశాంగ మంత్రి

మిగతా 10లో..

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
05.07.2024



## రోశయ్యను స్మరించుకోవడం
# మన అందరి బాధ్యత

ఉప్పల శ్రీనివాస్ గుప్త

హైదరాబాద్(జనంసాక్షి):రోశయ్యను స్మరించుకోవడం మన అందరి బాధ్యత అని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. గురువారం మాజీ ముఖ్యమంత్రి ఆర్యవైశ్య ముద్దు బిడ్డ కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా బల్కం పేట లోని వారి నివాసంలో రోశయ్య కుమారుడు కొణిజేటి శివ సుబ్బారావు రోశయ్య సతీమణి ఆధ్వర్యంలో జయంతి వేడుకల్లో పాల్గొని నివాళులు అర్పించారు.వారి ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని కేంద్ర ప్రభుత్వం భారత రత్న ప్రకటించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## మెరుగైన సేవలతో
# సిటీజన్ కోపారేటివ్ సొసైటీ బ్యాంకు




ఖమ్మం(జనంసాక్షి):ఖాతాదారులకు మెరుగైన సేవలను అందిస్తూ, వారి విశ్వాసాన్ని పొందుతున్న బ్యాంకు గా సిటీజన్ కోపారేటివ్ సొసైటీ బ్యాంకు ముందుకెళ్తోందని మాజీ ఎమ్మెల్యే పువ్వాడ నాగేశ్వరరావు అన్నారు.గురువారం సిటీలోని ప్రైవేట్ హల్ లో ఖాతాదారుల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా వచ్చిన పువ్వాడ నాగేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత 27 ఏళ్ల క్రితంవాసిరెడ్డి హన్మంతరావు స్థాపించిన బ్యాంకు ఇప్పుడు 5 రాష్ట్రాల్లో 42 బ్రాంచ్ లుగా ఏర్పడి,4 వేల కోట్ల లావాదేవిలతో ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడం అభినందనీయమని తెలిపారు.అనంతరం సొసైటీ చైర్మన్ పిఆర్వీపిఎస్ రాజు,మేనేజింగ్డైరెక్టర్ కె.వి.సుబ్బయ్య మాట్లాడారు. దేశంలోని 10 సొసైటీలలో తమ సొసైటీ ముందంజలో ఉందన్నారు.షేర్ హోల్డర్ కు గత ఏడాది 18శాతం డివిడెంట్ చెల్లించడమే కాకుండా, సేవింగ్ ఖాతాపై 6.5 శాతం వడ్డీ డిపాజిట్లపై 10 శాతం అత్యధిక వడ్డీ చెల్లిస్తున్నట్లు వివరించారు.ఈ ఏడాది డిసెంబర్ నాటికి 5 వేల కోట్ల లావాదేవీలు పూర్తి చేయాలని కమిటీ సభ్యులకు సూచించారు.ఖమ్మం శాఖ ఎదుగుదల బాగుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం బ్రాంచ్ ఆర్ఎం జి.సాయి బాబు,మ్యానేజర్ కె.సైదేశ్వరరావు,స్టాఫ్ టి.ప్రమోద్ కుమార్,కె.రాజేష్, జి.హరీష్,సీహెచ్. రాం గోపాల్,ఎం. లక్ష్మణ్ రావు పాల్గొన్నారు.

## యువతిపై అత్యాచార ఘటనపై
# మహిళా కమిషన్ సీరియస్

ఇవ్వాలని డీజీపీ రవిగుప్తాను ఆదేశించింది. బాధితురాలికి మెరుగైన వైద్య పరీక్షలు ఉచితంగా అందించాలని లేఖలో కమిషన్ పేర్కొంది. నిందితులకు శిక్షపడేలా చర్యలు తీసుకోవాలని కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. రియల్ ఎస్టేట్ కంపెనీలో పని చేస్తున్న యువతిపై అదే కంపెనీ ఉద్యోగులు అత్యాచారానికి పాల్పడ్డారు. ఆమెకు మత్తు మందు ఇచ్చి గ్యాంగ్ రేప్ చేశారు. జూన్ 30న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఏపీలోని కడప జిల్లాకు చెందిన ఓ యువతి(25) ఉద్యోగం కోసం ఈ ఏడాది జనవరిలో హైదరాబాద్కు వచ్చింది. ఉప్పల్లో విమెన్స్ హాస్టల్లో ఉంటున్నది. ఉద్యోగం కోసం వెతుకుతున్న క్రమంలో మియాపూర్లోని జేఎస్ఆర్ రియల్ ఎస్టేట్ కంపెనీలో సేల్స్ ఎగ్జిక్యూటివ్గా అవకాశం వచ్చింది. దీంతో గత నెల 29న అక్కడ జాబ్ లో జాయిన్ అయింది. అదే కంపెనీలో జహీరాబాద్కు చెందిన సంగారెడ్డి, ఏపీలోని కర్నూల్ జిల్లాకు చెందిన జనార్ధన్ పని చేస్తున్నారు. వీళ్లిద్దరూ ఆమెతో పరిచయం పెంచుకున్నారు. గత నెల 30న యాదగిరిగుట్టలో కంపెనీ మీటింగ్ ఉండగా, దానికి తీసుకెళ్తామని చెప్పారు. యువతిని 30న ఉదయం సన్ సిటీలో కలిశారు. అక్కడి నుంచి మియాపూర్లోని శ్రీలక్ష్మి హాస్టల్ కు తీసుకొచ్చి, అక్కడ ఫ్రెషప్ కావాలని చెప్పారు. ఆ తర్వాత అదే రోజు మధ్యాహ్నం హాస్టల్ కు వచ్చి కారులో యాదగిరిగుట్టకు తీసుకెళ్లారు. కంపెనీ మీటింగ్ ముగిసేసరికి రాత్రి 9 గంటలైంది. ఆ తర్వాత కారులో ముగ్గురూ హైదరాబాద్ కు బయలుదేరారు. అయితే మార్గ మధ్యలో రాత్రి 10:30 గంటల ప్రాంతంలో కారు బ్రేక్ డౌన్ అయినట్టు సంగారెడ్డి, జనార్ధన్ నటించారు. నిర్మాణంలో ఉన్న ఓ బిల్డింగ్ వద్ద కారును నిలిపివేశారు. కారు స్టార్ట్ కావడం లేదని నమ్మించారు. తినడానికి ఏమైనా తేవాలా? అని యువతిని అడిగారు. ఆమె వద్దన్నా.. జనార్ధన్ దగ్గర్లోని షాప్కి వెళ్లి స్వీట్స్, కూల్డ్రింక్ తీసుకొచ్చాడు. అప్పటికే తమ వద్ద సిద్ధంగా ఉంచుకున్న మత్తు మందును కూల్డ్రింక్లో కలిపి యువతికి ఇచ్చారు. దీంతో ఆమె నిద్రలోకి జారుకుంది. ఆ తర్వాత సంగారెడ్డి, జనార్ధన్ కారులోనే యువతిపై అత్యాచారానికి పాల్పడ్డారు. ఆమెను చిత్రహింసలకు గురిచేశారు. ఈ నెల 1న తెల్లవారుజామున 3 గంటల వరకు లైంగిక దాడికి పాల్పడ్డారు. అనంతరం బాధితురాలిని మియాపూర్ లోని హాస్టల్ వద్ద దించి వెళ్లిపోయారు. బాధితురాలు స్పృహలోకి వచ్చిన తర్వాత ఉప్పల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ రిజిస్టర్ చేశారు. ఆ కేసును మియాపూర్ పీఎస్ కు ట్రాన్స్ ఫర్ చేశారు.

## ఢిల్లీ, హరియాణాల్లో ఆప్తో పొత్తు ఉండదు

హరియాణాల్లో కాంగ్రెస్- ఆప్ లు కలిసి పోటీచేసే అవకాశం లేదని 'పీటీఐ' వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. మహారాష్ట్రలో శివసేన (యూబీటీ), ఎన్సీపీ (ఎస్సీపీ)లతో, ఝార్ఖండ్లో జేఎంఎంతో కలిసి బరిలోకి దిగుతామని తెలిపారు."సార్వత్రిక ఎన్నికల కోసమే 'ఇండియా' కూటమి అని గతంలో చెప్పాను. అసెంబ్లీ ఎన్నికల విషయంలో ఫార్ములా అంటూ ఏదీ లేదు. స్థానిక పరిస్థితులను బట్టి ఆయా రాష్ట్రాల పీసీసీలు, కూటమిలోని ఇతర భాగస్వామ్య పక్షాలు పొత్తుపై నిర్ణయం తీసుకుని ముందుకెళ్తాయి. పంజాబ్లో మా కూటమి లేదు. లోక్సభ ఎన్నికల్లో హరియాణాలో ఆప్కు ఓ సీటు ఇచ్చాం. కానీ, అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పోటీ చేస్తామని భావించడం లేదు. ఢిల్లీలోనూ పొత్తు ఉండదని ఆప్ స్వయంగా చెప్పింది" అని జైరాం రమేశ్ తెలిపారు. లోక్సభ ఎన్నికల్లో ఢిల్లీలో కాంగ్రెస్, ఆప్ కలిసి పోటీ చేయగా.. పంజాబ్లో మాత్రం వేర్వేరుగా పోటీ చేసిన విషయం తెలిసిందే.

## 8 నుంచి మోడీ రష్యా పర్యటన

పర్యటించనున్నారు. 22వ భారత్- రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొంటారు. ఇరుదేశాల మధ్య సంబంధాలను నేతలిద్దరూ సమీక్షిస్తారు. ప్రాంతీయ, ప్రపంచ అంశాలపై చర్చలు జరుపుతారు. అనంతరం ఆస్ట్రియాను సందర్శించనున్నారు. స్థానిక నేతలతో సమావేశమవుతారు. అక్కడి వ్యాపార ప్రముఖులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. మాస్కో, వియన్నాల్లోని ప్రవాస భారతీయులతోనూ సంభాషిస్తారు' అని విదేశాంగశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రధాని మోదీ ఇంతకు మునుపు 2019లో రష్యాలో జరిగిన ఆర్థిక సదస్సుకు హాజరయ్యారు. వ్యూహాత్మక భాగస్వామ్యంలో భాగంగా ఇప్పటివరకు రష్యా, భారత్ల నడుమ 21 సార్లు వార్షిక భేటీలు జరిగాయి. చివరిసారిగా 2021 డిసెంబరులో ఢిల్లీ వేదికగా పుతిన్ ఈ చర్చల్లో పాల్గొన్నారు. మూడేళ్ల విరామం అనంతరం 22వ వార్షిక సమావేశం జరగనుంది. ఉక్రెయిన్పై యుద్ధాన్ని ముగించే విషయాన్ని కూడా పుతిన్తో మోదీ చర్చించే అవకాశం ఉన్నట్లు భావిస్తున్నారు.

# మా బొగ్గు గనులు మాకే ఇవ్వండి



ప్రధానమంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆయన నివాసంలో గురువారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిశారు. బొగ్గు గనుల కేటాయింపు, ఐటీఐఆర్ పునరుద్ధరణ, రక్షణ భూముల కేటాయింపు, రాష్ట్ర పునర్విభజన చట్టంలోని అంశాలపై ప్రధానమంత్రితో ముఖ్యమంత్రి చర్చించారు. ప్రధానమంత్రి నివాసానికి మధ్యాహ్నం 12.30 గంటలకు చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుమారు గంటసేపు రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై ప్రధానమంత్రితో చర్చించారు. ప్రధానమంత్రితో ముఖ్యమంత్రి భేటీలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొన్నారు. 2010 సంవత్సరంలో నాటి యూపీఏ ప్రభుత్వం హైదరాబాద్, బెంగళూరు నగరాలకు సమాచార సాంకేతిక పెట్టుబడుల ప్రాంతం (ఐటీఐఆర్) మంజూరు చేసిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఐటీ రంగంలో నూతన కంపెనీలు, డెవలపర్లను ప్రోత్సహించేందుకు వీలుగా తెలంగాణ ప్రభుత్వం 3 క్లస్టర్లలో అందుకు అవసరమైన భూమిని గుర్తించిందన్నారు. 2014 తర్వాత ఐటీఐఆర్ ముందుకు సాగలేదని, హైదరాబాద్కు ఐటీఐఆర్ పునరుద్ధరించాలని పీఎంను సీఎం కోరారు.

**కోచ్ ఫ్యాక్టరీ... ఐఐఎం....**

ప్రతి రాష్ట్రంలో ఒక ఐఐఎం స్థాపించాలని కేంద్ర ప్రభుత్వం విధాన నిర్ణయంగా తీసుకున్నా ఇప్పటివరకు తెలంగాణకు ఐఐఎం మంజూరు కాలేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దృష్టికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. వెంటనే హైదరాబాద్లో ఐఐఎం మంజూరు చేయాలని, ఇందుకోసం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ క్యాంపస్లో సరిపడా భూమి అందుబాటులో ఉందని తెలిపారు.

**తెలంగాణకు ఇళ్లు కేటాయించండి...**

ప్రధానమంత్రి ఆవాస్ యోజన్ తొలి దశలో తెలంగాణ రాష్ట్రానికి తక్కువ ఇళ్లు మంజూరయ్యాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. నాడు రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలు పీఎంఏవై మార్గదర్శకాలకు అనుగుణంగా లేకపోవడంతో తక్కువ ఇళ్లు మంజూరయ్యాయని వివరించారు. 2024-25 నుంచి ప్రారంభమవుతున్న పీఎంఏవై పథకంలో 3 కోట్ల గృహాలను లక్ష్యంగా ఎంచుకున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని, అందులో తెలంగాణకు 25 లక్షల ఇళ్లు మంజూరు చేయాలని ప్రధానమంత్రిని ముఖ్యమంత్రి కోరారు.

**రక్షణ శాఖ భూముల బదిలీ చేయండి**

రాజధాని హైదరాబాద్లో పెరిగిన ట్రాఫిక్ అవసరాల దృష్ట్యా హైదరాబాద్-కరీంనగర్ రహదారి, హైదరాబాద్- నాగ్పూర్ రహదారి (ఎన్హెచ్-44)పై ఎలివేటెడ్ కారిడార్ల నిర్మించాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి ప్రధానమంత్రికి తెలియజేశారు. ఆ రెండు కారిడార్ల నిర్మాణానికి అడ్డంకి లేకుండా మార్గమధ్యంలో రక్షణశాఖ పరిధిలో ఉన్న భూములను రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని కోరారు.

**బయ్యారంలో ఉక్కు కర్మాగారం**

రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం తెలంగాణలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి బయ్యారంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందని ప్రధాన మంత్రి మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు.

**రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం వేగవంతం చేయాలి..**

భారత్మాల పరియోజన మొదటి దశలో కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగం (సంగారెడ్డి నుంచి చౌటుప్పల్ వరకు) జాతీయ రహదారి నిర్మాణానికి ఆమోదం తెలిపిందని ప్రధానమంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. ఆ రహదారి నిర్మాణానికి సంబంధించిన భూ సేకరణ వ్యయంలో 50 శాతం ఖర్చును ఇవ్వడంతో పాటు రహదారి నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రధానమంత్రికి ముఖ్యమంత్రి తెలియజేశారు.

**జాతీయ రహదారులుగా...**

ప్రధాన పట్టణాలు, పుణ్య క్షేత్రాలకు పెరిగిన రవాణా అవసరాల దృష్ట్యా 13 రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా అప్గ్రేడ్ చేయాలని కోరారు.

# నిఘా విభాగం పటిష్టత నిధులు కేటాయించండి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర హోం శాఖ మంత్రిని ఆయన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం కలిశారు. సుమారు గంటపాటు కొనసాగిన భేటీలో వివిధ అంశాలను కేంద్ర మంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. భేటీలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. డ్రగ్స్ మరియు సైబర్ నేరాల నియంత్రణతో పాటు అరికట్టడానికి కావల్సిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పరికరాల కొనుగోలు కోసం టీజీ న్యాబ్కు రూ.88 కోట్లు, టీజీ సీఎస్బీకి రూ.90 కోట్లు కేటాయించాలని కేంద్ర మంత్రి అమిత్ షాను ముఖ్యమంత్రి కోరారు. ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఐపీఎస్ క్యాడర్ సమీక్ష చేయడం తప్పనిసరని, తెలంగాణకు సంబంధించి 2016లో మొదటి సారి సమీక్ష నిర్వహించారని, నాటి నుంచి సమీక్ష చేయనుందున వెంటనే సమీక్ష చేయాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణకు 61 ఐపీఎస్ పోస్టులు కేటాయించారని, కొత్త రాష్ట్ర అవసరాలకు ఐపీఎస్లు సరిపోనందున, తెలంగాణకు అదనంగా మరో 29 ఐపీఎస్ పోస్టులు కేటాయించాలని విజ&జప్తి చేశారు. × తెలంగాణ సరిహద్దు రాష్ట్రాలైన ఛత్తీస్గఢ్, మహారాష్ట్రల్లో వామపక్ష తీవ్రవాదానికి వ్యతిరేకంగా పెద్ద సంఖ్యలో సెక్యూరిటీ ఫోర్స్ క్యాంపులు ఏర్పాటు చేసిన విషయాన్ని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి గుర్తు చేశారు. ఆదిలాబాద్, మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో కూడా ఇదే విధమైన క్యాంపులను ఏర్పాటు చేయడానికి అవకాశం ఉందన్నారు. వామపక్ష తీవ్రవాద ప్రభావిత జిల్లాలుగా గతంలో ఉండి తొలగించిన మూడు జిల్లాలను ఎస్ఆర్ఈ కింద (భద్రతాపరమైన వ్యయం, చెల్లింపులు) తిరిగి కొనసాగించాలని కోరారు. సరిహద్దు రాష్ట్రాలతో విశాలమైన సరిహద్దు ఉండటంతో తెలంగాణ భద్రతపైన మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉందని కేంద్ర హోం శాఖ మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో వామపక్ష తీవ్రవాదాన్ని అణిచి వేసేందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కొండవాయి గ్రామం, ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆలుబాక గ్రామ పరిధిలో సీఆర్పీఎఫ్ జేటీఎఫ్ క్యాంపులు ఏర్పాటు చేయాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ, ఛత్తీస్ గఢ్ సరిహద్దుల్లోని కర్రె గుట్టల కొండల్లో ఉన్న అనుకూలతను ఆసరాగా చేసుకొని సీపీఐ మావోయిస్టు కమిటీ ఒక ప్రత్యేక దళాన్ని ఏర్పాటు చేసి తమ ప్రాబల్య విస్తరణకు ప్రయత్నిస్తోందని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మావోయిస్టు ప్రత్యేక దళం కదలికల నియంత్రణతో పాటు నిర్మూలనకు జేటీఎఫ్ క్యాంపులు ఉపయోగపడతాయని తెలిపారు.

## అధిష్టానందే
## తుది నిర్ణయం

మళ్లీ బ్రేక్ పడింది. కాంగ్రెస్ పెద్దలతో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కలిసి ఈ విషయాలపై చర్చించారు. అయినప్పటికీ ఈ అంశం ఇంకా సస్పెన్స్ గానే ఉంది. ఈ క్రమంలో.. సీఎం రేవంత్ రెడ్డిమాట్లాడుతూ.. మంత్రివర్గ విస్తరణ, పీసీసీ నియామకం పై ఏఐసీసీ అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. బాల్ ఏఐసీసీ కోర్టులో ఉంది.. ఎందుకు ఆలస్యం అవుతుందనేది ఏఐసీసీ అధిష్టానం చెప్పాలన్నారు. కేబినెట్ విస్తరణ, నూతన పీసీసీ నియామకం జరగాలని ఏఐసీసీ అధ్యక్షున్ని కోరాం.. ఏఐసీసీ హైకమాండ్ పరిశీలనలో ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. ఇదిలా ఉంటే.. అమిత్ షాకు ఇద్దరు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం పై చర్చించుకుంటున్నామని చెప్పాం.. కేంద్రం సహకరించాలని చెప్పామన్నారు. రాముడి గుడితో పాటూ.. దేవుడి మాన్యాలు.. ఇలా ఎన్నో అంశాలు పరిష్కారం కావాల్సి ఉందన్నారు.తెలంగాణలో బీఆర్ఎస్ లేదని..టిఆర్ఎస్ బిఆర్ఎస్ గా మారిన తర్వాత తెలంగాణలో తెరాస లేదు భారత్ లో బిఆర్ఎస్ అనేది లేదని సీఎం రేవంత్ రెడ్డి సెటైర్ వేశారు. బీఆర్ఎస్ ఎక్కడుందో కేసీఆర్ కూడా టార్చ్ లైట్ వేసుకొని వెతుక్కుంటున్నారని అన్నారు.

## నీట్ పరీక్షను రద్దు చేయొద్దు

న్యూఢిల్లీ(జనంసాక్షి): నీట్-యూజీ 2024 పరీక్షలో అవకతవకలు, పేపర్ లీకేజీల వ్యవహారంపై దాఖలైన పిటిషన్లపై సుప్రీం కోర్టు త్వరలోనే విచారణ చేపట్టనుంది. ఈ నేపథ్యంలో తాజాగా 56 మంది నీట్ ర్యాంకర్లు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. నీట్ పరీక్షను రద్దు చేయకుండా కేంద్రంతోపాటు ఎన్టీఏను ఆదేశించాలని కోరారు. నీట్ వ్యవహారంపై ఇప్పటివరకు 26 పిటిషన్లు దాఖలు కాగా.. వీటన్నింటినీ జులై 8న సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరపనుంది

## మమ్మల్ని మా
## తెలంగాణకు పంపండి

ఉద్యోగులను కూడా రిలీవ్ చేయాలని ఏపీలోని తెలంగాణ ఉద్యోగులు కోరుతున్నారు. సీనియార్టీ కోల్పోయినా ఫర్వాలేదని.. తమను తమ రాష్ట్రానికి పంపాలని ప్రాధేయ పడుతున్నారు.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన జరిగి పదేళ్లైనా స్థానికత ఆధారంగా తమను స్వరాష్ట్రానికి పంపకపోవడంపై తెలంగాణ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ విజ్ఞప్తులను పరిష్కరించాలని.. ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్రెడ్డి లను అభ్యర్థిస్తున్నారు. ఏపీలోని తెలంగాణ ఉద్యోగులు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీలో తమ అంశంపై చర్చించాలని కోరుతున్నారు.

## రాజ్యసభకు కేకే రాజీనామా

పంపిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమక్షంలో బుధవారం కేకే కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన పార్టీ మారడంతో రాజీనామా చేశారు. కేశవరావును బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాజ్యసభకు నామినేట్ చేశారు. 2020 సెప్టెంబర్లో కేకే రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణం చేశారు. మరో రెండేళ్ల పదవీకాలం ఉండగానే రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆయన గత ఏప్రిల్లో పార్టీ మారిన విషయం తెలిసిందే. జాతీయ అధ్యక్షుడి సమక్షంలో పార్టీ చేరి.. తాజాగా రాజ్యసభకు రాజీనామా చేశారు.

## ద్వితీయ శ్రేణి నగరాల్లోనూ
# ఐటీ విస్తరణ

స్థాపిం చాలని కోరారు. 'ఎన్నారైలకు ఇక్కడ అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తాం. మామునూరు విమానాశ్రయ పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటాం. పారిశ్రామికంగా హనుమకొండ, వరంగల్ అభివృద్ధి చెందుతాయి. చిన్న, మధ్యతరహా పరిశ్రమలు తీసుకు వచ్చి అభివృద్ధి చేస్తాం. ప్రైవేటు పరిశ్రమలతో యువతకు ఉపాధి కల్పిస్తాం' అని శ్రీధర్బాబు తెలిపారు.

## హైదరాబాద్లో
## రియల్ బూమ్

హైదరాబాద్(జనంసాక్షి): హైదరాబాద్లో గత ఆరు నెలల్లో రియల్ ఎస్టేట్ రంగం అసాధారణ వృద్ధి సాధించిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సిటీలో అంతర్జాతీయ, దేశీయ కంపెనీల ఆఫీస్ స్పేస్ లీజింగ్లోనూ 40శాతం వృద్ధి నమోదైందని ట్వీట్ చేశారు. ప్రభుత్వం నిశ్శబ్దంగా సమర్థవంతంగా పనిచేస్తే..ఇలాంటి మంచి ఫలితాలు వస్తాయన్నారు. తాము కొన్నేళ్లలో హైదరాబాద్ను పునర్నిర్మాణం చేసి..ప్రతి ఒక్కరికీ అవకాశాలు సృష్టిస్తామన్నారు. ఇదిలా ఉంటే.. ఈ ఏడాది మొదటి ఆరు నెలల్లో సుమారు 50 లక్షల చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్ను డెవలపర్లు లీజుకు ఇచ్చారని కుష్?మన్? అండ్ వేక్ఫీల్డ్ రిపోర్ట్ తెలిపింది. దీని ప్రకారం... కిందటేడాది మొదటి ఆరు నెలల్లో గ్రాస్ లీజింగ్ వాల్యూమ్ (జీఎల్వీ) 36 లక్షల చదరపు అడుగులు ఉంది. ఇది 40 శాతం గ్రోత్కు సమానం. మిడ్ సైజ్ ఆఫీస్లకు గిరాకీ బాగుంది. ఈ ఏడాది మొదటి ఆరు నెలల్లో లీజుకిచ్చిన ఆఫీసుల్లో మిడ్ సైజ్ ఆఫీసుల వాటా 48 శాతంగా ఉంది. కిందటేడాది మొదటి ఆరు నెలల్లో ఈ నెంబర్ 26 శాతంగా రికార్డయ్యింది. ఆఫీస్ స్పేస్ను ఎక్కువగా లీజుకు తీసుకున్న కంపెనీల్లో ఐటీ-, బీపీఎం కంపెనీలు ముందున్నాయి. ఆ తర్వాత ఫైనాన్షియల్ కంపెనీల వాటా ఎక్కువగా ఉంది. కంపెనీలు ఈ ఏడాది మొదటి ఆరు నెలల్లో లీజుకు తీసుకున్న ఆఫీసుల్లో 80 శాతం మాదాపూర్ ఏరియాలో ఉన్నాయి. హైటెక్ సిటీలో తక్కువ ఆఫీసులు అందుబాటులో ఉండడంతో రానున్న రెండుమూడేళ్లలో గచ్చిబౌలి ఏరియాలో డిమాండ్ భారీగా పెరుగుతుంది. ఈ ఏడాది ఏప్రిల్?జూన్ మధ్య సిటీలో 27 లక్షల చదరపు అడుగుల కొత్త ఆఫీస్ స్పేస్ అందుబాటులోకి వచ్చింది.

# రాజ్యాంగ ఉల్లంఘనలో మోడీకి సాటిలేదు

రాశారు. రాజ్యాంగంలోని 115(1) నిబంధన ప్రకారం వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిబంధనల ప్రకారం ఎవరైనా ఎంపీ సభలో అసత్య ప్రకటనలు చేస్తే.. సభాముఖంగా వాటిని తూర్పాంబెట్టాలని ఎవరైనా సభ్యులు భావించినప్పుడు ఈ అంశాన్ని లేవనెత్తక ముందే సభాపతికి లేఖ రాయాల్సి ఉంటుంది. చర్చ జరిపిన తర్వాత ఆ ప్రకటనలు తప్పని నిరూపిస్తే.. రికార్డుల నుంచి ఆ వ్యాఖ్యలను తొలగిస్తారు. మంగళవారం ప్రధాని మోదీ లోక్సభలో మాట్లాడుతూ.. మహిళలకు నెలకు రూ.8,500 ఇస్తామని కాంగ్రెస్ తప్పుడు వాగ్దానం చేసిందని అన్నారు. ఈ అంశాన్ని ఠాకూర్ లేఖలో ప్రస్తావించారు. విజయం సాధించి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఇస్తామని చెప్పామని, అది తప్పుడు వాగ్దానం ఎలా అవుతుందని ప్రశ్నిం చారు ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ఒంటరిగా పోటీ చేసిన రాష్ట్రాల్లో 16 చోట్ల ఓట్ షేర్ పడిపోయిందని మోదీ అన్నారని, అయితే, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ తదితర రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఓట్ షేర్ అనూహ్యంగా పెరిగిందని, మోదీవి తప్పుడు ప్రకటనలు కాదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో ఆర్మీ జవాన్లకు బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లను కేంద్రం సమకూర్చలేదని ప్రధాని మోదీ అనడం ఏమాత్రం సరికాదని, అప్పట్లో బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ల కొరత ఉన్న మాట వాస్తవమే అయినప్పటికీ, అసలు జాకెట్లే లేవని చెప్పడం సమంజసం కాదన్నారు. ముంబయి దాడుల సమయంలో స్థానిక పోలీసులకు కూడా బు÷-లలెట్ ప్రూఫ్ జాకెట్లు సమకూర్చామని చెప్పారు. ఇండియన్ ఆర్మీకి ్గ÷టైర్ జెట్లను అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వలేదని మోదీ చెప్పడంలో ఎలాంటి వాస్తవం లేదని, యూపీఏ అధికారంలో ఉన్నప్పుడు జాగ్వార్, మిగ్ 29, ఎస్యూ-30, మిరాజ్-2000 లాంటి్గ÷టైర్ జెట్లతో న్యూక్లియర్ బాంబులు, అగ్ని, పృథ్వీ, అకాశ్, నాగ్, త్రిశూల్ ఆ తర్వాత బ్రహ్మోస్ లాంటి అద్భుత క్షిపణులు అందుబాటులో ఉన్నాయన్నారు. భాజపా అధికారంలోకి వచ్చిన తర్వాత దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న 25 కోట్ల మందిని అభివృద్ధి పథంవైపు నడిపంచామన్న ఠాకూర్ వ్యాఖ్యల్లోనూ నిజం లేదన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా మోదీ పని చేస్తున్నారని పాలక పక్షం గొప్పలు చెప్పుకుంటోందని, వివిధ రాష్ట్రాల ఎన్నికల ప్రచారాలకు వెళ్లిన మోదీ.. ఏ రకమైన సెలవులు తీసుకొని వెళ్లారో సభకు చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. ఇలా అధికార భాజపా అసత్య ప్రకటనలు రికార్డులో ఉంచుతూ.. నిజం మాట్లాడిన ప్రతిపక్ష నేత రాహుల్ వ్యాఖ్యలను ఎలాంటి చర్చ లేకుండానే రికార్డుల నుంచి తొలగించడం సరికాదని ఠాకూర్ అభిప్రాయపడ్డారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చకు బుధవారం రాజ్యసభలో మోదీ సమాధానమిస్తూ.. రాజ్యాంగాన్ని కాపాడడమనే అంశంపై ఎన్నికల్లో పోరాడినట్లు విపక్షం చెప్పడాన్ని తప్పుబట్టిన సంగతి తెలిసిందే.

# భారాస ఓటమి దేశ రైతాంగాన్ని నిరుత్సాహపరిచింది

అభిమానులు పేర్కొన్నారు. తిరిగి కేసీఆర్ ముఖమంత్రి కావాలని, జై సీఎం.. జై కేసీఆర్.. జై తెలంగాణ నినాదాలతో తమ మద్దతు ప్రకటించారు.అనంతరం కేసీఆర్ మాట్లాడుతూ అబ్కీ బార్ కిసాన్ సర్కార్' నినాదంతో దేశంలో రైతు రాజ్యం తెచ్చుకోవాలని బీఆర్ఎస్తో కలిసి అడుగులేస్తూ ముందుకు కదిలిన మహారాష్ట్ర తదితర రాష్ట్రాల ప్రజలు మొన్నటి తెలంగాణ ఎన్నికల ఫలితాలతో తీవ్ర ఆవేదన చెందారన్నారు. కేసీఆర్ పాలన లేకపోవడంతో తెలంగాణ రైతుల కంటే మహారాష్ట్రతోపాటు దేశ రైతాంగమే తీవ్రంగా నష్టపోయిందని ఇటీవల తనను కలిసిన మహారాష్ట్ర నేతలు అన్నారని చెప్పారు. తెలంగాణలో బీఆర్ఎస్ ఓటమితో రైతు రాజ్యాన్ని అందించగల దమ్మున్న కేసీఆర్ దార్శనిక నాయకత్వాన్ని దేశం కోల్పోయిందని వారు బాధపడ్డారని తెలిపారు. నల్ల చట్టాలను తెచ్చి తమ జీవితాలను, తాము నమ్ముకున్న వ్యవసాయ రంగాన్ని ఆగం చేయాలని చూసిన గత బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఢిల్లీ వీధుల్లో దేశ రైతాంగం శాంతియుత పోరాటం చేసిన సంగతిని కేసీఆర్ గుర్తుచేశారు. రైతుల మీద లాఠీఛార్జీ, కాల్పులు జరిపి 700 మంది రైతుల మరణానికి నాటి బీజేపీ సర్కార్ కారణమైందన్నారు.దేశ రైతాంగ బాధలను తీర్చేందుకు నడుం కట్టిన బీఆర్ఎస్ కిసాన్ సర్కార్ నినాదంతో మహారాష్ట్ర నుంచి ఒక లైన్ తీసుకొని ముందుకు సాగిందని కేసీఆర్ వివరించారు. ఈ క్రమంలో మహారాష్ట్ర ప్రజల నుంచి అపూర్వస్పందన కానవచ్చిందన్నారు. తెలంగాణతో పాటు దేశ రైతాంగ ప్రగతికోసం బయలుదేరిన నేపథ్యంలో తెలంగాణ ప్రజల నిర్ణయం ఇతర రాష్ట్రాల రైతాంగాన్ని నిరుత్సాహపరిచిందని తెలిపారు. అయినా, ఏమాత్రం అధైర్యపడొద్దని కార్యకర్తలకు కేసీఆర్ భరోసా ఇచ్చారు. ప్రజాస్వామ్యంలో ప్రజలదే అంతిమ నిర్ణయమని స్పష్టం చేశారు. 'ప్రజాస్వామ్యంలో అధికారం శాశ్వతం కాదు. ప్రతిపక్ష పాత్రకూడా శాశ్వతం కాదు. మనకు ప్రజాతీర్పే శిరోధార్యం. వారు ఎలాంటి పాత్రను అప్పగిస్తే దాన్ని చిత్తశుద్ధితో నిర్వర్తించాలి. అధికారం కోల్పోయామని బాధపడడం సరియైన రాజకీయ నాయకుని లక్షణం కాదు. ప్రజాసంక్షేమం కోసం కొనసాగే నిరంతర ప్రక్రియనే రాజకీయం. దానికి గెలుపు ఓటములతో సంబంధం ఉండదు. ప్రజల్లో కలిసివుంటూ వారి సమస్యలమీద నిరంతరం పోరాడుతూ వారి అభిమానాన్ని సాధించాలి' అని కేసీఆర్ పునరుద్ఘటించారు.

## బాంబుల వర్షం

పెద్దఎత్తున ప్రతి దాడులకు దిగుతోంది. హమాస్కు మద్దతిస్తున్న హెజ్బొల్లా ఉగ్రవాదులనూ లక్ష్యంగా చేసుకుంటోంది. ఈ గ్రూపునకు ఆర్థికంగా, ఆయుధపరంగానూ ఇరాన్ సాయం చేస్తోంది.

# చిగురించిన ప్రజాస్వామ్యం

పీఠాన్ని అధిష్టించారు.భూ కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో జనవరి 31న ఈడీ అధికారులు హేమంత్ సోరెన్ను అరెస్టు చేశారు. ఈ పరిణామానికి కొద్దిసేపటి ముందే ఆయన సీఎం పదవికి రాజీనామా చేశారు. దీంతో ఫిబ్రవరి 2న చంపయీ సోరెన్ రాష్ట్ర 12వ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. హేమంత్కు హైకోర్టు తాజాగా బెయిల్ మంజూరు చేయడంతో అయిదు నెలల తర్వాత జూన్ 28న బిర్సా ముండా జైలు నుంచి ఆయన విడుదలయ్యారు. ఈ తరుణంలో బుధవారం చంపయీ సోరెన్ తన సీఎం పదవికి రాజీనామా చేశారు. జేఎంఎం సారథ్యంలోని కూటమి ఎమ్మెల్యేలంతా బుధవారం సమావేశమై హేమంత్ సోరెన్ను తమ సభాపక్ష నేతగా ఎన్నుకున్నారు. అనంతరం గవర్నర్ను కలిసిన హేమంత్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. దీనికి గవర్నర్ అంగీకరించడంతో రాష్ట్ర 13వ ముఖ్యమంత్రిగా గురువారం ఆయన ప్రమాణస్వీకారం చేశారు. కాగా.. కొత్త కేబినెట్లో సీఎం సతీమణి కల్పనా సోరెన్కు చోటు దక్కే అవకాశాలున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. జార్ఖండ్ ముఖ్యమంత్రిగా హేమంత్ సోరెన్ ప్రమాణస్వీకారం చేశారు. గురువారం సాయంత్రం 5 గంటలకు రాజ్భవన్లో ఈ కార్యక్రమం జరిగింది. తొలుత జులై 7వ తేదీన ఆయన సీఎంగా ప్రమాణం చేయొచ్చని వార్తలు వచ్చాయి కానీ, నాటకీయ పరిణామాల మధ్య ఆయన జులై 4నే సీఎంగా బాధ్యతలు చేపట్టారు. ఈ ప్రమాణస్వీకార కార్యక్రమానికి జార్ఖండ్ ముక్తి మోర్చా పితామహుడైన హేమంతో సోరెన్ తండ్రి, మాజీ సీఎం శిభు సోరెన్ హాజరయ్యారు.

## పార్టీ మారిన ఎమ్మెల్యేలపై
## చర్యలు తీసుకోండి

చేర్చుకుంటూ రాజ్యాంగ స్ఫూర్తిని తుంగలో తొక్కుతున్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను తాము ఇచ్చిన న్యాయపత్ర ( మేనిఫెస్టోకి) విరుద్ధంగా పార్టీలో చేర్చుకుంటూనే, ఫిరాయింపులను అరికడతామంటూ చెబుతున్న రాహుల్ గాంధీ మాటల్ని దేశం ఎలా నమ్ముతుందని కేటీఆర్ అన్నారు. రాహుల్ గాంధీకి తాము హామీ ఇచ్చిన పార్టీల ఫిరాయింపులను నిరోధిస్తాం అన్న మానిఫెస్టో అంశం పైన చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేల చేత రాజీనామా చేయించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత బిఆర్ఎస్ ఎంపీ కేశవరావు రాజీనామా చేయడాన్ని స్వాగతించిన కేటీఆర్, కాంగ్రెస్ పార్టీలో చేరిన అరడజన్ మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేల సంగతి ఏమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు లోక్సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీఫాంలో పైన పోటీ చేసిన అంశాన్ని కేటీఆర్ ప్రస్తావించారు. వీటన్నిటి పైన మౌనంగా ఉంటున్న రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ స్ఫూర్తి అమలుపైన రాహుల్ చిత్తశుద్ధిని కేటీఆర్ ప్రశ్నించారు.

# రాష్ట్ర విభజన సమస్యలు పరిష్కరించండి

- సీఎం రేవంత్‌కు తమ్మినేని లేఖ

**హైదరాబాద్, జూలై 4 (జనంసాక్షి) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన సందర్భంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఇరు రాష్ట్రాల మధ్య అనేక అంశాలు పరిష్కారం కావలసి ఉన్నాయని, వీటిపై చర్చించడానికి రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు జులై 6న సమావేశం కావడాన్ని సిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ స్వాగతిస్తోందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పేర్కొన్నారు. విభజన సమస్యలను పరిష్కరించాలని సీఎం రేవంత్‌కు ఆయన గురువారం లేఖ రాశారు. ఆంధ్రప్రదేశ్‌లో విలీనమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పరిసర గ్రామాలైన పురుషోత్తపట్నం, గుండాల, పిచ్చుకలపాడు, ఎటపాక, కన్నాయిగూడెం గ్రామాలు భద్రాచలంలో కలిపేలా చర్యలు తీసుకోవాలని, భద్రాచలం చుట్టూ ఆంధ్ర ప్రాంతం ఆనుకుని ఉండడం వలన కనీసం డంపింగ్ యార్డుకు చోటు లేదని, పురుషోత్తపట్నం గ్రామ పంచాయితీ పరిధిలో 14ఎకరాల రాముడి దేవస్థానం భూములు ఉన్నాయని తెలిపారు. మూడు గ్రామపంచాయితీల పరిధిలో రహదారి సమస్యలు కూడా ఎదుర్కొంటున్నారని, పోలవరం బ్యాక్‌వాటర్ సమస్య వలన భద్రాచలం, బూర్గంపాడు మండలాలకు, ఇతర ముంపు గ్రామాలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. విభజన చట్టంలో ఉక్కు ఫ్యాక్టరీ, ఎన్‌టిపిసి ఆధ్వర్యంలో 4వేల మెగావాట్ల థర్మల్ విద్యుత్తుకేంద్రం, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, సింగరేణికి సంబంధించిన అంశాలు న్యాయని, ఈ కాలంలో ఇవన్నీ నిర్లక్ష్యానికి గురయ్యాయని వివరించారు. ఉక్కు ఫ్యాక్టరీని వెంటనే ప్రారంభించాలని కోరారు. కృష్ణా-గోదావరి నదీజలాలపై చట్ట ప్రకారం రెండు రివర్ మేనేజిమెంటు బోర్డుల ఏర్పాటులోనూ కేంద్రం విపరీతమైన జాప్యం చేసిందని, ఈ బోర్డుల కార్యకలాపాల పర్యవేక్షణకు కేంద్ర ప్రభుత్వం ఒక ఉన్నతస్థాయి సలహామండలి నియమించాలని, దీనికి కేంద్ర ప్రభుత్వ జల వనరుల శాఖ మంత్రి చైర్మన్‌గా, ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా ఉండాలని, వివాదాలను పరస్పర అంగీకారంతో పరిష్కరించుకోవాలని కోరారు. తెలంగాణలోని వెనుకబడిన ప్రాంతాలను కలిపేందుకు రహదారుల నిర్మాణంపై విభజన చట్టంలో కేంద్రం హామీ ఇచ్చిందని, ఆ పని ఇంకా మొదలుపెట్టలేదని తెలిపారు. ఇరు రాష్ట్రాలకు సంబంధించిన ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం ఇచ్చిన హామీల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై వత్తిడి తేవాలి, అన్ని పక్షాల, ప్రజల మద్దతును కూడగట్టాలని కోరారు.

# చావులతో కాదు.. పోరాడి సాధించుకుందాం

- చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చెరుపల్లి సీతారాములు
- పోరు కేక పాదయాత్ర వాయిదా
- పాత పద్ధతిలో విద్యుత్ సబ్సిడీ కొనసాగించాలి
- ఉపాధి కోసం ఆర్డర్లు ఇవ్వాలి




**రాజన్న సిరిసిల్ల బ్యూరో, జూలై 4 (జనంసాక్షి) :** నేత కార్మికులు ఆత్మహత్యలతో కాకుండా పోరాటాలతో సమస్యలు పరిష్కారం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్సీ, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు చేరుపల్లి సీతారాములు అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీతారాములు మాట్లాడుతూ చేనేత కార్మికుల సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న పోరుకేక పాదయాత్రను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లుతెలిపారు. ఇటీవల చేనేత జౌళి శాఖ కమిషనర్ శైలజారామయ్యార్ తో పాటు మంత్రులతో విడివిడిగా జరిపిన చర్చల్లో ప్రభుత్వం నేత కార్మికుల ఉపాధి కోసం చర్యలు తీసుకుంటుందని హామీ ఇవ్వడం వల్ల వాయిదా వేసినట్లు తెలిపారు. వస్త్ర పరిశ్రమ సంక్షోభ పరిస్థితుల్లో ఇప్పటివరకు 9 మంది కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు మాసాలు గడిచిన గత ప్రభుత్వం పేరు చెప్పి నిర్లక్ష్యం చేయడం తగదని అన్నారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో నెలకొన్న సమస్యలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా చేనేత కార్మికుల సమస్యలపై శైలజా రామయ్యార్ ప్రత్యేకంగా చర్చించినట్లు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన 20 లక్షల మీటర్ల ఆర్డర్ ఏ మూలకు సరిపోదని అన్ని డిపార్ట్మెంట్స్ నుంచి ఆర్డర్లు అందేలా చూడాలని కోరారు. ఆర్డర్లకు ఏ పేరు పెట్టినా కార్మికులకు ఉపాధి అందించేలా చూడాలని కోరారు. రాజకీయ కోణంలో కాకుండా కార్మికులు ఇబ్బందులు పడుతున్న పరిస్థితులను గమనించాలని సూచించారు. వస్త్ర పరిశ్రమకు ఇస్తున్న విద్యుత్ బిల్లుల విషయాన్ని ప్రభుత్వం ఆలోచించాలని గతంలో మాదిరిగా సబ్సిడీ కొనసాగించాలని పేర్కొన్నారు. కేటగిరి మార్పడం వల్లే వస్త్ర పరిశ్రమ సంక్షోభంలో కూరుకుపోయిందన్న విషయం గమనించాలన్నారు. తమిళనాడు తరహాలో వస్త్ర పరిశ్రమ కు ఉచిత విద్యుత్ అందించాలని కోరారు. త్రిఫ్ట పథకంలో గత ప్రభుత్వం మూడు నెలలు బకాయి పడిందని ఈ విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకొని కార్మికులకు మేలు జరిగేలా చూడాలని కోరారు. ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలను శైలజా రామయ్యార్ త్వరలో కలిసి మాట్లాడుతామని తెలిపారన్నారు. ఏదో తేదీన ప్రారంభం కావలసిన పోరు యాత్ర ఇందిరాపార్కు వద్ద జరిగే ధర్నా వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్ కార్యాచరణ తర్వాత ప్రకటిస్తామని స్పష్టం చేశారు. సమావేశంలో కూరపాటి రమేష్, తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూషంరమేష్, కోడంరమణ, అన్నల్దాస్ గణేష్, సిరిమల్ల సత్యం తదితరులు పాల్గొన్నారు.

# మహిళా పోలీస్ షూటర్‌ను అభినందించిన సిపి



**వరంగల్ ఈస్ట్, జూలై 04 (జనం సాక్షి) :** ఇటీవల రాష్ట్రస్థాయి మహిళా ఓపెన్ షూటింగ్‌లో చాంఫియన్ షిఫ్‌లో బంగారు పతకాన్ని సాధించిన మహిళా అసిస్టెంట్ సబ్-ఇన్స్‌స్పెక్టర్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం అభినందించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సుబేదారి పోలీస్ స్టేషన్‌లో మహిళా అసిస్టెంట్ సబ్-ఇన్స్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న వి.సువర్ణ గత నెల 21వ తేది నుండి 28 తారీఖు వరకు హైదరాబాద్‌లో సెంట్రల్ విశ్వ విద్యాలయంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి మహిళా ఓపెన్ షూటింగ్ చాంఫియన్ షిప్ పోటీల్లో 50 మీటర్ల రైఫిల్ ఫ్రోన్ మాస్టర్స్ విభాగంలో 579 పాయింట్లతో విజయం సాధించి బంగారు పతకాన్ని అందుకుంది. అదే విధంగా గత నెల 15 నుండి 20 వరకు తమిళనాడులో నిర్వహించిన ఆల్‌ఇండియా పోలీస్ స్పెషల్ మహిళా షూటింగ్ పోటీల్లో సువర్ణ తెలంగాణ రాష్ట్రం తరుపున పాల్గొని ఐదవ స్థానంలో నిలిచింది. షూటింగ్ పోటీల్లో పతకం గెలుచుకున్న సువర్ణను వరంగల్ పోలీస్ పుష్పగుచ్చాలను అందజేసి అభినందనలు తెలియజేసారు. క్రీడల్లో రాణించే పోలీస్ క్రీడాకారులకు తప్పక ప్రోత్సహం అందించడం జరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమములో ఆర్.ఐ స్పర్జన్‌రాజ్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శోభన్ గౌడ్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు అల్ఫోర్స్ ఈ-టెక్నో స్కూల్ విద్యార్థులు ఎంపిక



**కరీంనగర్ బ్యూరో, జూలై 04 (జనం సాక్షి) :** బ్యాడ్మింటన్ చాలా గొప్ప క్రీడని ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందినదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయిన సందర్భంగా ఏర్పాటుచేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నేటికాలంలో చాలా మంది ఈ క్రీడ పట్ల ఆసక్తి చూపుతున్నారని చెప్పారు. పాఠశాల స్థాయిలలో నిర్వహింపబడే పోటీలలో పాల్గొనేలా ప్రోత్సాహం అందిస్తున్నారని తెలిపారు. సుమారు కోటిమంది భారతదేశంలో ఈ క్రీడను ఆడుతున్నారని చెప్పారు. మనదేశంలో ఈ క్రీడకు చాలా ప్రాచుర్యం ఉందని తెలుపుతూ ప్రతి ఒక్కరు ఈ క్రీడ పట్ల ఆసక్తి ప్రదర్శించాలని చెప్పారు. విద్యార్థులకు సైతం ఈ క్రీడ పట్ల ఆసక్తిని పెంచడానికై నిపుణులైన వ్యాయమ ఉపాధ్యాయులచే శిక్షణ ఇప్పిస్తూ వివిధ స్థాయిలలో నిర్వహింపబడే పోటీలకు ఎంపిక చేస్తున్నామని చెప్పారు. ప్రాథమికంగా పాఠశాలలో అర్హత సాధించిన వారికి వివిధ పోటీలలో ప్రాతినిధ్యం వహించేందుకు ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. గత నెల 24న కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కరీంనగర్ క్లబ్లో నిర్వహించిన టువంటి జిల్లా స్థాయి పోటీలలో పాఠశాలకు చెందిన కె. హర్షిత్ , పి. ప్రసన్న కుమార్, అండర్ -15 బాలుర విభాగంలో అత్యుత్తమ ఆట ప్రదర్శనతో పైచేయి సాధించి మొదటి స్థానాన్ని కైవసం చేసుకొని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికవ్వడం చాలా గొప్ప విషయమని తెలుపుతూ ఈనెల 14న మెదక్ జిల్లాలో నిర్వహింపబడే రాష్ట్రస్థాయి టోర్నమెంట్లో ఆద్భుతంగా రాణించి జాతీయ స్థాయికి ఎంపికై ప్రతిభ చాటలని ఆకాంక్షించారు. ఎంపికైన సందర్భంగా వారివురికి పుష్పగుచ్చాలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## రాక్స్ ఐటీ కంపెనీని ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

**మంథని, జూలై 4 (జనంసాక్షి) :** వరంగల్ జిల్లాను హైదరాబాద్ కు దీటుగా అభివృద్ధి చేస్తామని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. హనుమకొండలో రాక్స్ ఐటీ పార్క్‌ను మంత్రి శ్రీధర్ బాబు గురువారం ప్రారంభించారు. హనుమకొండ, వరంగల్ పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతాయన్న శ్రీధర్ బాబు... ప్రైవేటు పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉపాధి కల్పిస్తామని తెలిపారు. ద్వితీయ శ్రేణి నగరాల్లోనూ ఐటీ విస్తరించారాలన్నదే సంకల్పమని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

# రైతులపై దౌర్జన్యకాండ

- ఫీడ్ కంపెనీ పేరు చెప్పి జంతు వ్యర్థాలతో నూనె తయారు చేస్తున్న ఐఎమ్ఆర్ అనిమల్ ఫీడ్ కంపెనీ
- కిలోమీటర్ల మేర భరించరాని దుర్వాసన
- పాలిచ్చే పశువులు సైతం మృత్యువాత
- అన్యాయాన్ని ప్రశ్నిస్తే రైతులపై కేసులు పెడుతున్న చింతపల్లి తహసీల్దార్
- రైతుల భూములు లాక్కుంటామని బెదిరిస్తున్న చింతపల్లి తాసిల్దార్
- భూములు దున్నవద్దని చింతపల్లి ఎస్సై నుంచి రైతులకు బెదిరింపులు






**మర్రిగూడ, జూలై 4 (జనంసాక్షి) :** ప్రజా ప్రభుత్వంలో రైతులపై దౌర్జన్యకాండ కొనసాగుతుంది, మాడుగుల, చింతపల్లి మండలాల రైతులపై హక్కుల ఉల్లంఘన కొనసాగుతున్నది. దౌర్జన్యాన్ని ప్రశ్నిస్తే చింతపల్లి తహసీల్దార్, ఎస్సై బెదిరింపు చర్యలతోపాటు కేసులు నమోదు, ప్రజలకు హాని కలిగించే అత్యంత ప్రమాదకరమైన కంపెనీకి మద్దతు తెలుపుతున్న ప్రభుత్వ ఉద్యోగులు, రైతుల ఆందోళన అరణ్య రోదనగా మారింది.

రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం అప్పారెడ్డిపల్లి గ్రామ శివారులో ఐఎమ్ఆర్ అనిమల్ ఫీడ్ పేరుతో కంపెనీని ప్రారంభించారు, మొదట రైతులకు పశువుల దాన కంపెనీ అని చెప్పి అబద్దాలతో రైతులను ఒప్పించి కంపెనీని ప్రారంభించారు. ప్రారంభించిన రెండు మూడు రోజులకే విపరీతమైన భరించరాని వాసన చనిపోయిన కోళ్లు, పశువుల కళేబరాలను, కుళ్లిపోయిన మాంసం ముద్దలను తీసుకువచ్చి వాటిని మరిగించి నూనె తయారు చేసి బహిరంగ మార్కెట్లో అమ్ముతున్నట్టు రైతులు ఆరోపిస్తున్నారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే అత్యంత దారుణమైన కంపెనీకి ప్రభుత్వ ఉద్యోగులు మద్దతు పలకడం చాలా ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది? కంపెనీ చుట్టూ వందలు ఎకరాలలో పంటలు సాగు చేసుకుంటున్నారు. ఇదే జీవనాధారం కంపెనీ ప్రారంభమైనప్పటి నుండి వ్యవసాయ పొలాల్లో పనిచేయడానికి కూలీలు కూడా రావడం లేదు. పశువులు గేదెలు రోగాల బారిన పడి చనిపోతున్నాయని రైతుల ఆరోపిస్తున్నారు.

ఈ కంపెనీకి నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం, పోలేపల్లి రాంనగర్ గ్రామ శివారు నుండి నాగార్జునసాగర్ హైవే పక్కనుండి రైతులు వెళ్లడానికి పొలాల్లోకి వెళ్లడానికి వాహనాలు వెళ్లడానికి దారి ఉన్నది. కంపెనీకి వెళ్లడానికి 30 ఫీట్ల రోడ్డు కావాలని రైతులను భయభ్రాంతులకు గురిచేస్తున్న కంపెనీ యాజమాన్యం, ఈ కంపెనీ ప్రస్తుత ప్రభుత్వంలో మంత్రి పదవిలో ఉన్న తమ్ముడు కంపెనీ అని భయపెడుతున్నాడు, దానికి తగ్గట్టుగానే చింతపల్లి తాసిల్దార్ కంపెనీకి 30 ఫీట్ల రోడ్డు ఇవ్వాలని రైతులను తీవ్రంగా ఒత్తిడి చేస్తున్నాడు, అన్యాయం ప్రశ్నించిన రైతులపై కేసులు నమోదు చేశాడు, రైతులు ఒప్పుకోకుంటే తమ భూములను లాక్కుంటామని తాసిల్దార్ బెదిరిస్తున్నాడని రైతుల ఆరోపిస్తున్నారు, చింతపల్లి మండలం పోలేపల్లి రాంనగర్ గ్రామ శివారులో సర్వేనెంబర్ 240 లో గల పట్టా ఉన్న రైతులు చింతపల్లి తాసిల్దార్ 30 ఫీట్ల రోడ్డు చేయకుండా అడ్డుకున్నందుకు వారిపై కేసులు నమోదు చేశారు, 240 సర్వే నెంబర్లు గల 7 ఎకరాల20 గుంటల భూమిని దున్నవద్దని చింతపల్లి ఎస్సై బెదిరిస్తున్నాడని రైతుల ఆరోపిస్తున్నారు, ప్రజా ప్రభుత్వంలో రైతులపై అన్యాయంగా కేసులు నమోదు చేసిన తాసిల్దారును, తమ భూమి దున్న కుండా అడ్డుపడుతున్న చింతపల్లి ఎస్సై పై తీసుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# దీన్ని ఆఫీస్ అంటారా..?

- ఇన్ని రోజులు అధికారులు ఏం చేస్తున్నారు..?
- మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

**వరంగల్ బ్యూరో జూలై 4 (జనం సాక్షి) :** తెలంగాణ వచ్చి పది సంవత్సరాలు అయినా తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ వరంగల్ ఆఫీస్ దుస్థితి ఇలా ఉంది... ఈ విషయంలో గురువారంఇండస్ట్రియల్ శాఖ మంత్రిగా అకస్మాత్తుగా తనిఖీ చేయడం జరిగింది. మూడు నెలల్లో ఆఫీస్ మొత్తం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పాత ఫైళ్లను డిజిటలైజేషన్ చేసి, ఇండస్ట్రియల్ ఏరియాల్లో ఇల్లీగల్ ఎంక్రోచ్మెంట్‌పై న్యాయమైన రిపోర్ట్ తయారు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.ఈ రిపోర్ట్‌పై ఎలాంటి నిర్లక్ష్యం, జాప్యం జరిగిన కఠిన చర్యలు తప్పవు.మంత్రిగా నేను, అధికారులుగా మీరు ఎలాంటి ఆఫీసు వాతావరణంలో కూర్చొని పని చేస్తున్నామో.. ప్రతి ఉద్యోగి కూడా అదే వాతావరణంలో కూర్చొని పని చేయాలిఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, టి ఐ టి ఏ అడ్వైజర్ ఈ.వి శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ సాయుధ పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య

- సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి



**కరీంనగర్, జూలై 4 (జనంసాక్షి) :** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి బద్దం ఎల్లారెడ్డి భవన్ లో గురువారం రోజు జరిగింది. దొడ్డి కొమురయ్య చిత్రపటానికి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, పైడిపల్లి రాజులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యోద్యమ చరిత్రలోనే మహోజ్వల ఘట్టంగా భాసిల్లిన వీర తెలంగాణ పోరాటాన్ని రగిలించిన అగ్గి రవ్వ.. దొడ్డి కొమరయ్య అమరుడయిన రోజు. కొమురయ్య అమరత్వానికి నేటితో 78ఏండ్లు నిండుతున్నా అని అని ఆయన పేర్కొన్నారు. దొడ్డి కొమురయ్య యది.. వీర తెలంగాణ పోరాట స్ఫూర్తి.. నేటి తరానికీ మార్గదర్శనమై, నేడు మనం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి దిక్సూచియై విరాజిల్లుతున్నదని తెలిపారు. తెలంగాణ, మరాట్వాడా ప్రాంతాలతో పాటు 3 కన్నడ జిల్లాలు కలిగిన హైదరాబాద్ సంస్థానాన్ని ఏడవ నిజాం రాజు మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ పరిపాలిస్తున్న రోజుల లో పైన ముస్లిమ్ రాజు.. రాజుకు అండగా ఉన్న హిందూ దొరలు కలగలిసి.. హైదరాబాద్ సంస్థానంలోని అన్ని మతాల ప్రజలపై అనేక దౌర్జన్యాలను కొనసాగిస్తున్న ఫ్యూడల్ పాలన నడుస్తున్న కాలమది. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా స్వాతంత్ర్య పోరాటం నడుపుతున్న జాతీయ కాంగ్రెస్ నాయకత్వం.. "స్వదేశీ సంస్థానాల వ్యవహారాల్లో తలదూర్చ కూడదు" అనే నియమాన్ని పాటిస్తున్న నేపద్యంలో తెలంగాణ బిడ్డలు.. తిరుగుబాటు వైపు అడుగులు వేస్తున్నప్పుడు.. వారికి అండగా, ఆలంబనగా నిలిచిన వ్యక్తిదొడ్డి కొమురయ్య అని అన్నారు. పాలకవర్గాల టక్కుటమార ట్రిక్కులను, విచ్ఛిన్నకర రాజకీయాలను ఎలా ఎదుర్కోవాలో.. దేశ ప్రజలందరికీ దిశానిర్దేశనం చేసిన ఘన చరిత్ర తెలంగాణ బిడ్డలది. ప్రజలందరూ ఐక్యమై.. తమ ఉమ్మడి హక్కుల సాధన కోసం, మౌలిక సమస్యల పరిష్కారం కోసం ఒక్కటిగా పోరాడగలిగే గంగా - జమునా తెహజీబ్ తెలంగాణ సంస్కృతి. ప్రజల అమాయకపు సెంటిమెంటులను వాళ్ళకు వ్యతిరేకంగా సంధిస్తూ.. వారి సంక్షేమం గురించి అభివృద్ధి గురించి ఏమాత్రం పట్టించుకోని ఈ కాలపు పాలకులు తెలంగాణ సింబల్ ఎన్నటికీ కాబోరు. నాడైనా.. నేడైనా.. ఏనాడైనా.. తెలంగాణ సింబల్స్ అంటే.. వీరతెలంగాణ పోరాట యోధులైన.. దొడ్డి కొమరయ్య, చిట్యాల ఐలమ్మ, భీమిరెడ్డి నర్సింహారెడ్డి, రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి మగ్దూం మొహియుద్దీనులే! "అనల్ ముల్క్" (ముస్లింలందరూ ప్రభువులే) "జిల్ ఉల్ అల్లా" (నిజాం రాజు అల్లా ప్రతినిధి) అంటూ.. నిజాం రాజు తాబేదార్లు కొనసాగించిన మతోన్మాద ప్రచారాలకు లొంగకుండా ప్రజల పక్షం వహించి ప్రాణాలొడ్డిన షోయబుల్లా ఖాన్‌ను మించిన తెలంగాణ సింబల్ ఎవరు? జల్ జంగల్ జమీన్ కోసం.. దున్నేవాడికే భూమి దక్కాలంటూ.. కష్టజీవుల హక్కులు నిలబడాలంటూ.. విముక్తి కోసం పోరాడి చరిత్ర సృష్టించిన కొమురం భీం, షేక్ బందగీలదని ఆనాటి మహోన్నత తెలంగాణ సాయుధ పోరాట యోధుల ఆశయ సాధన కోసం నేటి యువత ముందుండి పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపు నిచ్చారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు,బోనగిరి మహేందర్, బ్రాహ్మణపల్లి యుగంధర్, మచ్చ రమేష్ నాయకులునల్లగొండ శ్రీనివాస్, కాల్వ శ్రీనివాస్ యాదవ్, అరవింద్, బాపురెడ్డి, వెంకట్ రాములు,రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో భూపోరాటానికి సిద్ధం కావాలి

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్



**హైదరాబాద్, జూలై 4 (జనంసాక్షి) :** వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో మరో భూ పోరాటానికి సిద్ధం కావాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ పిలుపునిచ్చారు.

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యాలయం(ఆర్టీసీ క్రాస్ రోడ్ దగ్గర)లో దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ముందుగా దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళి ఆర్పించారు. అనంతరం సాగర్ మాట్లాడుతూ... ఈ రోజు వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రారంభమైన దినమని గుర్తు చేశారు. దొరల అణిచివేతకు, అరాచకాలకు వ్యతిరేకంగా, కౌలు, లెవీ రద్దు చేయాలని, కూలిరేట్లు పెంచాలని, పేదలకు భూములు పంచాలని, వెట్టిచాకిరి నిర్మూలించాలని ప్రజా పోరాటాలు జరిగాయన్నారు. ఒక ప్రజా నిరసన ప్రదర్శన 1946, జూలై 4న విస్నూర్ దేశముఖ్ ఇలాకాలోని కడవెండి గ్రామంలో ప్రారంభిమైందన్నారు. విస్నూర్ రామచంద్రారెడ్డి తల్లి జానకమ్మ గడి ముందుకు ప్రదర్శన చేరగానే, ఆయన గూండాలు ప్రదర్శనకారులపై కాల్పులు జరిపారు. ప్రదర్శనలో ముందు వరుసలో ఉన్న దొడ్డి కొమురయ్య తుపాకీ గుళ్ళకు బలయ్యాడని, ఈ వార్త తెలంగాణ పల్లెలన్నీ ఆవహించిందని, కొమురయ్య బలిదానంతో తెలంగాణలో ఊరూరా ప్రతిఘటన పోరాటాలు ఉవ్వెత్తునలేచాయి. భూస్వాముల గడీలు నేలమట్టమయ్యాయి. దొరలు పల్లెలిడిచి పట్నంకు పరుగు తీసింద్రు. వేలాది గ్రామాలు భూస్వాముల పాలన నుండి విముక్తి చెందాయని అన్నారు. గ్రామరాజ్య కమిటీలు ఏర్పాటు చేసుకుని ప్రజలు తమను తాము పాలించుకొని నిజమైన ప్రజారాజ్యాన్ని అనుభవించారని అన్నారు. 10 లక్షల ఎకరాల భూమి పంచుకున్నారు. భూస్వామ్య వ్యవస్థను కూల్చడం, వెట్టిచాకిరి, దోపిడీ, పీడనలు లేని వ్యవస్థ కోసం జరుగుతున్న పోరాటం కోసం దొడ్డి కొమురయ్య రక్త తర్పణం చేశాడని అన్నారు. ఆ పోరాటం ముందుకుతెచ్చిన ఎజెండా ఇంకా మిగిలే ఉందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భూములను బడా కార్పొరేట్ శక్తులకు కట్టబేట్టే ప్రయత్నం జరుగుతుందని అన్నారు. మరో భూ పోరాటానికి సన్నద్ధం కావడమే దొడ్డి కొమురయ్యకు అర్పించే నిజమైన నివాళి అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి జంగారెడ్డి,ప్రొఫెసర్ అరిబండి ప్రసాదరావు, సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, నాయకులు ఆర్ రాహులు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# షరా మామూలే

దైవమనగానే దేన్నైనా... దేన్నైనా...
మూర్ఖంగా నమ్మే మనుషులున్న దేశమిది
ఇక్కడ మానవతామూర్తుల కంటే
దేవుళ్ళమంటూ
దేవదూతలమంటూ
దైవాంశ సంభూతులమంటూ
పిచ్చి చేష్టలతో తిరుగాడే మాయగాళ్ళకే విలువెక్కువ
కళ్ళ ముందు ఓ మనిషి
కొనఊపిరితో... కొనఊపిరితో...
చావు బతుకుల నడుమ ఊగిసలాడుతున్నా
చూసీచూడనట్టు, తమకేం పట్టనట్టు
తమ దారిన తామంటూ పోయే ఈ జనం
ఆధ్యాత్మిక ప్రవచనమంటూ
ఏ తలకుమాసిన మూరు?డో తలపెట్టిన
సభకు
తరలివెళ్తుంటారు తండోపతండాలుగా
పేద, ధనిక బేధభావాలేవీ లేకుండా
భక్తిపారవశ్యంలో మునిగి
ముక్తిబాటలో మునకలేస్తున్నామనుకుంటూ
ఓ మోసగాడి పాదధూళి కోసం
మొసపోస్తూ పిచ్చి పరుగులు
పెడుతుంటారు
మూఢాచారాల ముసుగులో తొక్కబడి
మూఢభక్తితో ప్రాణాలకే ముప్పు తెప్పించుకొని
తమ ఊపిరిని గాలిలో కలిపేసుకుంటారు
ఉన్నపళంగా ఈ నేల మీది నుండి అదృశ్యమౌతారు
అనంతర దృశ్యాలేమిటంటే
దోపిడీ బూర్జువా పాలక వర్గాలు
అప్పటికప్పుడు ఎక్స్ గ్రేషియాలు ప్రకటిస్తూ
పలువిధాల సంతాపం వ్యక్తం చేస్తూ
మెల్లగా చేతులు దులుపుకుంటాయి
పేరుమోసిన మేధావి వర్గాలు
విద్వేషశక్తులను గుర్తుకు తెచ్చుకొని జంకి
తమ గొంతులను పెకలకుండా
నొక్కుకుంటాయి
మౌనముద్ర దాల్చి
తపోవనంలోకి జారిపోతాయి
ఇక్కడంతా ఇంతే...
ఇదీ దేశానికి షరా మామూలే!!



**కార్తీక రాజు**
**హనుమకొండ**
**8977336447**

# మామా..? ఓ చందమామా..?

చీమా..! ఓ చీమా..!
కష్టపడి అనుకున్న లక్ష్యాన్ని
నీలా...సాధించాలంటే...ఎలా?
మనిషీ..! ఓ మనిషి..!
నాలా వొళ్ళువంచి శ్రమించు..!
క్రమశిక్షణతో లక్ష్యాన్ని సాధించు..!
నేలా..! ఓ నేలా..! మోయలేని
పెనుభారాన్ని నీలా...మోసేదెలా..?
మనిషీ..! ఓ మనిషి..!
మనకు ఇష్టమైతే...
ఏ కార్యం కష్టం కానేరదు...
కసితో కృషితో...ఓర్పుతో నేర్పుతో
సాధించలేనిదంటూ ఏమీలేదు ఇలలో
చెట్టూ..! ఓ చెట్టూ..!
ఎండల్ని వానల్ని
వరదల్ని తుఫాన్ లను
తట్టుకొని నరికేవాడికి
సైతం చల్లని నీడనిస్తూ...
నీలా...పచ్చగా ఎదిగేదెలా?
మనిషీ..! ఓ మనిషి..!
ఎన్ని ఎదురు దెబ్బలు తగిలినా
నీతిగా ఉండు...నిప్పులా మండు...
కారణం ఒక్కటే పండిన నాలాంటి
చెట్టుకే కదా రాళ్లదెబ్బలు మెండు...
మామా..!
ఓ చందమామా..!
నీలా...చల్లని
వెన్నెల కురిపించాలంటే..?
నీలా... ప్రేమికుల్ని మురిపించాలంటే.. ఎలా?
మనిషీ..! ఓ మనిషి..!
ప్రేమతత్వం ప్రవహించే...
మానవత్వం పరిమళించే...
ప్రతిమనిషి నాలా ఒక
చల్లనిచంద్రుడే...



**పోలయ్య కూకట్లపల్లి**
**అత్తాపూర్ హైదరాబాద్**

# 'శ్రావణపల్లి' మీద రగడ ఎందుకు?

*దేశంలో మొట్టమొదటి ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణికి ఇప్పుడు విస్తరణ సమస్య వేధిస్తున్నది. సంస్థను తన పని తాను చేసుకోనీయకుండా రాజఖత్రియులు అడ్డు పడి ఉచిత సలహాలు ఇస్తున్నారు. కొందరు లొల్లి లొల్లి పెట్టేస్తున్నారు. ఇప్పటికే కొన్ని అడ్రియాల లాంటి తెల్ల ఏనుగులాంటి గనులు, సంస్థకు భారీ నష్టాలు చేకూర్చిన ప్రాజెక్ట్ లు ఎన్నో ఉన్నాయి. తలకాయ పోయిన తర్వాత చెవు పోగుల కోసం వెతికినట్లు, రెండు ప్రైవేట్ కంపెనీ లకు కోయగూడెం, సత్తుపల్లి లు పోయిన తర్వాత శ్రావణ్ పల్లి ముచ్చట ఎత్తుతున్నారు.*







**ఎండి.మునీర్**
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

రేపు శ్రావణపల్లి తీసుకుంటే అది ఒక తెల్ల ఏనుగు అవుతుంది అని మైనింగ్ నిపుణులు స్పష్టం చేస్తున్నారు. మరో దిక్కు ఆ ప్రాంతం గ్రామాలు కాలుష్య మయం అయిపోతాయి. గ్రామీణ జీవితాల మీద ప్రభావం కిలోమీటర్ ల దూరం వరకు పడుతుంది. అన్ని రకాలు గా శ్రావణ్ పల్లి వల్ల నష్టమే తప్ప లాభం లేదు, అనేది స్పష్టం! అయినా ఇప్పుడు ఆ బ్లాక్ మీద పెద్ద లొల్లి జరుగుతుంది.ఇప్పుడు తాజాగా దేశావ్యాపితంగా కేంద్రం పెట్టిన 60 బ్లాక్ లలో శ్రావణపల్లి బ్లాక్ వేలం పాటలో ఉంచడం ఇదే తొలిసారి కాదు. 2021 నుంచి ఇప్పటి వరకు ఆరుసార్లు వేలంలో గత ప్రభుత్వ హయాంలోనే ఐదు సార్లు వేలం పాటలో అనుకూలమైన ప్రాజెక్టు కాకపోవడంతో నిరాసక్తత సింగరేణికి దక్కినా ప్రయోజనం శూన్యమే! సంస్థ చేపట్టే ప్రాజెక్టులపై కనీసం 12 శాతం పెట్టుబడిపై రాబడి ఉంటేనే ముందుకెళ్తోంది.

## శ్రావణపల్లి మీద రచ్చ వద్దు!

శ్రావణపల్లి పేరుతో రాజకీయ రచ్చ అనవసరం.. అసందర్భం.. బంగారు బాతుల్లాంటి రెండు గనుల విషయంలో సైలెంట్గా ఉండి ఇప్పుడు గగ్గోలు దేనికో కేంద్ర ప్రభుత్వం ఎంఎండీఆర్-2015 చట్టానికి సవరణ చేసి ఆ తర్వాత వేలం ప్రక్రియను ప్రారంభించి పలు బొగ్గు బ్లాక్లను ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలకు కేటాయించడం మొదలుపెట్టింది. మన తెలంగాణ ప్రాంతానికి సంబంధించిన బ్లాక్ల వేలం 2021 నుంచి ప్రారంభమైంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు పలు దఫాలుగా ఈ వేలం కొనసాగుతోంది. ఇందులో మరో విశేషం ఏంటంటే.. శ్రావణపల్లి బ్లాక్ను ఇప్పటి వరకు ఆరుసార్లు వేలంలో పెట్టారు. ఈ విషయం అందరికీ తెలిసిందే. అయినా సరే ఈ రోజే వేలం మొదలైనట్లు శ్రావణపల్లి చేజారి సింగరేణి దివాళా అంచుల్లోకి వెళ్లిందన్న రీతిలో కొందరు గగ్గోలు పెట్టడం హాస్యాస్పదంగా ఉంది.నేల మీది నిజం ఇది! సింగరేణి ప్రాంతంలో ఉన్న శ్రావణపల్లి బొగ్గు బ్లాక్ ను 2021 అక్టోబర్ లో జరిగిన 13వ దఫా వేలంపాట మొదలు 19వ దఫా వరకు మొత్తం ఐదుసార్లు వేలం పాటలో ఉంచారు. ఇవన్నీ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే జరిగినట్లు కేంద్ర ప్రభుత్వ వెబ్సైట్లు చూస్తే అర్థం అవవుతోంది. వాస్తవాలు ఇలా ఉండగా శ్రావణపల్లిపై రాజకీయ రచ్చ చేయడం వల్ల సింగరేణికి ప్రయోజనం ఉంటుందా? శ్రావణపల్లిపై లోతుగా పరిశీలిద్దాం..

శ్రావణపల్లి గనిని తొలిసారిగా 2021 లో జరిగిన 13వ దఫా మూడవ వేలంపాటలో ఉంచారు. కానీ ఎవరూ బిడ్ దాఖలు చేయలేదు. ఆ తర్వాత 2021 డిసెంబర్ 16వ తేదీన జరిగిన 14వ దఫా 4వ వేలంపాటలో కూడా ఉంచారు. దీనికి కూడా ఎవరూ బిడ్ దాఖలు చేయలేదు. ఆ తర్వాత 2022 మార్చి 30వ తేదీన జరిగిన 15వ దఫా ఐదవ వేలంపాటలో కూడా ఈ బ్లాక్ ను ఉంచారు. కానీ ఏ బిడ్డరు ఈ బ్లాక్ పై ఆసక్తి చూపించలేదు. 2022 నవంబర్ 2వ తేదీన 16వ దఫా ఆరవ వేలంపాటలో కూడా ఈ గని రివైజ్డ్ ప్రతిపాదన ఉంచినప్పటికీ బిడ్డు వేయటానికి ఎవరు ముందుకు రాలేదు. అనంతరం 2023 మార్చి 29వ తేదీన జరిగిన 17వ దఫా ఏడవ వేలం పాటలో కూడా ఈ గనిని పెట్టినప్పటికీ ఏ ఒక్కరూ బిడ్ను సమర్పించలేదు. చివరిగా 2023 డిసెంబర్ 20వ తేదీన జరిగిన 19వ దఫా 9వ వేలంపాట, 17వ, 7వ వేలంపాటలో రెండవ ప్రయత్నం కోసం కూడా ఈ గనిని ఉంచగా ఎవరు దీనిపై ఆసక్తి చూపించలేదు. ఇవన్నీ కూడా గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం హయాంలోనే జరిగాయి. కాగా ఈ ఏడాది 2024 గత నెల జూన్ 21వ తేదీ 2024 సంవత్సరం విడుదల చేసిన 20వ దఫా పదవ వేలం పాటలో కూడా ఈ గనిని ఉంచడం జరిగింది. గత ప్రభుత్వ హయాంలోని ఐదుసార్లు శ్రావణపల్లి గని వేలంపాట కోసం ప్రయత్నాలు జరిగాయని అయితే దీనిని ఎవరు కోరుకోలేదు. ఆరో పర్యాయం విడుదల చేసిన షెడ్యూల్ మాత్రం ఇప్పుడు ఈ ప్రభుత్వ హయాంలో జరిగినట్టు అర్థం అవుతుంది. వాస్తవాలు ఇలా ఉంటే..సింగరేణి బ్లాక్ ల వేలం మొదలు ఎప్పుడు? శ్రావణపల్లితోనే సింగరేణి ప్రాంత బ్లాక్ల వేలం మొదలైనట్లు ప్రచారం మొదలవడం సింగరేణీయుల్లో నైరాశ్యాన్ని నింపుతోంది. ఇక్కడ శ్రావణపల్లి వేలంతో సింగరేణి భవిష్యత్ లేదన్న రాజకీయ నేతల మాటలు సంస్థ ప్రతిష్టకు లాభం కన్నా నష్టాన్నే చేకూర్చుతాయి. సింగరేణి ప్రాంతంలో ఉన్న అన్ని బ్లాక్లను చేపట్టాలన్న ఆసక్తిని సింగరేణి ఎప్పుడూ చూపలేదు. అదే సమయంలో సింగరేణి ఉజ్వల భవిష్యత్కు దోహదపడే ప్రాజెక్టులపై దూకుడుగానే వెళ్లాలని చూసినట్లు గతంలో అది చేపట్టిన పలు ప్రాజెక్టులను చూస్తే తెలుస్తుంది. ఆ సంస్థ ఏ ప్రాజెక్టును చేపట్టినా సరే పునరావాసం, ఉత్పత్తి వ్యయం, జీతాలు తదితరాలు అన్నీ పోను పెట్టుబడిపై కనీసం 12 శాతం అయినా లాభం రాకపోతే ఎక్కడా కూడా ప్రాజెక్టులను చేపట్టొద్దన్న ఉద్దేశంతో ముందుకు వెళ్తోంది. అలాంటి సమయంలో భూ సేకరణ ఎక్కువగా అవసరమై.. ఉత్పత్తి వ్యయం ఇతర అన్ని ఖర్చులు పోను ఎక్కువగా ప్రతిఫలం లభించని ప్రాజెక్టు అయిన శ్రావణపల్లిపై ఆసక్తి చూపుతుందని ఆశించడం అత్యాశే అవుతుంది. ఒకవేళ సింగరేణి ప్రాంతానికి చెంది.. గతంలో వేలంలో పెట్టిన విలువైన కోయ గూడెం, సత్తుపల్లి బ్లాక్లను సింగరేణికి అప్పగిస్తే మంచిది.సింగరేణి నిరుద్యోగులకు ఉపాధి కల్పన కోసం కొంత భారమైన సరే దేశ ఇంధన అవసరాల కోసం శ్రావణపల్లిని చేపట్టేందుకు సిద్ధమవుతుందేమో!

అంతేకాని ప్రైవేట్ సంస్థలు కూడా ముందుకు రావడానికి ఇష్టపడని 'శ్రావణపల్లి 'బ్లాక్ విషయంలో గగ్గోలు పెట్టి ఆ బ్లాక్ను ఏదో ఒక విధంగా బలవంతంగా సింగరేణికి కట్టబెట్టేందుకే ఈ రాజకీయ రగడ చేస్తున్నారేమో అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. సింగరేణికి నిజంగా ప్రయోజనాలు చేకూర్చాలనుకునే వాళ్లు కంపెనీకి లాభసాటిగా ఉండే ప్రాజెక్టులు ప్రైవేట్ వారి చేతుల్లోకి పోతున్నప్పుడు మిన్నకుండి ఇప్పుడు రచ్చ చేయడం సింగరేణి ప్రయోజనాల కన్నా వారి రాజకీయ మైలేజీ కోసం,ప్రయోజనాల కోసమే అని మొత్తం సింగరేణి కార్మికులు బలంగా నమ్మే పరిస్థితి ఉన్నది.

## బ్లాకుల మీద రాజకీయాలు వద్దు!

ఇప్పటికైనా ఈ రాజకీయ రగడ మాని.. కంపెనీ కోసం నిర్మాణాత్మకంగా అనువైన బ్లాక్లు కంపెనీకి వచ్చేల రాజకీయ లాబీయింగ్ చేస్తే బాగుంటుంది. ఈ అభిప్రాయం కోల్ బెల్ట్ ప్రాంత వాసుల్లోను ఉన్నది. ఈ రాజకీయ లొల్లి పేరుతో సింగరేణిని మాత్రం ఆగం చేయకుండా అందరూ ఒక్కటై సింగరేణి సంస్థ కు, ఈ ప్రాంత నిరుద్యోగ యువత కు ప్రయోజనం కలిగే విధంగా ఒత్తిడి తీసుకుని రావాలి.సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా పీఎం నరేంద్ర మోడీ ని కలిసి సత్తుపల్లి కోయగూడెం లను సింగరేణి కి ఇవ్వాలని, భవిష్యత్తు లో సింగరేణి బ్లాకులు సంస్థకు వేలంలో పాల్గొనకుండానే కేటాయించాలని కోరుతూ మెమోరాండం ఇవ్వాలి! ఆ దిశన సీఎం ముందుకు పోతారని ఆశిద్దాం!

# వర్తమాన వ్యవసాయం -భవిష్యత్తు ఆహార భద్రత!!

**ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయ రంగంలో అతిపెద్ద రెండవ దేశంగా పేర్కొనబడుతున్నాయి భారతదేశంలో నూటికి 67 శాతం గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్నారు! అయితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, కుటీర పరిశ్రమలు, కులవృత్తులు వ్యవసాయ రంగం తోనే ముడిపడి ఉన్నాయని చెప్పవచ్చు! ఒక మాటలో చెప్పాలంటే భారతదేశ జాతీయ ఉత్పత్తి(జిడిపి14 శాతం ఉంటుంది) 42 శాతం వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పన ఇస్తుంది. ఇంతటి మహత్తర మైన ఉపాధి కల్పన రంగాలు రోజురోజుకు క్షీణిస్తున్న విషయాన్ని గమనించవచ్చు రానున్న, వర్తమాన వ్యవసాయం- భవిష్యత్ ఆహార భద్రత" కొరత" ఏర్పడే ప్రమాదం లేకపోలేదని వ్యవసాయ శాస్త్రవేత్తలు అంటున్నారు! వాతావరణ మార్పులు, పర్యావరణం పరిరక్షణ ఈ విషయంలో ప్రభుత్వాలు అనుసరిస్తున్న నిర్లక్ష్య ధోరణి కారణంగా భవిష్యత్తులో ప్రపంచవ్యాప్తంగా పెద్దఎత్తున ఆహార కొరత ఏర్పడే ప్రమాదం లేకపోలేదని చెప్పవచ్చు! కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు వ్యవసాయ రంగానికి అందిస్తున్న ప్రోత్సాహాన్ని గమనిస్తే మనకు తెలిసిపోతుంది.**



ప్రపంచంలో ఎక్కువ శాతం ప్రజలు ఆధారపడి జీవిస్తున్న రంగం ఏదైనా ఉన్నదంటే అది బహుశా రంగమైన అని ఘంటా పథంగా చెప్పవచ్చు! జై జవాన్, జై కిసాన్ అనే నినాదాలతో రాజకీయ నాయకులు, పాలకులు ప్రజల ముందుకు వచ్చి నెత్తికి రుమాల్ చుట్టి, పంచె కట్టి(దోతి) కట్టి అచ్చం రైతుగా పోజులు ఇచ్చే నాయకులను మనం చూడవచ్చు! కేవలం రైతులను మోసం చేయడం కోసం వారి ఓట్లను దండుకోవడం కోసం రైతు అవతారం ఏంటి రైతు కళ్ళల్లో కారం కొడుతున్న ప్రభుత్వాలను మనం చూడవచ్చు. కేంద్ర ప్రభుత్వం 2022-23 వార్షిక ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయము సామాజిక సంక్షేమం విద్య ఆరోగ్యం వంటి కీలక రంగాలకు కేటాయింపుల గురించి ప్రభుత్వ ప్రాథమిక ఆర్థిక స్థితిగతుల వివరాలు లేకుండా బంగారు భవితను కనులముందు ఆవిష్కరింప చేయడానికి ప్రయత్నం చేశారు. వర్తమాన సామాజిక వ్యవస్థ25 సంవత్సరాలలో కథ సాంకేతికను ఉపయోగించి దేశ స్వరూపాన్ని మార్చి వేయనున్నట్లు పేర్కొన్నారు. వర్తమాన సమస్యలను మాత్రం పరిష్కారం చూపకుండా దాటవేసే విధానాన్ని అనుసరించారు ప్రభుత్వ ఆదాయం రూపాయలు 1.30 లక్షల కోట్ల మేరకు పెరిగిందని చెప్పుకుంటూ సామాజిక సేవలకు కేటాయింపులను భారీగా తగ్గించింది. ప్రపంచాన్ని గడగడలాడించిన కోవిడ్-19 విజృంభించిన సమయంలో ఎంతో కొంత ఉపాధి చూపి పేదలను ఆదుకున్న గ్రామీణ ఉపాధి హామీ పథకానికి రూపాయలు 25,000 కోట్ల మేర కొత్త వేసింది. తాజా బడ్జెట్లో జల జీవన్ పథకానికి రూపాయలు 60 వేల కోట్లు కేటాయించామని చెప్పుకొస్తున్న కేంద్ర ఆర్థిక మంత్రి గ్రామీణ అభివృద్ధికి కేటాయింపులను గత ఏడాది కన్నా రూపాయలు 8వేల కోట్ల మేరకు ఎందుకు తగ్గించారు ఈ బడ్జెట్లో పేర్కొనక పోవడం గమనార్హం! అదేవిధంగా రైల్వే రక్షణ గృహనిర్మాణం, టెలికమ్యూనికేషన్ కేటాయింపులు పెంచిన ఆరోగ్య రంగానికి కూడా నిధులు సరిపోను పెంచలేదని ఆర్థిక నిపుణులు అంటున్నారు.2020 -21 రూపాయలు 6.57 లక్షల కోట్లుగా ఉన్న మూలధన వ్యయాన్ని రెండు వేల ఇరవై రెండు ఇరవై మూడు ఆర్థిక సంవత్సరానికి గాను రూపాయలు 10.67 లక్షల కోట్లకు పెంచినట్లు ప్రకటించారు. ఈ బడ్జెట్ దేశ ప్రజలపై సొంత ధోరణిని ప్రదర్శించింది. రైతులు స్వయంకృషితో తమ అద్భుత నైపుణ్యాలతో మాత్రమే 2020 మార్చి 23 నుంచి ప్రభుత్వాలు విధిస్తున్న లాక్ డౌన్ లోడ్ కాలంలోనే మొత్తంగా కరోనా సంక్షోభ కాలంలోనూ దృఢంగా నిలబడ్డారు. రైతులపై ప్రభుత్వాల నిర్లక్ష్యం వైఖరి ఏమాత్రం తగ్గలేదు. పాత పద్ధతిలోనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులపై కొనసాగిస్తున్న విషయాన్ని మనం గమనించవచ్చు. వ్యవసాయ రంగంలో ప్రభుత్వ పెట్టుబడులు మరింత పెంచాలని కేంద్రానికి, అదేవిధంగా రైతులకు సబ్సిడీలో పెంపుదల లో ఏమాత్రం కొత్తదనం లేకపోవడం ఇప్పటికే రైతులు వ్యవసాయ రంగానికి ఉపయోగించే రసాయనిక( కాంప్లెక్స్) ఎరువులు పురుగు మందులు విపరీతంగా ధరలు పెరగడం వల్ల సామాన్య రైతులు కొనుగోలు చేయలేక ఇబ్బందులు పడుతున్నారు 2022 నాటికి దేశంలో రైతుల పెట్టుబడులు ఆదాయం రెండింతలు చేస్తామని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కోత విధిస్తోంది. నేడు ఆధునిక సాంకేతిక పెరిగినందున ప్రపంచం వాటి ద్వారా మెరుగైన ప్రత్యామ్నాయాలను వినియోగించుకుని పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రకృతి సమతుల్యత పునరుద్ధరణ"కు ఒకే సూర్యుడు ఒకే ప్రపంచం 'ఒకే గ్రిడ్' ఇదే అత్యుత్తమ మార్గమని భావనను మన పాలకులు అంటున్నారు. ఒకవైపు వాతావరణం మార్పుల మూలంగా గ్రీన్ హౌస్ వాయువుల విడుదలను పెంచుకుంటూ పోతే భూమి ధ్రువాల మధ్యనున్న మంచు కరిగి వరదలు తుఫానులు హరికేన్లు వంటి ప్రకృతి విలయాలు వస్తాయి. జీవ జాతులు నాశనమవుతాయి మరోవైపు నేడు ప్రపంచాన్ని కోవిడ్ దశ ప్రపంచాన్ని చుట్టుముట్టింది. ప్రస్తుత తరుణంలో మానవాళి భవిష్యత్తు లో ఎదుర్కోబోతున్న సవాళ్లపై ప్రపంచ ఆర్థిక వేదిక( డబ్ల్యూ ఈ ఎఫ్) ఒక సర్వే నివేదికను విడుదల చేసింది. దశాబ్ద కాలంలో వాతావరణం మార్పులు అతిపెద్ద సమస్యగా మరణం ఉందని దీన్ని ఎదుర్కోవడం అంత సులువైన పని కాదని "గ్లోబల్ రిస్క్ రిపోర్ట్" 2022 పేరిట నివేదిక స్పష్టం చేసింది. దీని ఉద్దేశాలు కోవిడ్ 19 విపత్కర పరిణామాలు కారణంగా సమాజంలో అసమానతలు పెరుగుతాయని! ప్రజలు డిజిటల్ వ్యవస్థపై ఆధార్ పడడంతో సైబర్ భద్రతా సవాలుగా మారుతుంది. తీవ్ర ఆర్థిక ఒడిదుడుకులతో అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ సాఫీగా సాగదు. ప్రపంచవ్యాప్తంగా డిజిటల్ అంతరంగం విస్తృతమౌతుంది కానీ ప్రపంచ జనాభాలో 300 కోట్ల మంది డిజిటల్ వ్యవస్థకు దూరంగా ఆఫ్లైన్లో ఉండి పోతున్నారు. వాతావరణ మార్పులను తట్టుకొని నిలబడడానికి కార్యాచరణ ప్రణాళిక అమలులో వైఫల్యంతో తీవ్ర సమస్యలకు తావిస్తోంది దేశాలు సమాజాలు ఆర్థిక వ్యవస్థలు తీవ్ర ఇబ్బందులకు లోనవుతారు. మార్పులను నిరోధించడానికి ఏర్పడిన ప్రణాళికలను దేశాలు ఇంకా పూర్తి స్థాయిలో అమలు చేయడానికి సిద్ధపడటం లేదని సర్వేలో పాల్గొన్న నిపుణులు అభిప్రాయపడ్డారు. దీని ద్వారా భూ వాతావరణంలో పెను మార్పులు సంభవిస్తాయని వాతావరణ నిపుణులు ఇప్పటికే హెచ్చరిస్తున్నారు భూతాపం పెను శాపంగా మారి అగ్నిపర్వతాలు విస్ఫోటనం సునామీల కలకలం అరణ్యాలు తగలబెట్టడం సముద్రాలు పర్యావరణం కలుషితం కావడం లాంటి విపత్కర పరిస్థితులు సంభవిస్తుంది. కాబట్టి భూమిపై వాతావరణ సమతుల్యత లేకపోవడం వల్ల వ్యవసాయ రంగం పూర్తిగా దెబ్బతింటుంది భవిష్యత్తులో ఆహార కొరత ఏర్పడు ప్రమాదం లేకపోలేదు కానీ పాలకులు స్వార్థ లాభాపేక్ష దోపిడి మానాలి, భూగోళాన్ని పరిరక్షించడంలో ప్రపంచ దేశాధి నేతలు కలిసికట్టుగా ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది ఎందుకంటే వాతావరణాన్ని పూర్తిగా దెబ్బ తీసే విధంగా వ్యవహరిస్తున్న విధానం కొంతవరకైనా కట్టడి చేయవచ్చని శాస్త్రవేత్తలు అంటున్నారు!

రసాయనిక రహిత వ్యవసాయ పథకాన్ని ఇంకొక పెద్ద పథకంలో చేర్చినారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించిన 27 పథకాలను ఏడు పథకాలలో విలీనం చేశారు ప్రకృతి వ్యవసాయం గురించి స్వయంగా ప్రధాని మాట్లాడిన బడ్జెట్లో కేటాయింపులు లేవు. పాల ఉత్పత్తి సహకార సంఘాలకు ఇస్తున్న కొన్ని పథకాలను రద్దు చేశారు. రసాయనిక ఎరువుల సబ్సిడీ విధానంపై కూడా తగ్గించడం వల్ల వ్యవసాయం రైతుకు భారం గా మారే ప్రమాదం ఉంది. దేశంలో వ్యవసాయరంగం వరసగా ఎదురుదెబ్బలు ఎదుర్కొంటూనే ఉంది అధికోత్పత్తి సాధించినట్లు ప్రభుత్వ సర్వే రుజువు చేస్తుంది. కానీ దేశంలో ఆకలి చావులు మాత్రం రోజురోజుకు పెరిగిపోతున్నాయి దేశవ్యాప్తంగా ప్రకృతి వైపరీత్యాలు అకాల వర్షాలు వడగళ్ల వాన మొదలైన ప్రకృతి విధానాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు వ్యవసాయంలో పెట్టిన పెట్టుబడి చేతికి రాక చేసిన అప్పులు తీర్చలేక తనువు చాలిస్తున్న ట్లు ఇటీవల జరిపిన ఒక సర్వే ద్వారా వెల్లడైంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసే దిశగా ముఖ్యంగా మౌలిక వసతుల కల్పనకు తీసుకోవలసిన ప్రణాళికలు పకడ్బందీగా లేకపోవడం వల్లనే వ్యవసాయం ఎదురుదెబ్బలు తింటుంది. గ్రామీణ చేతి వృత్తులు రైతులు రైతు కూలీలు భూమి లేని నిరుపేదలకు( జనాభాలో దాదాపు 50 శాతానికి) కూడా లాభం లేకుండా పోతుంది. ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న వార్షిక విత్త విధానంలో గిరాకి సరఫరా సిద్ధాంతాలతో రూపొందిస్తున్నట్లు నిపుణులు అంటున్నారు. గతంతో పోలిస్తే 2021 22 ఆర్థిక అభివృద్ధి పెరిగిందని ఇక రానున్న ఏడాది కాలంలో 9.2% అభివృద్ధి ఉంటుందని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. కోవిడ్ కారణంగా దేశంలో ప్రజలు ఆదాయం తగ్గింది. ప్రైవేట్ పెట్టుబడులు తగ్గినాయి దీంతో ప్రైవేటు రంగ ఉత్పత్తి సామర్థ్యం తగ్గింది. దీనిలో పునరుత్తేజం ఇవ్వడానికి మౌలిక వసతులు పై ఎక్కువగా పెట్టుబడులు పెట్టి డిమాండ్ కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. దేశంలో 2021 నాటికి 30 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నట్లు అధికారిక లెక్కలు ధృవీకరిస్తున్నాయి. ముఖ్యంగా కోవిడ్ సమయంలో ఉద్యోగాలు కోల్పోయిన వారందరికీ గ్రామీణ ప్రాంతాలు, వ్యవసాయ రంగం ఆదిత్య మిచ్చింది. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసే దిశగా ప్రభుత్వాలు చేపట్టాల్సిన చర్యలు ఏమాత్రం వాస్తవంగా రైతుకు చేరడం లేదు.1950 -60 మధ్యకాలంలో భారతదేశంలో సంపద పెరుగుతున్న కొద్దీ ప్రత్యక్ష పన్నులు అదే నిష్పత్తిలో పెరుగుతూ వచ్చింది. అలా పెంచి దాని ద్వారా వచ్చిన ఆదాయంతో దేశంలోని పెద్ద పెద్ద ప్రాజెక్టులు ప్రభుత్వరంగ సంస్థలను స్థాపించారు. అదేవిధంగా సంక్షేమానికి వనరులకు ఎక్కువగా వినియోగించారు.1970 దశకంలో దేశవ్యాప్తంగా అసంతృప్తి పెరిగిపోయినప్పుడు పేదరిక నిర్మూలన అనే ఒక నినాదం రావడమే కాక బ్యాంకుల జాతీయాకరణ చేసి మొత్తంగా రాజ్యం పేద ప్రజలకు ఒక విశ్వాసాన్ని కల్పించే ప్రయత్నం చేసింది 1980 వ దశకం వచ్చేసరికి దేశ సంపద పెరగాల్సిన అంత వేగంగా పెరగడం లేదని సంపద సృష్టికి సంపన్నులు తమ ఆదాయాన్ని పెంచుకునే వసతి కల్పిస్తే తప్ప దేశ సంపదను పెంచే లేమని పెట్టుబడిదారి భావజాలం మన విధాన నిర్ణయాల లోనికి ప్రవేశించింది, 80వ దశకం నుంచి బడ్జెట్ దృశ్యం త సంపద పెంపు వైపు మళ్లింది, కానీ సంక్షేపం, వ్యవసాయ రంగం, ఉద్యోగి కల్పన విషయాలపై పెద్దగా దృష్టి కేంద్రీకరించి కాకపోవడంవల్ల దేశంలో సామాన్య మానవుల పరిస్థితి ఆర్థికంగా దిగజారుతుంది. దీనితో భారత దేశంలో గతంలో ఎన్నడూ లేనంతగా అసమానతలు పెరిగిపోయాయి దేశ జనాభాలో ఒక శాతం ఉండే సంపన్నులు దగ్గర 56 శాతం ఆదాయం, దాదాపు 40 శాతం మంది ఉండే కింది వర్గాల మాత్రం 20 శాతం ఆదాయమే చేరుతుంది ఒకప్పుడు వ్యవసాయరంగానికి దేశంలో దాదాపు 40 -50 శాతం వాటా ఉండేది. ప్రస్తుత పరిస్థితుల్లో 13 శాతానికి తగ్గిపోయింది. దీంతో మూడు లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి లోనికి నెట్టివేయబడింది. నిజానికి దేశ జనాభాలో 45 శాతం మంది వ్యవసాయ రంగంపై ప్రత్యక్షంగా ఆధారపడి జీవిస్తున్నారు. కానీ విధాన లోపాలవల్ల అసమానతలు తీవ్రంగా పెరగడమే కాకుండా పేదరికం కూడా పెరుగుతూ వచ్చింది ఈ నేపథ్యమే రైతాంగ ఉద్యమాలకు దారితీసింది గత ఏడాది కాలంలో వాళ్లు ఉద్యమం చేయడమే కాక ఏకంగా ఏడు వందల మంది ప్రాణాలు కోల్పోయారు. పరిస్థితి ఇలా ఉన్నా బడ్జెట్లో దీని ప్రభావం మనకు ఏమీ కనిపించడం లేదు. కనీస మద్దతు ధర కోసం రెండు లక్షల కోట్లు కేటాయించినట్లు చెప్పుకొస్తున్నారు. వరి గోధుమ పంటలు సేకరణ వల్ల 2020 2021లో ఒక కోటి 97 లక్షల మంది రైతులు లబ్ధి పొందుతారు,20 21 22 లో కోటి అరవై మూడు లక్షలు మంది రైతులు లబ్ధి పొందారు ఆహార సేకరణ సంస్థ ఎఫ్ సి ఐ లెక్కల ప్రకారం దేశంలో2020- 2021లో1286 లక్షల టన్నుల వరి గోధుమలను సేకరించగా రెండువేల 21 22 లో కేవలం1208 లక్షల టన్నులు మాత్రమే సేకరించారు. 2020-21 లో 248 లక్షల కోట్ల రూపాయల విలువైన పంటలు సేకరించగా2021-22 లో మాత్రం రెండు వందల ముప్పై ఏడు లక్షల కోట్లకు పడిపోయింది. రైతులకు ఎంఎస్పి అందించడానికి ఉపయోగపడే పిఎం ఆశ ఇంకా ఇతర ధరల స్థిరీకరణ పథకాలను విస్మరించడం జరిగింది. దీనితో వ్యవసాయ రంగానికి ప్రభుత్వ మద్దతు పెట్టుబడి తగ్గిపోవడం వల్ల వ్యవసాయం పూర్తిగా దెబ్బతిన్న పరిస్థితులు ఉన్నాయి.! గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో ప్రజలకు ఎంత కొంత ఆదాయాన్ని ఇచ్చే మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం భూమి లేని వ్యవసాయ కూలీలకు సన్న చిన్నకారు రైతులకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుంది. కార్పొరేట్ సెంటర్ ఆర్థికవేత్తల తో సహా అనేక మంది ఆర్థిక నిపుణులు ఈ పథకాన్ని నిధులు పెంచమని ప్రభుత్వానికి సూచించారు. కానీ కేంద్ర ప్రభుత్వం నిధులు పెంచకపోగా ఈ ఏడాది భారీగా తగ్గించింది. 2021-22 లో రూపాయలు 98. వేల కోట్లు సవరించిన బడ్జెట్ కేటాయింపులు ఉండగా2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను కేవలం 73 వేల కోట్లు మాత్రమే కేటాయించారు. సేంద్రియ పకృతి వ్యవసాయం ప్రోత్సహించడానికి ఉద్దేశించిన పరంపరాగత్ వికాస్ యోజన పథకం(పీకేవీవై) కోసం 20 21 22 లో రూపాయలు 450 కోట్లు కేటాయించినప్పటికీ కేవలం 100 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. ఏదేమైనా వాస్తవ కేటాయింపులు వ్యవసాయానికి ఎలా ఉంటాయో తెలియదు మొత్తంగా ఈసారి కేంద్ర బడ్జెట్ రైతు కుటుంబాలు ఎదుర్కొన్న సమస్యలు పరిష్కరించడానికి వ్యవసాయ ఉత్పత్తి రంగాన్ని పెంచడానికి పెట్టడంతో బోధపడే విధంగా లేదని ఆర్థిక నిపుణులు వ్యవసాయ శాస్త్రవేత్తలు అంటున్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగాన్ని ఒక పరిశ్రమ గుర్తించి అన్ని రకాల ప్రోత్సాహకాలు అందించిన అప్పుడే వ్యవసాయం కొంతవరకు అన్న సాగవుతుంది లేదంటే భవిష్యత్తులో వ్యవసాయరంగం కుంటుపడింది ఆహార కొరత ఏర్పడే ప్రమాదం లేకపోలేదు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని కేంద్ర రాష్ట్ర పాలకులు వ్యవసాయానికి సబ్సిడీలను పెంపొందించి తక్కువ ధరకు ఎరువులు విత్తనాలు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉంది. గడిచిన ఏడేళ్లలో పెరిగిన పెట్టుబడి ఖర్చులు పరిగణలోనికి తీసుకుంటే కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు రైతులకు ఏమాత్రం గిట్టుబాటు కావు. పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని కి పెంచిన మద్దతుదారులకు పొంతన కుదరడం లేదు. మద్దతు ధరలు ప్రకటిస్తున్న ప్రధాన పంటలు వరి గోధుమల నుంచి 21 25శాతం మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. దేశవ్యాప్తంగా పండించినమిగతా పంటలలో పది శాతానికి కనీస మద్దతు ధర లభిస్తుంది. ఇతర ఉత్పత్తులకు బహిరంగ మార్కెట్లో దళారులు దయాదాక్షిణ్యాల మీద ఆధారపడవలసి వస్తుంది. వరి గోధుమలకు మినహా పంటలకు ప్రణాళికాబద్ధంగా కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతాన్ని అందించకపోవడం వల రైతులకు ఏమాత్రం గిట్టుబాటు కావడం లేదు, దేశము పప్పులు నూనె గింజల కొరత ఏర్పడి అనివార్యంగా దిగుమతులపై ఆధారపడిన పరిస్థితి దాపురిస్తుంది. ఇప్పటికే మెట్ట పంటలు సాగు పూర్తిగా దెబ్బతిన్నాయి, ఉత్తరాది రాష్ట్రాలలో మాత్రమే జొన్న సజ్జ తదితర చిరుధాన్యాల పంటలు పండిస్తున్నారు, ఆంధ్ర, తెలంగాణ ఒక్క మాటలో చెప్పాలి అంటే దక్షిణాది రాష్ట్రాల్లో మిట్ట పంటల సాగు తగ్గిపోయింది. చిరుధాన్యాలు కావాలంటే ఎక్కువ శాతం తెలంగాణ ప్రాంతంలో నిజాంబాద్ ఒక ప్రాంతంలోని కంది జొన్న పెసరు తదితర పంటలను సాగు చేస్తున్నారు మిగతా ప్రాంతంలో మొక్కజొన్న మిర్చి పత్తి వంటి పంటలను సాగు చేస్తున్నారు. మొత్తంగా వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా చేయడానికి ప్రభుత్వాలు ఇప్పటి నుండే ప్రణాళికలు రూపొందించాలని అవసరం ఎంతైనా ఉంది లేదంటే వర్తమాన వ్యవసాయం ఆహార కొరత సంక్షోభాన్ని ఎదుర్కోక తప్పదు. రానున్న రోజుల్లో వ్యవసాయ సంక్షేమాన్ని ఎదుర్కొనే విధంగా ప్రభుత్వాలు వ్యవసాయ శాస్త్రవేత్తలు ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మారుతున్న వాతావరణానికి అనుగుణంగా వ్యవసాయ ఉత్పత్తులు పెంపొందించే దిశగా ఆధునిక వంగడాలను సృష్టించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా వాతావరణ మార్పుల కారణంగా చిన్న రైతులు ఎదుర్కొంటున్నారని ముఖ్యంగా చిన్న కమతాల కారణంగా చిన్న సన్నకారు రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు గతి తప్పిన వాతావరణ మార్పుల వల్ల ఆర్థిక స్తోమత లేని చిన్న రైతులు పూర్తిగా నష్టపోతున్నారు. చిన్న రైతులను ఆదుకునే విధంగా ప్రభుత్వాలు ఆర్థిక ప్రోత్సాహం అందించకపోవడం వల్ల ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వర్తమాన సమాజం భవిష్యత్ ఆహార భద్రత ఈ విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది. హరిత విప్లవం తో వ్యవసాయం ఉత్పాదక రంగం రెండింతలు పెరిగింది పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆహార ఉత్పత్తులను పెంచే విధంగా, ఆధునిక వంగడాలను, ముఖ్యంగా వాతావరణ సమస్యలను తట్టుకునే విధంగా ఆధునిక వంగడాలు సృష్టించాల్సిన అవసరం శాస్త్రవేత్తల పైనే ఉంది. ఫిబ్రవరి 5వ తేదీన హైదరాబాద్ ఇక్రిసాట్ 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇక్రిశాట్ "నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానమంత్రి వ్యవసాయ రంగంలో ఆధునిక వంగడాలను సృష్టించాలని శాస్త్రవేత్తలను కోరారు, దేశ వ్యాప్తంగా ఆహార ఉత్పత్తులు అధికంగానే ఉన్నప్పటికీ వాతావరణ మార్పులకు అనుగుణంగా ముఖ్యంగా సేంద్రియ వ్యవసాయం ప్రోత్సహించే విధంగా శాస్త్రవేత్తల కృషి చేయాలని ఆయన అన్నారు. ఏది ఏమైనప్పటికీ వ్యవసాయ రంగంలో మెట్ట వ్యవసాయం ఉంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల ప్రయోజనాలకు పంటలకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా దీర్ఘకాలిక ప్రణాళికను రూపొందించాలి.



**డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి**
**కాకతీయ విశ్వవిద్యాలయం**

# ప్రజా సమస్యలపై పోరాడుతా..అండగా ఉండండి

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి, జూలై 4 (జనంసాక్షి)**

ప్రజా సమస్యలపై పోరాడడానికి తాను సిద్ధంగా ఉన్నానని ప్రజలు అండగా ఉండాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం మౌలాలిలో హనుమాన్ నగర్ ప్రధాన రహదారిని ఆరు నెలల తవ్వి వదిలేయడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. విషయాన్ని పలుమార్లు అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లిన సమస్య పరిష్కారం కాకపోవడంతో స్థానికులు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కు మొరపెట్టుకున్నారు. వెంటనే స్పందించిన ఆయన అధికారులతో చర్చించి రోడ్డు పనులు ప్రారంభించాలని కోరారు. బుధవారం రోడ్డు పనులు ప్రారంభం కావడంతో ఇంజనీరింగ్ అధికారులతో కలిసి రోడ్డు పనులను పరిశీలించేందుకు వచ్చిన ప్రస్తుత ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని స్థానికులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యేను అడ్డుకొని రోడ్డు పనులు పరిశీలించే అర్హత మీకు లేదని మండిపడ్డారు. దీంతో కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు మధ్య తోపులాట జరిగింది. స్థానికులు, పోలీసులు జోక్యం చేసుకొని ఇరు వర్గాలకు సర్ది చెప్పారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సహకారంతోనే ఆర్టీసీ కాలనీ ప్రధాన రోడ్డు పనులు జరుగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పడంతో, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆవేశంతో అధికారులను పిలిచి రోడ్డు పనులు మొదలు పెట్టాలని చెప్పానా లేదా అని నిలదీయడంతో అవును అని అధికారులు చెప్పడంతో స్థానికులు శాంతించారు. ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా సమస్యల కొరకు నిరంతరం పోరాటం చేస్తానని తనకు ప్రజలు అండగా ఉండాలని ఎమ్మెల్యే స్థానికులను కోరారు. ఈ కార్యక్రమంలో అమీనుద్దీన్, ఉస్మాన్, భాగ్యానందరావు, సత్తయ్య, శైలేందర్, ఆదినారాయణ, కాంగ్రెస్ నాయకులు వినోద్ యాదవ్,ఫైజల్, నరసింహ కాలనీవాసులు పాల్గొన్నారు.

# మురుగునీరు సమస్య తీర్చండి



**రాజేంద్రనగర్, జూలై 4 (జనం సాక్షి)**

మణికొండ హుడా కాలనీ లోనీ అంబియన్సు కోర్టు అపార్ట్మెంట్ వారు కొనసాగిస్తున్న డ్రైనేజ్ పనులను పరిష్కరించాలని కోరుతూ గురువారం ది సిటిజన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో అసిస్టెంట్ డైరెక్టర్ దాసరి జాన్ సాంసన్ ద్వారా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసాంద్రత, గృహ నిర్మాణాలు విపరీతంగా పెరగడంతో ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే మురుగు నీరు పందెం వాగులో చేరి విపరీతమైన దుర్గంధంతో పాటు అకాల వర్షాలతో పందెం వాగు సామర్థ్యం సరిపోక పలు కాలనీలతో పాటు అపార్ట్మెంట్లలోకి మురుగునీరు చేరి సమస్య మరింత జటిలం అవుతుందని దీనికి ప్రత్యామ్నాయంగా బుల్కాపూర్ నాలా ద్వారా షేక్ పేట్ నాలాకు మళ్ళించాలని వారు కోరారు. అందుకు స్పందించి రీజనల్ డైరెక్టర్ మున్సిపల్ కమిషనర్ లతో చర్చించి సమస్య పరిష్కరిస్తానని హామి ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో ది సిటిజన్స్ కౌన్సిల్ ముఖ్య కార్యదర్శి షేక్ అరిఫ్ మహమ్మద్, కౌన్సిల్ ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు, కార్యదర్శి ఉపేంద్రాణాథ్ రెడ్డి, ఏడవ వార్డ్ కౌన్సిలర్ పద్మారావు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సుల్లోనే సురక్షిత ప్రయాణం

- ఆర్టీసీ సిబ్బందిపై దాడులకు పాల్పడితే చర్యలు
- డ్రైవర్లు కండక్టర్లు, సమన్వయంతో చక్కగా పనిచెయాలి
- ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఆర్టీసీ రీజినల్ మేనేజర్ శ్రీలత



**తాండూరు జూలై 4(జనంసాక్షి)**

ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికులకు మెరుగైన, సురక్షితమైన సేవలను అందిస్తున్నామని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఆర్టీసీ రీజినల్ మేనేజర్ శ్రీలత పేర్కొన్నారు. గురువారం ఆమె తాండూరు డిపోను సందర్శించారు. డిపోలోని గ్యారేజీ, బస్టాండ్ ను పరిశీలించారు. డిపో ఉద్యోగులు, డ్రైవర్లు, కండక్టర్లు బాగా పనిచేస్తున్నారని ఇంకా బాగా పనిచేయాలని సూచించారు.డ్రైవర్లు కండక్టర్లతో ఆమె స్వయంగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. డిపో పరిధిలో రోజూ ఎన్ని కిలోమీటర్లు తిప్పుతున్నారు, ఎంత కలెక్షన్ సమకూరుతుందనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. తాండూరు డిపోలో కిలోమీటర్లను ఎందుకు క్యాన్సల్ చేస్తున్నారని అడగగా రోడ్లు బాగా లేకపోవడం వల్ల సమయం వృధా, ఆలస్యం ఎక్కువగా అవుతున్నందున కొన్ని సందర్భాల్లోనే కిలోమీటర్లు క్యాన్సిల్ చేయడం జరుగుతుందని సిబ్బంది ఆమెకు వివరించారు. మహాలక్ష్మి పథకం వచ్చినప్పటి నుంచి బస్సుల్లో రద్దీ విపరీతంగా పెరిగినా డ్రైవర్లు కండక్టర్లు, సమన్వయంతో చక్కగా పనిచేస్తున్నారు. ఇలాగే ముందుకు సాగాలని తెలిపారు. అకారణంగా ఆర్టీసీ సిబ్బందిపై ఎవరైనా దాడులకు పాల్పడితే చట్టపరంగా శిక్షలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ సమత, సిఐ నిర్మల, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# తారానగర్‌లో పారుతున్న మురుగు

- నెలలు గడుస్తున్నా పట్టించుకోని అధికారులు
- చోద్యం చూస్తున్న ప్రజా ప్రతినిధులు
- మంజీరాతో కలుస్తున్న వైనం.. ముసురుకుంటున్న వ్యాధులు

**శేరిలింగంపల్లి, జూలై 04 (జనంసాక్షి) :**

శేరిలింగంపల్లి డివిజన్ తారానగర్‌లో శానిటేషన్ అద్వానంగా మారింది. ఎంతలా అంటే నెలల తరబడి మురుగునీరు, వర్షపు నీరు రోడ్ల పైన, రోడ్ల కిరుపక్కల నిలిచిపోయి గత్యంతరం లేని స్థితిలో చివరకు అది మంజీరా నీటిలో కలిసిపోయి తారానగర్ ప్రాంతంలో కుళాయిల్లోకి సరఫరా అవుతూ మురుగునీటినే మంచినీటిగా ప్రజలు తాగే దుస్థితికి చేరుకుంది. అయినా అడిగే నాధుడు లేడు.. పట్టించుకునే ప్రజా ప్రతినిధి లేడని స్థానికులు తిట్టుకోవడం సర్వసాధారణంగా మారిపోయింది.

### అధికారుల ఉదాసీనం..

### ప్రజా ప్రతినిధుల బాధ్యత రాహిత్యం

శేరిలింగంపల్లి నియోజక వర్గం శేరిలింగంపల్లి డివిజన్ పరిధి తారా నగర్ ప్రాంతం సగటు జీవితానికి అత్యంత ఆవశ్యకత ప్రాంతం. దీనికి తోడు బీహెచ్ఈఎల్ బస్టాండ్, శేరిలింగంపల్లి రైల్వే స్టేషన్, పలు ప్రభుత్వ కార్యాలయాలు, కార్పొరేట్ విద్యాసంస్థలు, ఉపాధి మార్గాలు ఇలా అన్నింటికీ కేంద్ర బిందువుగా మారడంతో ఇక్కడ నిత్యం జనాల కిటకిట కొనసాగుతూనే ఉంటుంది. సాయిబాబా మందిరం, ఎంతో ప్రాశస్త్యం గలిగిన తుల్జా భవాని మాత ఆలయం ఈ ప్రాంతానికి అదనపు ఆకర్షణ. ఇక్కడ ప్రశాంతమైన జీవనస్థితిగతులు ఏర్పడడంతో ఎక్కడెక్కడ ప్రాంతాల వారు తారా నగర్ సహా పరిసర ప్రాంతాలలో ఆవాసానికి అధిక



ప్రాధాన్యతనిస్తారు. అయితే మౌలిక సదుపాయాలైన విద్యుత్తు పరిస్థితి సాధారణంగా ఉన్నప్పటికీ ప్రధానంగా పారిశుద్ధ్యం, రక్షిత మంచినీరు విషయంలో తారా నగర్ గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటోంది. 'యేరు దాటే దాకా వడ మల్లన్న... యేరు దాటగానే బోడి మల్లన్న' అన్న చందంగా కొంతమంది గుత్తేదారులు కాంట్రాక్ట్ వర్కులను ప్రారంభించినంత ఉత్సాహంగా పూర్తి చేయడం లేదని తారానగర్ వాసులు చెబుతున్నారు. ఇక్కడ అభివృద్ధి పనుల విషయంలో కొందరు కాంట్రాక్టర్లు అయితే ఇష్టారీతిన వ్యవహరిస్తూ రోడ్లపై ఎక్కడికక్కడ భవన నిర్మాణ వ్యర్థాలు, మురుగు కాల్వల వ్యర్థాలను పడేస్తూ వాటిని పట్టించుకున్న పాపాన పోకపోవడంతో నెలల తరబడి అక్కడే మగ్గుతూ తీవ్ర అసౌకర్యానికి, అనారోగ్యానికి కారణభూతంగా మారుతూ ప్రజలకు అదనపు తలనొప్పులను కలిగిస్తున్నాయనేది కాదనలేని సత్యం. కాంట్రాక్టర్లకు అధికారులు పూర్తిగా కొమ్ము కాస్తున్నారనే వాదనలు సైతం బలంగా వినిపిస్తుండడం, నెలల తరబడి రోడ్లు అధ్వానంగా మారిన ఓవైపు అధికారులు, మరోవైపు ప్రజా ప్రతినిధులు ఉదాసీనంగా వ్యవహరిస్తుండడం స్థానికుల ఆరోపణలకు బలం చేకూరుస్తుంది. అధికారులకు ఎన్ని వినతులు సమర్పించినా... స్థానిక ప్రజాప్రతినిధులకు ఎంత మొరపెట్టుకున్నా అది బూడిదలో పోసిన పన్నీరు గా మారి తారా నగర్ వాసుల ప్రయత్నం ఫలితాన్ని ఇవ్వడం లేదని కాలనీవాసులు వాపోతున్నారు.

### మంజీరా నీటిలో కలుస్తున్న మురుగునీరు..

### ముసురుకుంటున్న రోగాలు


తారా నగర్‌లో సాయిబాబా మందిరం సమీపంలో గత కొన్ని నెలలుగా రోడ్డుపైనే మురుగునీరు, వర్షపు నీరు చేరి ఒకటికి ఒకటి కలిసిపోయి దుర్గంధ పూరితంగా మారడంతోపాటు మురుగు నీరు ఎక్కడికి వెళ్లే అవకాశం లేక చివరకు మంజీరా నీటికి కేటాయించిన మ్యాన్ హెూల్ లోకి ఇంకిపోతు మంచినీటితో మురుగునీరు కలిసిపోయి కలుషిత నీరే నీటి కుళాయిల్లో సరఫరా అవుతుండడంపట్ల పలువురు మహిళలు తీవ్ర ఆందోళనలను వ్యక్తం చేస్తున్నారు. సాయిబాబా మందిరం వద్ద రోడ్డుపై ఎన్నో రోజులుగా నిలిచిపోయిన మరుగునీరు మంజీరా నీటి మాన్ హెూల్ లోకి ఇంకుతున్న తీరు స్పష్టంగా కనిపిస్తుందని, ఇంత దారుణమైన పరిస్థితి ఉన్నప్పటికీ జలమండలి అధికారులు కనీస పర్యవేక్షణ చేపట్టకపోవడం ఎంతవరకు సమంజసం అని పలువురు ప్రశ్నిస్తున్నారు. మానసిక ప్రశాంతత కోసం ఆధ్యాత్మిక చింతనకై సాయిబాబా మందిరానికి వెళ్దామన్నా రోడ్డు పరిస్థితిని తలుచుకుంటూనే గుడికి వెళ్లాలన్న ఆలోచన చచ్చిపోతుందని, ఇదెక్కడి దుర్మార్గమని ప్రజలు దుయ్యబడుతున్నారు. అధికారులకు ఏమాత్రం గురుతర బాధ్యత గుర్తొచ్చినా... ప్రజా ప్రతినిధులకు చిత్తశుద్ధి ఉన్నా... తక్షణమే తారా నగర్ లోని మురుగునీటి సమస్యకు, కలిసిత మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని అందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వారు ముక్తకంఠంతో కోరుతున్నారు.



## అభివృద్ధి పనులు పరిశీలించిన కార్పొరేటర్

**రాజేంద్రనగర్, జూలై 4 (జనం సాక్షి)**

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తున్నామని అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్ అన్నారు. గురువారం అత్తాపూర్ డివిజన్ వాసుదేవా రెడ్డి నగర్ కాలనీ లో దాదాపు రూ. 21 లక్షల వ్యయంతో జరుగుతున్న సిసి రోడ్డు అభివృద్ధి పనులను ఆమె పరిశీలించారు. జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో జరిపించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ రాజు, బస్తీ వాసులు పాల్గొన్నారు.



## జిల్లా పరిషత్‌కి కావలిసిన నిధులను తెస్తాం

**ఝరాసంగం, జూలై 4,(జనం సాక్షి)**

జిల్లా పరిషత్ లకు అధిక నిధుల మంజూరు కోసం కేంద్రంలో కొలువుదిరిన కొత్త ప్రభుత్వంపై పార్లమెంట్లో ఒత్తిడి తీసుకొస్తామని జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ అన్నారు. గురువారం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలోని సమావేశంలో మండల ప్రాదేశిక నియోజకవర్గ సభ్యుల వీడుకోలు సమావేశం ఎంపీడీవో సుధాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, స్థానిక ఎమ్మెల్యే మాణిక్ రావు, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ ఎం శివకుమార్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. గత కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గాంధీ హయాంలో 73, 74 రాజ్యాంగ సవరణలు తీసుకువచ్చి జిల్లా పరిషత్ మండల పరిషత్ గ్రామపంచాయతీలకు నిధులను అత్యధికంగా కేటాయించిందని, ప్రస్తుతం వ్యవస్థతో జిల్లా పరిషత్లకు నిధుల కేటాయింపు కుదించాలని పేర్కొన్నారు. మండలంలోని గ్రామీణ కనెక్టింగ్ రోడ్ల నిధుల మంజూరుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నియోజకవర్గంలో నిమ్జ్ ప్రాజెక్టు తేవడం జరిగిందని ఈ మండలం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతే ఇక్కడి యువకులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. అంతకుముందు మాజీ సిడిసి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్ ఎంపీటీసీలకు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వినీల నరేష్, ఎంపీపీ దేవదాస్, ఎంపీటీసీ సభ్యులు శంకర్ పాటిల్, విజేందర్ రెడ్డి, రజిని ప్రియ,రాజు, సంగీత గుండప్ప, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హనుమంతరావు పాటిల్, తహసిల్దార్ సంజీవరావు, నాయకులు ఉదయ్ శంకర్ పాటిల్, హఫీజ్, అజీజ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవకు విరమణ లేదు..!



## ఎమ్మెల్యే కాలే యాదయ్య

**మొయినబాద్ జూలై 04 (జనం సాక్షి)**

పదవి కే విరమణ కానీ ప్రజల సేవకు కాదని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. గురువారం మొయినాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి సంధ్య ఆధ్వర్యంలో మండల పరిషత్ పాలకవర్గమైన మాజీ ఎంపీపీ నక్షత్రం, మాజీ వైస్ ఎంపీపీ మమతా మాజీ ఎంపీటీసీలు సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈనెల మూడవ తేదీ మాజీ ఎంపీపీ మాజీ ఎంపీటీసీలకు పదవీకాలం ముగియడంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొని ఆయన మాజీ ఎంపీపీ నక్షత్రం, మాజీ వైస్ ఎంపీపీ మమతతో పాటు మాజీ ఎంపీటీసీలకు ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాల పాటు ఎంపీటీసీలుగా మండలంలో ప్రజాప్రతినిధులుగా పనిచేసిన సభ్యులు బుధవారంతో పదవీ విరమణ పొందారని సూచించారు .పదవి విరమణ పొందిన పదవికే విరమణ కానీ ప్రజాసేవలకు కాదని సూచించారు. మళ్లీ ప్రజాప్రతినిధులుగా గెలుపొందాలని ఆయన ఆకాంక్షించారు ఐదు సంవత్సరాల పాటు ప్రజాసేవలో పార్టీలకు అతీతంగా పనిచేసినందుకు వారిని అభినందించారు. ప్రజల సేవా కార్యక్రమాలను చేసేటప్పుడు ప్రజలు మిమ్మల్ని గుర్తిస్తారని ఆయన అన్నారు .అనంతరం మాజీ ఎంపీపీ నక్షత్రం మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం మండల అధికారులు ఎంపీటీసీలు కలిసి సహకరించారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఐదు సంవత్సరాల పాటు గ్రామాల అభివృద్ధి కోసం తన వంతు సాయ శక్తుల కృషి చేయడం జరిగిందన్నారు. ఎలాంటి పొరపాట్లు ఉన్న క్షమించాలని కోరారు. అధికారులు అందుబాటులో ఉంటూ అభివృద్ధికి సహకరించారని తెలిపారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి టి సంజయ్ కుమార్, మాజీ జడ్పిటిసి కాలే శ్రీకాంత్, మాజీ వైస్ ఎంపీపీ మమతా, ఎంపీడీవో సంధ్య, మండల సూపర్డెంట్ సులోచన, ఏపీఎం రవీందర్, మండల కార్యాలయ సిబ్బంది లక్ష్మి, పాండు, శ్రీకాంత్, సరిత, మాజీ ఎంపీటీసీలు మోర శ్రీనివాస్ ,అర్చన యాదయ్య, సుజాత, రాజు, అర్జున్, అంజయ్య, రవీందర్ రెడ్డి, మల్లేష్, రామ్ రెడ్డి, అనసూయ, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు



## ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలని రైల్వే జీఎంకు వినతి

**మల్కాజిగిరి జూలై 4 (జనంసాక్షి)**

నేరెడ్ మెట్ వాజ్ పేయి నగర్ రైల్వే గేటు దగ్గర నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్‌కు బుధవారం మల్కాజిగిరి బిజెపి అసెంబ్లీ కన్వీనర్ డివిన్ వెంకటేష్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు వినతి పత్రాన్ని అందజేసి స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. డబుల్ లైన్ కావడంతో వాజ్ పేయి నగర్, వినాయక నగర్ రైల్వే గేటు ప్రతి ఐదు నిమిషములకు ఒకసారి గేటు పడుతుందని దీంతో కిలోమీటర్ల మేరకు ట్రాఫిక్ జామ్ కావడంతో అత్యవసర చికిత్సల కోసం వెళ్తున్న అంబులెన్స్, ఉద్యోగులు, విద్యార్థులు, సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వెంటనే ఆర్యుబి పనులు మొదలుపెట్టి ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలని కోరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంబాబు,రామకృష్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ స్కూల్‌లతో గురుకులాలు పోటీ పడాలి

## మంత్రి పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్, జూలై 04 (జనంసాక్షి)**

హుస్నాబాద్ నియోజకవర్గంలోని పొతారం గ్రామంలో ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలను రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అకస్మిక పర్యటన చేశారు. పాఠశాలలో పరిసరాలు మొత్తం శుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులతో ఒక్కోక్కరితో ఆత్మీయంగా పలకరిస్తూ మాట్లాడారు .అదే సమయంలో విద్యార్థులకు డిన్నర్ సమయంలో భోజనం చేస్తుండడంతో వారితో కలిసి భోజనం చేశారు.ప్రతి రోజూ అన్నం ,కూరలు ఎలా ఉన్నాయని ,ఉదయం ఏ రోజు ఎలాంటి టిఫిన్ పెడుతున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.. విద్యార్థులతో మంత్రి కుటుంబ సభ్యులకు మొబైల్ వీడియో కాల్‌లో పరిచయం చేశారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గురుకుల పాఠశాలలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. అక్కడే ఉన్న ఉపాధ్యాయులతో సబ్జెక్టుల వారీగా వారు బోధించే అంశాలపై మాట్లాడారు. గురుకులాలు ఇంటర్నేషనల్ స్కూల్ లతో పోటీ పడాలంటే ఉపాధ్యాయులు, సిబ్బంది కూడా ఇంగ్లీష్ లో మాట్లాడాలని సూచించారు అప్పుడే విద్యార్థులు కూడా మాట్లాడడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా మ్యాథ్స్ లో విద్యార్థులు వెనకబడకుండా ప్రత్యేక తరగతుల ద్వారా బేసిక్ నుండే వారికి నేర్పించాలని సూచించారు. ప్రతి రోజూ వారికి ఉండే ఆటల సమయాన్ని ఉపయోగించి వారికి ప్రత్యేకంగా ఆటల్లో శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు.స్కూల్ కి గ్రౌండ్ చిన్నగా ఉన్న అంశాన్ని మంత్రి గారి దృష్టికి తీసుకొచ్చారు. స్కూల్ గ్రౌండ్ కోసం స్థల పరిశీలన చేసి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.అధ్యాపక బృందం విద్యార్థులకు ప్రేమపూర్వకంగా, స్నేహ పూర్వకంగా మెలగాలని ఇప్పటి నుండే లక్ష్యన్ని ఎంచుకొని సాధించేలా వారిలో అలచర్చాలని సూచించారు. స్కూల్‌కి విద్యుత్ సమస్య లేకుండా చూసుకోవాలని ఆవరణలో లైట్స్ ఏర్పాటు చేయాలని ,నాణ్యమైన డ్రింకింగ్ వాటర్ అందించాలని తెలిపారు. ప్రహరీ గోడపై నుండి కుక్కలు వస్తుండడంతో దానికి పెన్సింగ్ వేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# రోడ్డు పనులను పరిశీలించే అర్హత ఎమ్మెల్యేకు లేదు..!

- ఎమ్మెల్యేపై ఆగ్రహం వ్యక్తం చేసిన స్థానికులు, కాంగ్రెస్ నాయకులు
- మాజీ ఎమ్మెల్యే చొరవతో రోడ్డు పనులు ప్రారంభం




**మల్కాజిగిరి, జూలై 4 (జనంసాక్షి)**

మౌలాలి డివిజన్ ఆర్టీసీ కాలనీలో టిఆర్ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి స్థానికుల నుండి ఆగ్రహం ఎదురైంది. కాలనీవాసులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిపై ఘాటుగా విమర్శలు చేశారు. సీసీ రోడ్డు పనులను పరిశీలించే అర్హత ఎమ్మెల్యేకు లేదంటూ మండిపడ్డారు. వివరాల్లోకి వెళితే, మౌలాలి డివిజన్ ఆర్టీసీ కాలనీలో గత మూడు నాలుగు నెలల క్రితం సీసీ రోడ్డు రోడ్డును తవ్వారు కానీ పనులు చేయకుండా నిర్లక్ష్యంగా వదిలివేయడంతో స్థానికులు వాహన దారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సంబంధిత అధికారులను, ఎమ్మెల్యేను పలుమార్లు అడిగినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో రోడ్డు సమస్యను మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు దృష్టికి తీసుకు వెళ్లి తమ గోడును వెల్లడించారు. స్థానికుల ఫిర్యాదు మేరకు స్పందించిన మాజీ ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో పాటు కాంట్రాక్టర్లను ఫోన్లో మాట్లాడి, బిల్లుల విషయంలో కాంట్రాక్టర్లు ఇబ్బందులకు గురికావాల్సిన అవసరం లేదని అవసరమైతే తన సొంత నగదు ఇవ్వడానికి కూడా సిద్ధమేనని హామీ ఇచ్చారు. వెంటనే పనులను చేపట్టి స్థానికుల ఇబ్బందులను తొలగించాలని సంబంధిత అధికారులకు కాంట్రాక్టర్లకు తెలిపారు, వెంటనే పనులు ప్రారంభమయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న ప్రస్తుత బిఆర్ఎస్ మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పనులను పర్యవేక్షించేందుకు అక్కడికి వచ్చారు.వెంటనే ఆగ్రహావేశాలకు లోనైన స్థానికులు, కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని నిలదీశారు.ఈ పనులను పర్యవేక్షించే అర్హత మీకు లేదని రోడ్డు పనులు నిలిచిపోయాయని పలుమార్లు మీ దృష్టికి తీసుకువెళ్లిన మీరు పట్టించుకోలేదని,ఇప్పుడు ఎందుకు వచ్చారు అంటూ గట్టిగా నిలదీశారు. అక్కడ కొంతవరకు ఘర్షణ వాతావరణం కూడా చోటుచేసుకుంది. వెంటనే అక్కడి నుండి ఎమ్మెల్యే వెలుతిరిగి వెళ్ళిపోయాడు.

# సీఎం రిలీఫ్ నిధులకు రాజకీయ గ్రహణం

- అప్పులు పెరిగి ఆందోళనలో దరఖాస్తుదారులు
- పాలకుల పట్టుదలకు లబ్దిదారులు బలి..!




**వనపర్తి, జూలై 04 (జనంసాక్షి):**
గత ప్రభుత్వంపై విసుగు చెందిన ప్రజలు కాంగ్రెస్ ను అధికారంలోకి తెచ్చినా పాలకుల పట్టుదలలకు పలు పథకాల లబ్ధిదారులు బలవుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన దళితబంధు, బీసీలు, మైనార్టీ లకు, కుల వృత్తిదారు లకు ఒక లక్షరూపాయల చొప్పున ఇస్తామన్న పూర్తి సబ్సిడీ పథకాలకు పెట్టిన దరఖాస్తులన్నీ అటకెక్కాయి. సొంత ఇంటి నిర్మాణానికి కూడా రూ.3 లక్షలు ఇస్తామని ప్రకటించడంతో రాష్ట్రంలో లక్షలాది మంది దరఖాస్తు చేసుకున్నారు. వీటి కోసం మీ సేవా కేంద్రాల వద్ద రోజుల తరబడి నిరీక్షించి అప్లికేషన్లను అప్ లోడ్ చేయించారు. కుల ధృవీకరణ పత్రాలు, ఇన్ కం సర్టిఫికెట్లు, నోటరీ సర్టిఫికేషన్ తదితర పత్రాల కోసం ఒక్కో దరఖాస్తుదారుడు వెయ్యి రూపాయలకు పైగా ఖర్చు చేసుకున్నారు. పట్టణ ప్రాంతాలకు వలస వెళ్ళిన వేలాది మంది సొంత గ్రామాలకు వచ్చి తమ ఆదాయాన్ని కోల్పోయారు. అయితే స్థానిక ఎమ్మెల్యేలే లబ్దిదారులను ఎంపిక చేసి మంజూరీ కోసం కలెక్టర్‌లకు పంపాలని, అప్పటి ప్రభుత్వం నిర్దేశించింది. ఎమ్మెల్యేల అలసత్వం ,మండల స్థాయి నాయకుల గ్రూపు తగాదాల వలన సకాలంలో జాబితాలను పంపకపోవడం, అంతలోనే అసెంబ్లీ ఎన్నికల కోడ్ రావడం సామాన్య ప్రజల పాలిటి శాపంగా మారింది.

**పాత సీఎంఆర్ఎఫ్ దరఖాస్తులకు గ్రహణం**
ఆరోగ్యశ్రీ కార్డులను కార్పోరేట్ ఆసుపత్రులు అనుమతించక పోవడంతో గుండె, కిడ్నీ, ఊపిరితిత్తులు, క్యాన్సర్, మెదడు సంబంధిత ప్రాణాంతక వ్యాధుల ఆపరేషన్లు చేయించుకోవడానికి ప్రజలు లక్షలాది రూపాయల అప్పులు చేశారు, రాష్ట్ర ప్రభుత్వం సీఎం రిలీఫ్ నిధులను ఇస్తుందన్న భరోసాతో సంబంధిత ఎమ్మెల్యేలు, మంత్రులకు మెడికల్ బిల్లులను ఇచ్చారు. లక్ష రూపాయలకు పైగా ఉన్న బిల్లులను స్పెషల్ కేసులుగా భావించి పూర్తి మొత్తం డబ్బులను విడుదల చేయాలని సీఎం కు నివేదించారు. మళ్ళీ బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందన్న అప్పటి సీఎం అతినమ్మకంతో పాటు అసెంబ్లీ ఎన్నికల కోడ్ కొంత ముందే ప్రకటించడంతో సీఎంఆర్ఎఫ్ స్పెషల్ కేసుల మంజూరీకి అవరోధం ఏర్పడింది.

**కాంగ్రెస్ ప్రభుత్వంలో పాత సీఎంఆర్ఎఫ్‌కు అడ్డంకులు**
2023 నవంబర్ కంటే ముందు దరఖాస్తు చేసుకున్న సీఎం రిలీఫ్ ఫండు దరఖాస్తులకు కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో అడ్డంకులు ఏర్పడ్డాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ హయాంలో అమలైన పథకాలను పెండింగ్ లో పెట్టాలని తీసుకుంటున్న నిర్ణయాలు సీఎంఆర్ఎఫ్ స్పెషల్ కేసుల పాలిట శాపంగా వెంటాడుతున్నాయి. తెల్లరేషన్ కార్డులు కలిగి, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారే అర్హులైనందున పాలకుల పట్టుదలకు పేదలే బలి అయ్యే పరిస్థితులు దాపురించాయయని దరఖాస్తు దారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# లంచాలకు దూరంగా ఉండాలి

- జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్
- ధరణి దరఖాస్తులు పరిష్కరించటంలో తహాశీల్దార్లు వేగం పెంచాలి

**వనపర్తి బ్యూరో జులై 04 (జనంసాక్షి)**
దరణిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించటంలో తహాశీల్దార్లు వేగం పెంచాలని రోజుకు కనీసం 15 దరఖాస్తులు పరిష్కరించి దస్త్రాలు తనకు పంపించాలని ఆదేశించారు. గురువారం ఉదయం వనపర్తి కలెక్టర్‌గా అదనపు బాధ్యతలు స్వీకరించిన అనంతరం కాన్ఫరెన్స్ హాల్లో తహాశీల్దార్లు, ఆర్డీఓతో ధరణి దరఖాస్తుల పరిష్కారంపై వెబ్ ఎక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది లంచాలు తీసుకోవడం వంటి దుశ్చర్యలకు పాల్పడవద్దని ఇలాంటివి తన దృష్టికి వస్తె కఠినంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రాష్ట్రంలో అధికారులు వరుసగా ఏడిబి. దాడుల్లో పట్టుబడటంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వనపర్తి జిల్లాలో ఏ ఒక్క అధికారి



లంచం తీసుకోవడం లేదా ప్రజలను ఇబ్బంది పెట్టడం వంటి దుశ్చర్యలకు పాల్పడవద్దని హెచ్చరించారు. దానివల్ల లంచం తీసుకునే ఉద్యోగి జైలు కు వెళ్ళడమే కాకుండా వారి కుటుంబం వీధిన పడుతుందన్నారు. ధరణి దరఖాస్తులు పరిష్కరించటంలో వేగం పెంచాలని పెండింగ్ మ్యూటేశన్, సక్షేశన్, పాస్ బుక్‌లో కరెక్షన్, కోర్టు కేసు సమాచారం వంటి దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, ఆర్డీఓ పద్మావతి, తహాశీల్దార్లు వెబ్ ఎక్స్ మీటింగ్‌లో పాల్గొన్నారు.

# ప్రతి ఫిర్యాదుదారునికి రసీదు ఇవ్వాలి



జిల్లా ఎస్పి యోగేష్ గౌతమ్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి పిర్యాదు దారుని పట్ల మర్యాదగా మాట్లాడాలని వారిపై సానుభూతి చూపుతూ పోలీస్ స్టేషన్లో న్యాయం జరిగుతుందనే నమ్మకం కలిగించే విధంగా రిసెప్షన్ వర్టికల్ అధికారులు ప్రవర్తించాలని, బాధితుల నుండి వచ్చిన ప్రతి పిర్యాదుని ఆన్లైన్ లో ఎంట్రీ చేసి బాధితులకు రసీదు తప్పకుండా ఇవ్వాలని, ఫిర్యాదులను ఎట్టి పరిస్థితులలో పెండింగ్‌లో ఉంచకూడదని రిసెప్షన్ అధికారులకు జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ సూచించారు. గురువారం ఉదయం అన్ని పోలీస్ స్టేషన్‌లలో రిసెప్షన్ విధులు నిర్వహిస్తున్న పోలీసులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పాల్గొని వారితో మాట్లాడారు. ప్రతి పోలీస్ స్టేషన్‌లో రోజు వారిగా ఎన్నెన్ని ఫిర్యాదులు వస్తాయి, వాటిని ఎలా స్వీకరిస్తారు. ఎంట్రీ చేయడం, రిసిప్ట్ ఇవ్వడం వారితో ఎలా మాట్లాడుతున్నారు. ఎలాంటి ఫిర్యాదులు ఎక్కువగా వస్తాయి తదితర అంశాలను రిసెప్షన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయా పోలీస్ స్టేషన్‌ల రిసె ప్షన్ అధికారులతో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..పోలీస్ స్టేషన్‌కు వివిధ రకాల అభ్యర్థనలు సహాయం కోసం వచ్చే ప్రతి ఒక్కరిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించి తగు సేవలు అందించడంలో రిసెప్షన్ అధికారి పాత్ర కీలకమైనదని ప్రతి పిర్యాదుకు జవాబుదారీగా ఉంటూ వచ్చిన ఫిర్యాదులనుపై అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఫిర్యాదులను ఎస్‌హెచ్‌వో లేదా ఇంచార్జి అధికారులతో కలిపించి తీసుకున్న చర్యల వివరాలను ఎప్పటికప్పుడు సీసీ టిఎన్ఎస్ పిటిషన్ మేనేజ్మెంట్ అప్లికేషన్‌లో నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసి బిఆర్ ఎస్సై సునీత, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్‌ల రిసెప్షన్ అధికారులు, ఐటీ కోర్ టీమ్ శ్రీనివాసులు, శ్రీజ పాల్గొన్నారు.

# పిల్లలపై దృష్టి పెట్టాలి

**కలెక్టర్ మను చౌదరి**

**సిద్దిపేట జూలై 04 (జనం సాక్షి)**
కలెక్టరేట్లో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రౌత్ మేళ కార్యక్రమంపై మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, పంచాయతీ, గ్రామీణ అభివృద్ధి, వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెలలో 0 నుండి 5 ఏళ్లలోపు పిల్లలందరికీ బరువు ఎత్తు కొలిచే మేళాను సంబంధిత శాఖల సమన్వయంతో గ్రామ పంచాయతీకి ఒకటి చొప్పున నిర్వహించిన పిల్లల బరువు, ఎత్తును సక్రమంగా నమోదు చేయాలని అన్నారు. గ్రామ పంచాయతీ తరపున పంచాయతీ కార్యదర్శులు



గ్రౌత్ మేళాపై గ్రామాలలో ప్రచారం నిర్వహించాలని, ఏఎన్ఎమ్‌లు, ఆశ వర్కర్లు, మహిళా సంఘాలు అవసరమైన సహకారం అందించాలన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు గ్రౌత్ మేళాను సందర్శించి మానిటర్ చేయాలని అన్నారు. అదేవిధంగా అంగన్వాడి కేంద్రాలలో సప్లమెంటరీ ఫీడింగ్ ప్రోగ్రాం ప్రకారం చిన్నారులకు బాలామృతం, గుడ్లు, పాలు తదితరాలు సరిగా అందేలా చూడాలని అదేవిధంగా ఇండ్లలో కూడా సరిగా తింటున్నది లేనిది పరిశీలించాలన్నారు. ప్రతినెల చిన్నారుల హెల్త్ మెజర్మెంట్ తీసుకున్నప్పుడు వైద్య శాఖ సిబ్బంది గుర్తించిన చిన్నారులను సిద్దిపేటలోని గవర్నమెంట్ జనరల్ ఆస్పత్రిలో గల న్యూట్రిషన్ రిహాబిలిటేషన్ సెంటర్కు పంపించాలన్నారు. మరుగు దొడ్లు, విద్యుత్ సరఫరా, త్రాగునీరు సౌకర్యం లేని ప్రభుత్వ భవనాలు కలిగిన అంగన్వాడి కేంద్రాల్లో వాటి ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలన్నారు. వివిధ నిర్మాణ దశలలో ఉన్న అంగన్వాడి కేంద్రాల భవనాల నిర్మాణం పూర్తయ్యేందుకు కావలసిన అదనపు నిధుల కోసం ప్రతిపాదనలు పంపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి శారద, డిపిఓ దేవకిదేవి, డిఆర్డిఓ జయదేవ్ ఆర్యా, డిఎం అండ్ హెచ్ ఓ శ్రీనివాస్, మెప్మా పీడీ హనుమంత్ రెడ్డి, ఇఇ పంచాయతీ రాజ్, సిడిపిఓలు అంగన్వాడి సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలే మానవాళికి జీవనాధారం

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
మొక్కలే మానవాళికి జీవనాధారమని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ యంవిఎస్ డిగ్రీ కళాశాల ఆవరణలో, మహబూబ్ నగర్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, కమీషనర్ మహేశ్వర్ రెడ్డి, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్ మరియు యంవిఎస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మావతితో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమవంతుగా కనీసం పది మొక్కలు నాటించాలని, అలాగే డిగ్రీ చదువుతున్న 3 వేల మంది విద్యార్థులు వన మహోత్సవం కార్యక్రమం గురించి విరివిరిగా ప్రచారం నిర్వహించాలని, అలాగే వారి తల్లి పేరుతో ఒక చెట్టు పెంచి వాటి సంరక్షణ కోసం కృషి చేయాలని ఆయన కోరారు. విద్యార్థులు పెంచే చెట్లు కోసం మున్సిపల్ చైర్మన్ మరియు కమీషనర్‌ల ఆధ్వర్యంలో అవసరమైన మేరకు నిధులు ఏర్పాట్లు, పర్యవేక్షిస్తారని ఆయన చెప్పారు. యంవియస్



డిగ్రీ కళాశాలను ప్రతిష్టాత్మకంగా రూపొందించేందుకు కృషి చేస్తున్నామని, ప్రధాన మంత్రి ఉషా స్కీం కింద 10 కోట్ల రూపాయల నిధులు ఉన్నాయని, ఇక్కడ బాలికల హాస్టల్ కోసం త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఇంటిగ్రేటెడ్ భవనంగా మూడు అంతస్తులలో నిర్మించేందుకు 25 కోట్ల రూపాయలు అవసరం ఉన్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాణి, అంజద్, లక్ష్మణ్ నాయక్, తిరుమల వెంకటేష్, అర్షద్, యంవియస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మావతి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, పార్టీ నాయకుడు కిషన్ నాయక్, అధ్యాపకులు, విద్యార్థులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మన్ననలు పొందిన జెడ్పీటిసి, ఎంపీపీలు



- పదవీ కాలం పూర్తైనా ప్రజల గుండెల్లో ఉంటారు
- ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
ప్రజా ప్రతినిధిగా ప్రజల మన్ననలు అందుకున్న జెడ్పీటిసి, ఎంపీపీలు పదవి కాలం పూర్తయిన ప్రజల గుండెల్లో ఉంటారని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో జడ్పీ చైర్మన్ వనజ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాయాంకు మిత్తల్‌తో కలిసి సమావేశం నిర్వహించగా మొదటగా వ్యవసాయ శాఖ వారు వారి ప్రగతిని వినిపించారు. అలాగే విద్యుత్ విద్య వైద్య ఆరోగ్య శాఖ వారి ప్రగతిని సభకు వినిపించారు. ఊట్కూరులో డాక్టర్ లేదని జెడ్పిటిసి అశోక్ గౌడ్ తెలిపారు. నర్వ మండలానికి అంబులెన్స్ కావాలని నర్వ మండల జడ్పిటిసి జ్యోతి అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈరోజు పదవీకాలం పూర్తి చేసుకున్న జడ్పిటిసిలు, ఎంపీపీలు వదిలి వెళ్ళడం బాధాకరంగా ఉందన్నారు. మీరు లేకపోయినా రాబోయే రోజుల్లో మంచి అవకాశాలు వస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. జిల్లాలో నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో ప్రతి ఎకరాకి సాగునీరు అందించేందుకు కృషి చేస్తామన్నారు. మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం రాబోయే రోజుల్లో పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తున్నారని తెలిపారు. ఏ సమస్య ఉన్న సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఊట్కూరులో కెనాల్ రిజర్వాయర్ స్టోరేజ్ కావాలని జెడ్పిటిసి కోరారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ ,జెడ్పిటిసి ఎంపీటీసీలు మాట్లాడుతూ తమకు ఐదు సంవత్సరాలు పాటు సహకరించిన అధికారులకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జడ్పీ చైర్ పర్సన్ వనజను అదనపు కలెక్టర్ మాయాంకు మిత్తల్, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఘనంగా సన్మానించారు. అనంతరం జడ్పిటిసి, ఎంపీపీ, ఎంపీటీసీలు అదనపు కలెక్టర్‌ను, ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్పర్సన్ గౌని సురేఖ, నర్వ జడ్పిటిసి జ్యోతి, మగనూర్ జెడ్పిటిసి వెంకటయ్య, ఉట్కూరు జెడ్పిటిసి అశోక్ గౌడ్, నారాయణపేట జెడ్పిటిసి అంజలి, మద్దూర్ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, కొస్గి జడ్పిటిసి ప్రకాష్ రెడ్డి, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు యంఏ వహీద్ మరియు తాజుద్దీన్, ఇంచార్జి జెడ్పి సీఈవో రాజేశ్వరి, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.



## సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ జూనియర్ అసిస్టెంట్‌ను సస్పెండ్ చేయాలి

**వనపర్తి, జూలై 04 (జనంసాక్షి):**
వనపర్తి సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న వసుంధరా దేవి మద్యం తాగి తమపై దుర్భాషలాడుతున్నదని, ఆమెను వెంటనే సస్పెండ్ చేయాలని కోరుతూ దస్తావేజుల లేఖరుల సంఘం నాయకులు గురువారం జిల్లా రిజిస్ట్రార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఆఫీసు వేళల్లో మద్యం తాగి గుట్కా పాన్ సేవించి దస్తావేజు లేఖరులమైన తమను దుర్భాషలాడిందని, కార్యాలయానికి సంబంధం లేని వ్యక్తులను కూర్చోబెట్టుకొని వారి చేత తిట్టించిందని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. బాధ్యతారహితంగా వ్యవహరించిన జూనియర్ అసిస్టెంట్‌ను సస్పెండ్ చేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం రాష్ట్ర జిల్లా నాయకులు శేక్ జహంగీర్, బండారు కుమారస్వామి, కాటమోని కృష్ణగౌడ్, రమేశ్, శ్రీనివాస మూర్తి కళ్యాణ్ జయరాములు పాల్గొన్నారు.

# మోడీ, బాబు తెలంగాణ మండలాలను లాక్కున్నరు

## రేపు ప్రజాభవన్‌లో తెలంగాణ ద్రోహుల సమావేశం

- మళ్ళీ సకల జనులు ఏకమయ్యే రోజు వస్తది
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి, జూలై 04 (జనంసాక్షి):**
రేపు (శనివారం) రాష్ట్ర ప్రభుత్వ అధికార నివాసమైన ప్రజా భవన్‌లో తెలంగాణ ద్రోహుల సమావేశం జరుగుతుండడం దురదృష్టకరమని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు. గురువారం ఆయన నివాస గృహంలో పదవీ విరమణ చేస్తున్న జెడ్పీటీసీలు, ఎంపీపీలు, జెడ్పీ కోఆప్టెడ్ మెంబర్లు, ఎంపీటీసీలు, మండల కోఆప్టెడ్ మెంబర్లను మంత్రి సన్మానించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి పలు కీలక అంశాలను ప్రస్తావించారు. తెలంగాణకు చెందిన బస్ భవన్ తదితర భవనాలతో పాటు కేటాయింపుల కంటే అధికంగా నదీ జలాలను తీసుకోవాలని కుట్రలు చేస్తున్న చంద్రబాబు నాయుడుతో చర్చలు జరపడం దేనికి సంకేతమో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. తాను అడిగిన వెంటనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణకు చెందిన 7 మండలాలను ఆంధ్రాలో




కలిపారని చంద్రబాబు చెప్పాడని అలాంటి వ్యక్తితో అధికారికంగా ఎలా సమావేశం అవుతారని ఈ దుర్మార్గపు కుతంత్రాలను చూసి అమరుల ఆత్మలు ఘోషిస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలోనే సకల జనులు ఏకమయ్యే రోజు వస్తదని గిరిగీసి కొట్లాడే పరిస్థితులు తప్పవని హెచ్చరించారు. తెలంగాణ ద్రోహి చంద్రబాబు మళ్ళీ మన రాష్ట్రంలో కల్పించుకుంటున్నాడని ద్రోహుల పట్ల అప్రమత్తంగా వుండాలని పిలుపునిచ్చారు.

**కేసీఆర్ స్ఫూర్తితో నాయకులుగా ఎదగాలి**
పదవి ఉన్నా లేకున్నా నిత్యం ప్రజలలో వుండాలని,కేసీఆర్ స్ఫూర్తితో నాయకులుగా ఎదగాలని నిరంజన్ రెడ్డి హితవు పలికారు. స్వార్థపరులు పార్టీ మారడంతో చెత్తంతా కొట్టుకుపోయిందని నిఖార్సయిన నాయకులు కార్యకర్తలతో పూర్వ వైభవం తీసుకొద్దామని పిలుపునిచ్చారు .ప్రజా ప్రతినిధులుగా అవకాశం రావడం గొప్ప అవకాశమని గత ఐదేళ్ళ కాలంలో అభివృద్ధికి పాటుపడడం అభినందనీయం అన్నారు గత పార్లమెంటు ఎన్నికలు జాతీయ పార్టీలకు సంబంధించినవిగా ప్రజలు భావించి నాలుగైదు రాష్ట్రాల్లో ఓటర్లు ప్రాంతీయ పార్టీలను ఆదరించలేదన్నారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సమష్టి నిర్ణయాలతో మెజారిటీ దిశగా విజయం సాధించడానికి కృషి చేద్దామని అన్నారు. సన్మాన గ్రహీతలలో జెడ్పీటీసీలు రఘుపతి రెడ్డి, సామ్యా నాయక్, పద్మా వెంకటేష్, లక్ష్మీ చంద్రశేఖర్ నాయక్, జెడ్పీ కోఆప్షన్ మెంబర్లు మునీరుద్దీన్, ఉస్మాన్‌తో పాటు ఎంపిటీసీలు, మండల కోఆప్షన్ మెంబర్లు ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మెన్ బి లక్ష్మయ్య మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ రమేశ్ గౌడ్, జిల్లా మీడియా కన్వీనర్ నాయకులు పరంజ్యోతి గౌడ నాయక్ జాత్రునాయక్, మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్, మండల పార్టీ అధ్యక్షులు రాళ్ళ కృష్ణయ్య, వేణు, వెంకటస్వామి, తిరుపతయ్య, చిట్యాల రాము పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాలకు స్ఫూర్తి ప్రదాత దొడ్డి కొమురయ్య



## రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్, జులై 04(జనంసాక్షి)**
హుస్నాబాద్ మండలంలోని ఆరెపల్లిలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి కార్యక్రమంలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి మంత్రి పొన్నం ప్రభాకర్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కణిక దొడ్డి కొమురయ్య అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు జరుపుతుందనీ చెప్పారు. హైదరాబాద్‌తో పాటు అన్ని జిల్లాల్లో ఆయన వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దొడ్డి కొమురయ్య చాటినీ ఎదురొడ్డి నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా భూస్వామ్యులకు వ్యతిరేకంగా పోరాటం చేసిన అమరుడు, వీరుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాలకు స్ఫూర్తి ప్రదాత..పోరాటం ద్వారా చరిత్రలో నిలిచిపోతం.. పోరాటం చేయకుండా చరిత్రతో కలిసి నడిస్తే మిగిలేది ఏమి ఉండదు అని అన్నారు. అనేక సమస్యలకు పోరాడి చరిత్రలో నిలిచిన విధంగా స్ఫూర్తినిచ్చిన దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. యువత వారి దొడ్డి కొమురయ్య చైతన్య స్ఫూర్తి తెచ్చుకొని, అకంటితమైన ధైర్య సాహసాలను పనికి పుచ్చుకొని బడుగు బలహీన వర్గాల ఆశయ సాధన కోసం పోరాడాలనీ వారి జీవిత చరిత్రను ఆచరించాలని కోరారు.

## స్వయంభూ రాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి

హుస్నాబాద్ మండలం పొట్లపల్లి స్వయంభూ రాజేశ్వర స్వామి 18వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక పూజలు చేసి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయం ఆవరణలో మొక్కలు నాటారు. అంతకుముందు మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఆలయ నిర్వాహకులు పూర్ణకుంభంతో స్వాగతం అలికారు. ఆలయ నిర్వాహకులు మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఘనంగా సన్మానించి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత..!

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్**

**సంగారెడ్డి ప్రతినిధి, జూలై 4 (జనం సాక్షి)**
పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత అందరిపై ఉందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదెల్లి రవీందర్ పేర్కొన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి అధ్వర్యంలో శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్బంగా వారం రోజుల పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బీజేపీ జిల్లా అధ్యక్షురాలు పిలుపు మేరకు బీరంగూడ శంబుణికుంట చెరువు పరిసర ప్రాంతాల్లో క్లీన్ అండ్ గ్రీన్కార్యక్రమం నిర్వహించారు. భాగంగా చెత్త తొలిగించి పరిసరాలు శుభ్రం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఎలాంటి రోగాలు రావని ప్రతి ఒక్కరు తమ తమ ఇంటి చుట్టుపక్కల శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర నాయకులు ఏడ్ల రమేష్, ఆగరెడ్డి, రాజాశేఖర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గుప్త, మండల అధ్యక్షులు



మహిళా మోర్చా నాయకులు పాల్గొన్నారు.

## 1420 లీటర్ల డీజిల్ స్వాధీనం

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
ఉట్కూర్ మండలం నాగిరెడ్డిపల్లి గ్రామంలో నమ్మదగిన సమాచారంతో టాస్కోర్స్ పోలీసు అధికారులు గ్రామంలోని విశ్వనాథ మరియు వెంకట్ రెడ్డి ఇంట్లో తనిఖీ నిర్వహించగా అక్రమంగా 9 డిజిల్ డ్రమ్ములను పోలీసులు స్వాధీన పరుచుకునరు. అనంతరం ఎన్ఫోర్స్మెంట్ అధికారి కాళప్ప పంచనామ నిర్వహించారు. 9 డిజిల్ డ్రమ్ములను కొలతలు నిర్వహించగా 1420 లీటర్లుగా నిర్ధారించడం జరిగిందన్నారు. అనంతరం ఉట్కూరు మండల కేంద్రంలోని ఇండియన్ పెట్రోల్ బంక్‌లో 9 డిజిల్ డ్రమ్ములను భద్రపరచడం జరిగిందని ఎన్ఫోస్మెంట్ అధికారి కాళప్ప తెలిపారు.



జనంసాక్షి
www.janamsakshi.org





# పుడమికి ప్రాణాంతకంగా ప్లాస్టిక్

- అంచనాలను మించుతూ ప్లాస్టిక్ వినియోగం....
- అంచెలంచెలుగా పర్యావరణ ఆరోగ్య భంగం

మిత్రమా.... ఒక్కసారి మీరు చేస్తున్న పని వీడి మీ చుట్టూ ఉన్న వస్తువులను గమనించండి.... కచ్చితంగా కనీసం 20 రకాల ప్లాస్టిక్ పదార్థాలు అయినా సీసాలు పెన్నులు, వాటర్ బాటిల్ లంచ్ బాక్స్ చివరకు మీ చేతిలో ఉన్న మీ ఫోన్ కవర్ కూడా...... ఉన్నాయి కదా...... ఇలా చెప్పుతూ పోతే ఇది ఓ అంతులేని జాబితా అవుతుంది కదండీ. మనం నిత్యజీవితంలో మన పనులు సులువైన సౌకర్యవంతమైన రీతిలో జ రగాలని సులువైన సౌకర్యవంతమైన ప్లాస్టిక్లను కాదేదీ కవితకనర్హంలిఅన్నట్లుగా అన్ని పనులకు దీన్ని ఉపయోగించడం వల్ల ప్లాస్టిక్ సర్వైవ్యాప్తి చెందింది దీనివల్ల లిఉపయోగం కూసింత అనర్థం కొండంత మానవ ఆరోగ్యం పై ప్లాస్టిక్ కాలుష్య ప్రభావాలు ఎక్కువ మొత్తంలో ప్రజలందరికీ తెలియదు .

మన ఆరోగ్యం మరియు పర్యావరణం పై రోజురోజుకు దీని ప్రతికూల ప్రభావాలు గురించి ఓ క్షణం ఆలోచించండి.....

చంద్రముఖి సినిమాలో చెప్పినట్లు గౌరీ క్షణక్షణానికి మారుతూ పూర్తిగా చంద్రముఖిల మారిపోయింది అన్న చందంగా మన సమాజం కూడా కాస్త కాస్త ప్లాస్టిక్ వాడకాన్ని మొదలెట్టి పూర్తిగా మన చుట్టూ వాతావరణన్ని ప్లాస్టిక్ మయం చేసేసాం ఇందులో ఎలాంటి సందేహం లేదు కదా మిత్రమా...

కానీ మన ఆరోగ్యాన్ని ఈ ప్లాస్టిక్ ఎలా ప్రభావితం తెలుసుకుంటే ఆశ్చర్యపోతాం. సాధారణంగా ప్లాస్టిక్ తయారీలో ప్లాస్టిక్ లక్షణాలు మెరుగుపరచడానికి టాక్స్ సంకలనాలు తరచుగా వాడుతారు ఈ సంకలనాన్ని రసాయన బంధంతో బంధించబడును అందువలన వాతావరణ పరిస్థితులకు గురైనప్పుడు అవి తేలికగా పర్యావరణంలోనికి విడుదలవుతాయి మీ పదార్థాలు చర్మం గాలి ఆహారం ద్వారా మనలోకి సంగ్రహించబడతాయి కాబట్టి ఏ సంకన సంకలనాలు ప్లాస్టిక్తో బంధించబడతాయో వాటిపై అవగాహన పెంచికొని అవి ప్లాస్టిక్ పరిశ్రమల ఉపయోగించడం వల్ల వీటి దుష్ప్రభావం మానవ మరియు ఇతర జీవజాతులపై కాస్తైనా తగవచ్చు.







ఆహారపానియాల్లో బిపిఎల్ పివిసి తయారీలో ప్లాస్టిసైజర్లు ఫైర్ సేఫ్టీ ప్రయోజనాల్లో ఫ్లేమ్ రిటైర్డెంట్లు మొదలైనవి పర్యావరణ మరియు ప్రజలకు అత్యంత ప్రమాదకరమైన పదార్థాలుగా ఐక్యరాజ్యసమితి గుర్తించి నిషేధించింది.

ప్లాస్టిక్ దుష్ప్రభావాలు

జల వనరుల్లో విసిరిన ప్లాస్టిక్ యుద్ధాలు డ్రైనేజీల్లో చేరిన పాలిథిన్ వ్యర్థాలు ఫోటో డిగ్ర డిజేషన్ ప్రాసెస్ ద్వారా నీటిని కలుషితం చేసి వాటిని తీసుకున్న ప్లాస్టిక్ వ్యర్థాలు ఆహారం గొలుసు ద్వారా అనేక జాతులలో విస్తరిస్తున్నాయి. దాదాపుగా 114 సముద్ర జాతుల్లో మైక్రో ప్లాస్టిక్లను శాస్త్రవేత్తలు గుర్తించారు పిల్లలు ఉపయోగించే పలకల్లో సైతం మీ రసాయనాలు ఉండటం గమనార్హం ఇది ఎండోక్రయిండ్ డిస్టప్టర్స్ గా పరిగణించబడతాయి పిల్లల మెదడును అభివృద్ధిని కొంటుపరుస్తాయి ప్రజలు చేపల నుండి చాలా తక్కువ మొత్తంలో మైక్రో ప్లాస్టిక్లను తీసుకున్నప్పటికిని రోజులు గడిచే కొద్దీ మనం కలుషిత సముద్ర ఆహారాన్ని తినటం మూలంగా మన ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది .

ఇక ప్యాకేజ్డ్ ఫుడ్ విషయానికి వచ్చినట్లయితే పుట్టిన పిల్లలకు పాలు పట్టించే పాలు పాల డబ్బా నుంచి మొదలు పెడితే కిచెన్ వేర్ పానీయాల లోపల పూతలు అన్నీ కూడా ప్లాస్టిక్ రసాయనమైన బిపిఎల్ లను కలిగి ఉంటాయి. వీటిని వేడి చేయటం ద్వారా అధిక ఉ ష్ణోగ్రత వద్ద బీపీఏలు కాలేయంలో జీవక్రియ మూలంగా బిస్మినాల్ ఎస్ ను తయారు చేసి యూరిన్ ద్వారా బయటికి పంపిస్తాయి. ఈ బిపిఎల్ మన అంత స్రావ వ్యవస్థను జరిపే జీవక్రియ గుండె వేగం జీర్ణక్రియ సంతాన ఉత్పత్తి వంటి పనులకు ఆటంకం కలిగిస్తాయి.

దాహం వేసి నీటిని తాగుదామంటే ఆ వాటర్ బాటిల్స్ అయితే 90% మైక్రో ప్లాస్టిక్ ఉనికిని కలిగి ఉన్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ 2018 లో దిగ్భ్రాంతికరం విషయాన్ని ప్రచురించింది 20059 రకాల బాటిల్స్ లో 17 బాటిల్స్ మాత్రమే ప్లాస్టిక్ లేనటువంటివి. అందుకే మంచి నీళ్ళని గాజు సీసాలలో నుంచి తాగుదాం

హాలో మేడం / సర్...ఒకసారి ఈ మాట చదవండి.....

మన బట్టల ద్వారా మనం ప్లాస్టిక్ ని పీల్చుకుంటున్నాం అవును... మీరు సరిగ్గానే చదివారు. గ్లోబల్ అప్పారాల్ సైబర్ కన్సా ష్షన్ ప్రచురించిన పరిశోధనలో ప్రపంచ వ్యాప్తంగా వినియోగం లో నైలాన్ పాలిస్టర్ వంటి సింథటిక్ ఫైబర్ పెట్రోల్ నుంచి సంగ్రహించబడతాయి అవును మనం మన కార్లని రన్ చేయడం కోసం దాని పొట్ట నింపే ఇంధనం మరియు మనం వేసుకొని సింథటిక్ కలర్ ఫుల్ బట్టలు రెండింటిలో మైక్రోసాఫ్ట్ కలిగి ఉంటాయి. మన దుస్తుల నుండి గాలిలో నిరంతరం ఈ ప్లాస్టిక్ విడుదలై గాలిని కాలుష్యం చేయగా ఆ కలుషిత గాలినే మనం అనునిత్యం పీల్చుకుంటున్నాం ఈ సింథటిక్ ఫైబర్ తయారీలో దశలలో హానికర రసాయనాలు మిళితమవుతాయి. పాలిస్టర్ అత్యంత చెత్త ఫ్యాబ్రిక్ గా మొదటి స్థానంలో నిలుస్తుంది మనలో అతిపెద్ద మరియు అన్నింటిని పారగామ్యంగా స్వాగతించే అవయవం మన చర్మం వాతావరణం నుంచి సులువుగా 60% పదార్థాలను గ్రహించగలుగుతుంది ఈ సింథటిక్ మన చర్మ శ్వాసనం వాసనలను బంధించి బ్యాక్టీరియా పెరగడానికి దోహదం చేస్తాయి మనం మన బట్టలను శుభ్రపరచుకోవడానికి వాడే వాషింగ్ మిషన్ నుంచి రిలీజ్ అయ్యేటటువంటి వ్యర్థాలు మరియు జాడించి పారబోసినటువంటి ఆ రసాయన నీళ్లు అన్ని పర్యావరణం లోకి చేరి కాలుష్య హేతువులవుతున్నాయి.

చివరకు మన అంతిమయాత్రకు ఉపయోగించే దహన యంత్రాలలో సైతం డయాక్సిన్ అనే రసాయనాన్ని భారీ మొత్తంలో వాతావరణంలో విడుదల చేయనప్పటికిని దానిని కలిగిన విషపూరిత బూడిదలను డంపు చేయటం ద్వారా తిరిగి పర్యావరణ కాలుష్యం లోనవుతుంది. ప్లాస్టిక్ ని కాల్చడం ద్వారా క్యాన్సర్ కారకాలైన హానికర వాయువులు విడుదలవుతాయి.

ప్లాస్టిక్ సముద్రంలో చేరి అనేక జీవజాతుల ఊపిరితిస్తున్నాయి సముద్ర పక్షులు తాబేలు చేపలు పాములు నత్తలు, పీతలు వంటి జాతులు ప్లాస్టిక్ సంచల్లో దూరి, ఉక్కిరిబిక్కిరి వాటి మరణానికి మనం పరోక్షంగా కారణభూతం అవుతున్న ప్లాస్టిక్ సంకలనాలు ప్రజలను మరియు పర్యావరణాన్ని కి హానికరం మరియు ప్లాస్టిక్ మానవా ఆరోగ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో అనే విషయంపై ఇంకా పరిశోధనలు జరగాలి వీటి వినియోగం కాలుష్య స్థాయిని పెంచడం సహేతుకం కాదు అందువల్ల మనం సింగిల్ యూస్ ప్లాస్టిక్ లపై ఆధారపడటం మాని ప్రత్యామ్నాయ పదార్థాలను వెతకడం మరియు వాటి వినియోగం ప్రపంచ ఆరోగ్యకరమైన సమాజానికి చాలా ముఖ్యం. ఈ ప్లాస్టిక్ ను పర్యావరణ నుండి తీసివేయడానికి మనం 4 = అనే రెడ్యూస్,రీ యూస్,రీసైకిల్, రికవర్ పద్ధతులను వాడటం ఎంతైనా అవసరం ఉంది.

ప్లాస్టిక్ బదులుగా మనం చేయాల్సినటువంటి కొన్ని చిన్న చిన్న పద్ధతులను గురించి తెలుసుకుందాం. మీరు కూరగాయలు, ఇంటి సామాను తేవడానికి షాప్ కి వెళ్లాల్సి వచ్చినప్పుడు మీ ఇంటి వద్ద నుంచే క్లాత్ సంచీలు తీసుకువెళ్లండి మర్చిపోతామనుకుంటే ముందుగానే మీ సైకిల్ బైక్ లేక కార్లలో ముందుగానే ఈ సంచులను భద్రపరచుకోండి. వంద సంవత్సరాలు జీవిత కాలం కలిగిన రోజు వాడే కాఫీ ,టీ కప్పులలో తాగకుండా సిరామిక్ పింగాణి గాజు సీసాలలో తాగటం మంచిది. సూపర్ మార్కెట్లలో ప్యాక్ చేయబడిన కూరగాయలు పండ్లు బదులుగా రైతు బజార్లో తాజా పండ్లు కూరగాయలు మీ సొంత సంచుల్లో తెచ్చుకుని రైతులకి చేయూతనివ్వండి ఇంటిని శుభ్రపరచుకోవడానికి క్లీనర్స్ బదులుగా బేకింగ్ సోడా వెనిగర్ వేప నూనె ఉప్పు వంటి వాటిని ఉపయోగించండి .

పునర్వినియోగ కాగితపు కంటైనర్లలో తాజా గుడ్లను కొనుగోలు చేయండి . ప్యాకేజ్డ్ ఫుడ్ అయినా చపాతీలు పూరీలు ఇడ్లీ పిండి దోస పిండి వంటి వాటికి స్వస్తి చెప్పండి . తృణధాన్యాలను సొంత సంచుల్లో తెచ్చుకోండి. జిప్ లాక్ ప్లాస్టిక్ కవర్ల బదులు అల్యూమినియం మరియు మైనపు కాగితాలలో మీ ఆహార పదార్థాలను పాడుకాకుండా దాచుకోండి . చిన్నపిల్లలకు గాజుతో చేసిన బేబీ బాటిల్స్ ను వాడండి. డియోడ్రెంట్ బదులు గాజు సీసాలో ఉండే పెర్ఫ్యూమ్స్ వాడండి. అంట్లు తోమటానికి ప్లాస్టిక్ ద్రవాల బదులు డిటర్జెంట్ సోప్ వాడండి. అందమైన ఆకృతుల్లో ఉన్నాయి కదా అని ప్లాస్టిక్ లంచ్ బాక్స్ లను పిల్లలకి లంచ్ ను పెట్టకుండా స్టీల్ బాక్స్లో తీసుకువెళ్లండి.



మీ ఆరోగ్యం.... మీ చేతుల్లో ఆలోచించండి...
మీ మన సమాజ హితానికై
ప్లాస్టిక్ వినియోగం తగ్గిద్దాం..... మన ఆరోగ్య సంపదన పెంచుకుందాం..



**డాక్టర్..ఎన్ సి హెచ్ కృష్ణజ్యోతి**

# అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

**-కమిషనర్ ఆమ్రపాలి**



**హైదరాబాద్ సిటీ, జూలై 04(జనంసాక్షి):** జోనల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు ప్రతి రోజు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట జోనల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం సాయంత్రం తన ఛాంబర్ లో జోనల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... జోనల్ కమిషనర్ లతో పాటు డిప్యూటీ కమిషనర్లు కూడా తమ తమ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదికతో పాటు సంబంధిత ఫోటోలు కూడా పంపించాలని ఆదేశించారు.క్షేత్ర స్థాయిలో ఒక్కొక్క అంశం పై ప్రజలకు వివరించడమే కాకుండా మీడియా లో కూడా అట్టి విషయం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. డెంగ్యూ నివారణకు ప్రత్యేక దృష్టి సారించాలని అవసరమనుకుంటే అందుకు ఐఈసి కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలని ఆదేశించారు. సంబంధిత ఎంటమాలజి సిబ్బంది ఇంటింటికీ వెళ్లి దోమల నివారణపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతేకాకుండా ప్రతి శుక్రవారం డ్రై డే గా ఆదివారం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి నెల కేటాయించిన టాక్స్ వసూళ్లు చేయాలని, టాక్స్ వసూలు చేసిన శాతం ప్రకారం నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. శానిటేషన్, సిఅండ్డి పై కూడా అధికారులు దృష్టి సారించాలని కమిషనర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జోనల్ కమిషనర్లు అనురాగ్ జయంతి, రవి కుమార్, ఉపేందర్ రెడ్డి, పంకజ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ ఆఫీసర్పై చర్యలు తీసుకోండి





- ఎస్ఎఫ్ఏలపై బూతు పురాణం
- వెంటనే చర్యలు తీసుకోవలని పై అధికారులకు పిర్యాదు

**కూకట్ పల్లి జులై 04( జనంసాక్షి):** గత సంవత్సర కాలంగా మూసాపేట్ సర్కిల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాల్మన్ రాజ్ యొక్క అరాచకాలు తట్టుకోలేక శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్న సానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్ ఎస్ఎఫ్ఎలు ముక్కుమ్మడిగా డిప్యూటీ కమిషనర్కు గురువారం పిర్యాదు చేయడం జరిగింది. శానిటేషన్ విభాగంలో పని చేస్తే పారిశుద్య కార్మికుల సమస్యలపై (డెత్ ఫైల్స్,మెడికల్ ఫైలు) పెండింగ్లో ఉన్నాయని వాటిని పరిష్కరించాలని మరియు వారికి ఇవ్వాల్సిన సామాగ్రి అనగా (సున్నం, బ్లీచింగ్, చీపుర్లు) సకాలంలో అందట్లేవని ఇచ్చే సామాగ్రి కూడా అరకొరగా ఇస్తున్నారు అని మెడికల్ ఆఫీసర్ని అడగడంతో నా మీద మీటింగ్లో పై అధికారి దగ్గర చెప్తారా అని నన్ను డైరెక్ట్ మీరు అడిగే అంత దమ్ముందా, మీ అంతు చూస్తా అని బెదిరించి, దుర్భాషలాడి వ్యక్తిగతంగా విధుల్లో ఉన్న మమ్ములను కొట్టడానికి ప్రయత్నించడం జరిగింది. ఆ క్రమంలో కొంతమంది ఎస్ఎఫ్ఎ లు వాదించడంతో అక్కడ యుద్ధ వాతావరణం నెలకొవడం జరిగింది. ఎస్ఎఫ్ఎలు మా హక్కులను అడగడం కూడా తప్పు అని ప్రశ్నించడంతో వారిని వ్యక్తిగతంగా దూషిస్తూ బూతు మాటలతో వ్యక్తిగతంగా దాడి చేయడం జరిగింది. ఈ ప్రక్రియను ఖండిస్తూ సర్కిల్లో పనిచేస్తున్న ఎస్ఎఫ్ఎల్ అందరూ విధులు బహిష్కరించి ఆఫీస్ గేట్ దగ్గర నిరసన కార్యక్రమం నిర్వహించి,పెద్ద ఎత్తున మెడికల్ అధికారికి వ్యతిరేక నినాదాలు చేసి ఆ తర్వాత డిప్యూటీ కమిషనర్ రమేష్కి ఫిర్యాదు చేయడం జరిగింది.


# మానవాళి మనుగడకు మొక్కలు జీవనాధారం

- ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో 300 ఈత మొక్కలు.
- గీత కార్మికులకు లాభదాయకం : ఎక్సైజ్ సీఐ బాలగంగాధర్



**తాండూరు జులై 4(జనంసాక్షి) :** మానవాళి మను గడకు మొక్కలు జీవనాధారం అని ఎక్సైజ్ సీఐ బాలగంగాధర్ పేర్కొన్నారు.వన మహోత్సవంలో భాగంగా గురువారం యాలాల మండలం ముద్దయిపేట్ గ్రామంలో 300 ఈత చెట్లను ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ బాలగంగాధర్ మాట్లాడుతూ ఈత మొక్కలు నాటడం ద్వారా అనేక ప్రయోజనాలు లభిస్తాయని తెలిపారు. ఈత చెట్ల ద్వారా స్వచ్ఛమైన కల్లు లభిస్తుందని పేర్కొన్నారు.ఈత మొక్కలు పెరిగి వృక్షంగా మారాక గీత కార్మికులకు లభసాటిగా మారి ఉపాధి లభిస్తుందన్నారు. అదేవిధంగా ప్రకృతిలో వాయు కాలుష్యాన్ని నిర్మూలించేందుకు దోహదపడు తుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎక్సైజ్ ఎస్సై రవికుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆకాశంలో ఆమె ఎక్కడ?



2011లో 912తో మొదటి స్థానానికి దిగజారిపోవడం జరిగింది. దీనికిగల కారణాలు అధికారికంగా వెళ్ళడి కాకపోయినా, లింగ నిర్ధారణ చట్టం అమలు సరిగా లేకపోవడం ఒక కారణమైతే, ఉన్నత వర్గాలలో వరకట్న దురాచారం మరొక కారణంగా గుర్తిస్తున్నారు. గత 2005 నుంచి 2011 మధ్యకాలంలో రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో లింగ నిర్ధారణ పేరుతో జరిగిన ఆడపిల్లల భ్రూణ హత్యల్ని ఈ కింది పట్టికలో గమనించండి. జిల్లా భ్రూణ హత్యలు జిల్లా భ్రూణ హత్యలు వరంగల్ 7,280 ప్రకాశం 4,228 అనంతపుర్ 6,768 కరీంనగర్ 4,121 నల్లగొండ 5,579 ఆదిలాబాద్ 3,257 కడప 5,237 విజయనగరం 2,844 మహబూబ్నగర్ 5,192 తూర్పు గోదావరి 2,282 చిత్తూరు 5,153 నెల్లూరు 1,227 కర్నూలు 5,062 హైద్రాబాద్ 815 జాతీయ స్థాయి–10,78,378 ఆంధ్రప్రదేశ్–78,847 గత ఆరు సంవత్సరాల గణాంకాలు ఇంత దారుణంగా వుంటే గత దశాబ్దకాలంగా ఎన్ని లక్షల గర్భస్థ ఆడ శిశు పిండాలు మాయం అవుతున్నయో ఊహించవచ్చు!

దీనికంతటికి కారణం ఆధునిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడమేనా, లేక మరేదైనా కారణం వుందా ఆలోచించాల్సిన అవసరం ఆసన్నమైంది. ఈ దారుణాలకు కారకులెవరు? గత మే 10న కర్నూలు పట్టణంలో నివసించే వడ్రంగి ప్రకాశ్ ఆచారి తన భార్య సురేఖ మూడవసారి కూడా ఆడపిల్లను కనబోతున్నదని లింగ నిర్ధారణ ద్వారా తెలుసుకొని గొంతు నులిమి హత్యచేసాడు. ఇప్పటికే ఇద్దరు ఆడపిల్లల గల ఆచారి మరోసారి భార్య గర్భం దాల్చగా లింగ నిర్ధారణతో ఆడపిల్ల అని తెలుసుకొని ఒకసారి అబార్షన్ చేయించాడు. తిరిగి నాల్గవసారి కూడా ఆడపిల్ల అని తెలియడంతో, భార్య అబార్షనుకు ఒప్పుకోకపోవడంతో గొంతు నులిమి చంపాడు. ఇది జరిగిన ఐదు రోజులకే కడప జిల్లా గాలివీడు మండలం కొత్తవడ్డెపల్లికి చెందిన పిచ్చయ్య భార్య సుభద్రమ్మ వరుసగా ముగ్గురు ఆడపిల్లలకు జన్మనిచ్చిందనే ఆరోపణతో విషం తాగించి హత్య చేసాడు. ఇందులో మొదటిది లింగ నిర్ధారణ పరీక్ష పరిజ్ఞానం కారణం కాగా, రెండవది వ్యక్తి గత పరిజ్ఞానం లేకపోవడం మూలంగా జరిగింది. ఆడ, మగ నిర్ధారణ మగవాడిపైనే వుంటుందనే పరిజ్ఞానం చదువుకున్న వారిలో కూడా కొరవడడం, ఆడవారినే బాధ్యులుగా చేయడం ఈ సమాజంలో అనాదిగా జరుగుతూనే వున్నది. ఈ అజ్ఞానంతోటే రెండో పెళ్ళిని చేసుకునే ఆచారం మొదలైంది. నిజానికిది కింది స్థాయి వర్గాల్లో కనపడేది కాదు. సంపన్న వర్గాల సంస్కృతి, ప్రస్తుత విద్యావిధానం ఈ దుర్గుణాన్ని కింది వర్గాల వారికి అంటగట్టింది. ఒకప్పుడు గిరిజనులలో, కూలినాలి చేసుకునే వర్గాల్లో ఆడపిల్లను లక్ష్మితో పోల్చుకునేవారు. వారెప్పుడు ఆడపిల్లను భారంగా భావించేవారుకారు. పెళ్ళికి ఆడపిల్ల దొరకడమే భాగ్యంగా భావించే వారు. గిరిజనులలో, ముఖ్యంగా బంజారులలో ప్రస్తుతం ఇది తిరోగమనంగా మారింది. ప్రస్తుత విద్యావిధానంతో పాటు, గిరిజనేతరుల సాంప్రదాయాలు ఈ గిరిజనులను అనాలోచితుల్ని చేస్తున్నది. గిరిజనేతరుల్లో వున్న వరకట్న దురాచారం చదువుకున్న గిరిజన యువకుల్ని కలుషితం చేయడంతో ఆడపిల్లల పెళ్ళిళు ్ళలు గిరిజనులకు భారంగా మారాయి. అందుకే ఒకప్పుడు అదృష్టంగా భావించబడిన గిరిజన ఆడపిల్ల శిశువు దశలోనే చంపబడుతున్నది. లేదా అంగట్లో సరకుల్లాగా అమ్మబడుతున్నది. ఇలాంటి సంఘటనలు నల్గొండ జిల్లా దేవరకొండ ప్రాంతంలో విరివిగా కనపడుతాయి. దాదాపు ఇదే పరిస్థితి మిగతా గిరిజన తెగల్లో కనపడుతున్నది. మిగతా దళిత వర్గాల్లో కూడా ఆడపిల్ల భారంగా మారడం ఆధునిక పోకడలకు, మగ పిల్లవాడిపై మక్కువకు నిదర్శనంగా కనపడుతున్నది. దీనికి తోడు సంపన్న వర్గాలు ఉపయోగించుకునే అల్ట్రాసౌండు పరికరాలు విరివిగా అందుబాటులోకి రావడం మరోముఖ్యమైన కారణం. ఉదాహరణకు ఒక్క మహబూబ్నగర్ జిల్లాలోనే వీటి సంఖ్య గత 2004–05ల మధ్యన 146 శాతంకు పెరిగా యంటే, సాధారణ ప్రజలకు కూడా ఇవి ఎంత చేరువులో వున్నాయో తెలుస్తున్నది. ఏ వర్గాలు ఈ దురాగతానికి పాల్పడుతున్నాయి.? మగాడు లేని ఇల్లు చేటు, మోదుగులు లేని అడవి చేటని, వంశోద్ధారకుడని, చస్తే కొరివి పెడతాడని ఇలా అనేక ఉపమానా లతో మగవాడి స్థాయిని మన సాంప్రదా యాలు ఉన్నతంగా కీర్తిస్తున్నాయి. దీనికి తోడు మన ఇతిహాసాలు, భాగవతాలు మగవానికి పెద్దపీట వేసాయి. స్త్రీ, పురుష డికి బానిసగా వుండాలనే మనుసంస్కృతి ఈ ఆలోచనలకు కారణమైతే, స్త్రీ పురుషుడి పాదాల చెంత వుండాలనే విష్ణు, లక్ష్మిల చిత్రాలను హిందూ సాంప్రదాయాల్లో చూపించడం కూడా మరో కారణం. అయితే స్త్రీని తక్కువ చేసి చూపడంలో అనేది దాదాపు అన్ని దేశాల్లో వున్నా లింగ వివక్షత హిందూ సమాజంలో వున్నంతగా మరే సమాజంలో, మతంలో కనపడదు. మనదేశ జనాభాలోనే ఈ వివక్షత అత్యధికంగా హిందువులలో తర్వాత జైనులలో, సిక్కులలో వున్నట్లు జనాభా లెక్కలు చూపగా క్రిస్టియన్, ముస్లీం కమ్యూనిటీలలో ఈ దురాగతం లేకపోవడం గమనార్హం. హిందువులలో కూడా సంపన్న వర్గాలల్లోనే ఇది అధికంగా వున్నట్లు, అందునా రాజపుత్రులలో, జాట్లలో, ఠాకూర్లలో అధికంగా వున్నట్లు సర్వేలు తెలుపుతున్నాయి. 1990–2005 మధ్యకాలంలో జాతీయ ఆరోగ్య కుటుంబ సర్వే ప్రకారం 20 శాతం ఉన్నత స్థాయి కుటుంబాలలో (విద్యాపరంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎక్కువగా వున్న) రెండవ సంతానం ఆడపిల్ల అని తేలితే చంపివేయడం జరుగుతన్నదని తేలింది. ఇదే విధంగా అట్టడుగున గల 20 శాతం కుటుంబాలలో (విద్య, ఆర్థిక, సామాజిక స్థాయి తక్కువగా గల) ఈ దురాగతం అమలు లేదని తేలింది. పెళ్ళి–తంతు – విద్యావిధానం : ఆడపిల్ల పెళ్ళి భారం ఏ దేశంలో లేనంతగా భారత దేశంలో వుంది. దాదాపు ఈ దృక్పథం యావత్ భారత సమాజంలో (ఒక్క గిరిజన తెగల్లో తప్ప) నాటుకొని పోయింది. వాషింగ్టన్ బేస్డు పాపులేషన్ రెఫరెన్స్ బ్యూరో 2011లో ప్రచురించిన ది వరల్డ్ ఉమెన్ అండ్ గర్ల్స్ రిపోర్టు ప్రకారం 20–24 సంవత్సరాల మధ్య వయస్సు గల వారి వివాహ వయస్సును లెక్కించగా భారతదేశంలో 47 శాతం ఆడవారు 18 సంవత్సరాలకే పెళ్ళి చేసుకున్నట్లు తేలింది. సౌత్ సెంట్రల్ ఆసియాలో ఇది 45 శాతం కాగా, ఆఫ్రికా దేశాలది 38 శాతంగా, పాకిస్తాన్ది 24 శాతంగా వుండడం గమనించాలి. మనకన్నా బంగ్లాదేశ్, మాలిలలో మెరుగ్గా వున్నట్లు తేలింది. మనం గతంలో అన్నింటికి మార్గదర్శకంగా తీసుకున్న ఇంగ్లాండుగాని, ప్రస్తుతం మార్గదర్శకంగా తీసుకుంటున్న అమెరికా గాని ఈ జాబితాలో లేకపోవడం గమనార్హం. ఈ పెళ్ళిళ్ళు అత్యధికంగా రాజస్థాన్, బీహార్, జారండ్, గుజరాత్, మహారాష్ట్రాలలోజరుగుతున్నట్లు గుర్తించడం జరిగింది. ఈ విధంగా తక్కువ వయస్సులో, కనీస విద్యార్హత లేకుండా

రేపటి సంచికలో

## నూతన మండల అభివృద్ధికి

# నిరంతరం కృషి






- రూ.3 కోట్ల నిధులతో ప్రభుత్వ కార్యాలయాలకు శంకుస్థాపనలు..
- అనంతగిరి మండలం సర్వతో ముఖాభివృద్ధి చెందుతుంది ..
- ప్రజా అవసరాలకు ప్రభుత్వం కట్టుబడి ఉంది • మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి..

అనంతగిరి,జనంసాక్షి:
ప్రజా అవసరాలు మెరుగు పరిచే దిశగా ప్రభుత్వం ధృఢ సంకల్పంతో ఉందని రాష్ట్ర నీటి పారుదల,ఆహార పౌర సరఫరాల శాఖా మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.గురువారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం నందు ఎంపీడీఓ,పోలీస్ స్టేషన్,తహసిల్దార్ కార్యాలయ నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌తో కలసి ఆయన శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యాలయల నిర్మాణ పనులకు ఒక్కొక్క భవనానికి రూ. కోటి చొప్పున మూడు కోట్ల నిధులు మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, ప్రజాభిష్టాన మేరకు మంజూరు చేసామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం మండలాలు ఏర్పాటు చేసి,ప్రజల అవసరాలు, అభిష్టానమేరకు కార్యాలయాలు ఏర్పాటు చేయలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు.మండలంలో ఎవరి ప్రమేయం లేకుండా త్వరలో నిర్మించబోయే నూతన భవనాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ కు వారు సూచించారు.తదుపరి మాజీ శాసన సభ్యులు చందర్ రావు మాట్లాడుతూ ఈ మండలంలో బడుగు,బలహీన వర్గాల ప్రజలు ఎక్కువగా ఉన్నారని అనతగిరిలో ఉన్నత పాఠశాల,హుజూర్ నగర్ లో గల గురుకులాన్ని మళ్ళీ అనంతగిరిలో ఏర్పాటు చేయాలని అలాగే ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి నాయకత్వంలో పేద ప్రజలకు రెండు పడకల గదుల ఇండ్లను మంజూరు చేయాలని వారు పేర్కొన్నారు,నూతన భవనాలన్నీ ఒకే చోట కాకుండా పోలీస్ స్టేషన్ కు ప్రత్యేక స్థలం కేటాయించాలని మంత్రిని కోరారు.అనంతరం ఇటీవల పదవి కాలం పూర్తి చేసుకున్న కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్రా సుధారాణి పుల్లారెడ్డి,గురువారంతో ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు, జడ్పిటిసి కొణతం ఉమా శ్రీనివాసరెడ్డి,ఎంపీటీసీల పదవి కాలం ముగియడంతో అనంతగిరి మండల నాయకులు వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.అనంతరం వారు మాట్లాడుతూ తమకు సహకరించిన ఎంపిటిసి లకు, ప్రజాప్రతి నిధులకు, నాయకులకు, మండల ప్రజలకు ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, ఆర్డిఓ సూర్య నారాయణ, తహసీల్దార్ రవికుమార్,ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు, జడ్పిటిసి కొణతం ఉమా శ్రీనివాసరెడ్డి, ఎంపీడీవో నాగేశ్వరరావు,కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బుర్రా సుధారాణి పుల్లారెడ్డి,వైస్ ఎంపీపీ ధరావత్ రామా,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి,ఆయా గ్రామాల ఎంపీటీసీలు,మాజీ సర్పంచులు,నాయకులు గునుకుల గోపాల్ రెడ్డి బుర్రా పుల్లారెడ్డి,దేగ కొండయ్య,కొండపల్లి వాసు,దేగ బాబు,వంగవీటి రామారావు,బుర్రా నరసింహారెడ్డి,నాగుల్ మీరా,వర్కింగ్ ప్రెసిడెంట్లు గుర్రం వెంకట్ రెడ్డి,బాబు నాయక్, సత్యానందం, జొన్నలగడ్డ కోటేశ్వరరావు, స్వరూపారెడ్డి, గింజుపల్లి రమేష్, ఈదుల కృష్ణయ్య, వెంపటి వెంకటేశ్వరరావు, ప్రజాప్రతి నిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం, జూలై 4(జనంసాక్షి):
తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. గురువారం బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ కొమురయ్య చిత్ర పటానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, విముక్తి పోరాటాన్ని చేసిన.ల్ మహనీయుడు కొమురయ్య అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం మాట వినపడగానే మొట్ట మొదట గుర్తుకొచ్చేది దొడ్డి కొమురయ్య పేరేనని ఆయన తెలిపారు. దొరల దురాగతాలను ఎదిరించిన గొప్ప వీరుడు దొడ్డి కొమురయ్య అని చెప్పారు. వరంగల్ జిల్లాలోని సాధారణ గొర్రె కాపరుల కుటుంబంలో జన్మించిన కొమురయ్య తెలంగాణ మహోన్నత ఉద్యమానికి ఆధ్యుడయ్యాడని అన్నారు .తెలంగాణ సాయుధ పోరాటంలో ముందుగా ప్రాణాలను త్యాగం చేసి ఉద్యమానికి ఊపిరి పోసాడని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, బీసీ సంక్షేమ అధికారిని ఇందిర, జిల్లా ఉపాధి కల్పనాధికారి విజేత, పరిపాలన అధికారి గన్య, కురుమ సంఘ సభ్యులు సిహెచ్ సాయిలు, జి కిరణ్ కుమార్, కొల్లి సాయికుమార్, పోలే జగదీష్, కోటిలింగం, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మేల్లచెర్వు అభివృద్ధికి ప్రత్యేక కృషి

ఐక్యతకు ప్రతీకగా నిలవాలి

శివాలయం రాజ గోపురం శంకుస్థాపనలు

మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి



మేళ్లచెరువు (జనంసాక్షి):
మేల్లచెర్వు శివాలయం ఎంతో ప్రాచూర్యం విశిష్టత కలిగి ఉన్నదని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం దేవాలయంలో ఐదు అంతస్తులలో రాజ గోపుర నిర్మాణ పనులకు రూ. 55 లక్షల నిధులు మంజూరు చేసి తదుపరి దేవాలయ ప్రాంగణంలో శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి కట్టుబడి ఉందని, ఈ ప్రాంత మెల్లచెర్వు శివాలయంలో ప్రాచుర్యం, విశిష్టత అలాగే మహాశివరాత్రి న ఈ జిల్లాతో పాటు ఇతర జిల్లా నుండి భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనడం జరుగుతుందని అలాగే శివ భక్తులు నిత్యం దేవాలయాన్ని దర్శించుకోవడం జరుగుతుందని తెలిపారు. రాజ గోపురం పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని , ఎక్కడకూడా రాజీ పడొద్దని అలాగే మంచి గుత్తేదార్ ద్వారా పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ దేవాలయం రాజగోపురం సర్వాంగ సుందరంగా ఐదు అంతస్తులో తీర్చి దిద్దేందుకు నిర్మాణ పనులకు రూ. 55 లక్షలు నిధులు మంజూరు చేసి శంఖుస్థాపన చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. ఈ రోజు మంచి శుభ దినంగా అభివర్ణిస్తూ శివాలయని రాజ గోపురం, రాజగోపురం నిర్మాణ పనులుత్వరగా దిగిన పూర్తి అవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్ ఆర్ అండ్ బి భాస్కర్ మాజీ ఎంపీపీ మరియు జడ్పిటిసి ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి ఆలయ చైర్మన్ షాగం రెడ్డి శమిరెడ్డి మరియు పాలకవర్గం పాల్గొనడం జరిగినది.

## ఆశ్రమ పాఠశాలలో పారబట్టిన కలెక్టర్ జితేష్ వి పాటిల్

నిర్ఘాంత పోయిన అధికారులు, ఉపాధ్యాయులు

ఆయుర్వేదిక్ పండ్ల మొక్కలు నాటాలని సూచన

అంగన్వాడి, గిరిజన ఆశ్రమ పాఠశాల సందర్శన




టేకులపల్లి, జులై 4 (జనంసాక్షి):
జిల్లా కలెక్టర్ సందర్శిస్తున్నారంటే రికార్డులు పరిశీలించి, ఒక మొక్క నాటి ఏదో కొన్ని సూచనలు చేసి వెళ్తుంటారని, ఆగ్రహం, అసంతృప్తులు వ్యక్తపరిచే కలెక్టర్లను చూశాం. కానీ నూతనంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గురువారం టేకులపల్లి మండలంలో పర్యటించారు.ముత్యాలంపాడు క్రాస్ రోడ్ లోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి , రికార్డులను పరిశీలించారు.అంగన్వాడి కేంద్రంలోని గర్భిణీలతో, పిల్లలతో ముచ్చటించారు.పిల్లలకు ఇస్తున్న పోషకాహారం, ఎదుగుదల గురించి నిదానంగా క్షుణ్ణంగా అడిగి తెలుసుకుని ఇక్కడి అంగన్వాడీ టీచర్ పిల్లలకు తల్లులకు గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న పోషకాహారం, అవగాహన కల్పిస్తున్న తీరుతో సంతృప్తి వ్యక్తం చేశారు. అంగన్వాడి భవనాన్ని కలియతిరిగి చూస్తూ కలెక్టర్ వచ్చిందంటే కంగారు పడాల్సిన అవసరం లేదని వారితో కూల్ గా మాట్లాడుతూ వివరాలు తెలుసుకున్నారు. పక్కనే ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులను పలకరించి వారితో ముచ్చటించి పెన్నులు,పుస్తకాలు అందజేశారు. అనంతరం కోయిగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. అక్కడి పరిస్థితులను పరిశీలించారు.పాఠశాల హెచ్ఎం అమర్ సింగ్ ఉపాధ్యాయులు కలెక్టర్ కు స్వాగతం పలికారు.కలెక్టర్ హాస్టల్లోని మధ్యాహ్నం భోజనాన్ని , డైనింగ్ హాల్, స్టోర్ రూమ్ ను పరిశీలించారు. మంచినీటి గురించి అడిగి తెలుసుకున్నారు.వాటర్ ట్యాంకులకు టాప్స్ లేవని , నీరు వృధాగా పోతుందని ,అసంతృప్తి వ్యక్తం చేశారు.ఉపాధ్యాయులు హాస్టల్ ఆవరణలో ఒక పెద్ద వాటర్ ట్యాంక్ అవసరం ఉందని తెలియజేయగా అవసరం ఉన్న ప్రదేశం లో సింటెక్స్ వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేసుకోవాలని, పెద్ద ట్యాంకు నిర్మించడం వలన 50 లక్షలకు పైగా నిధులు కేటాయించాల్సి ఉంటుందని, ఉన్న ట్యాంకులకు ట్యాపులు బిగించుకోవాలనిసూచన చేశారు. పాఠశాల ఆవరణంలో మొక్కను నాటటానికి ఆహ్వానించడంతో అక్కడ చెత్తాచెదారంతో వృధాగా ఖాళీ స్థలం ఉండడంతో చెత్త లేకుండా శు భ్రపరచుకోవాలని, ఉపయోగం లేని మొక్కలు నాటుకోవడం కంటే ఎప్పటికీ ఉపయోగపడే ఒక క్రమ పద్ధతిలో చెట్లు నాటుకోవాలని, కలెక్టర్ మొక్కలు నాటడానికి కూలి పనులను కూలీలతో చేయించాల్సిన అవసరం లేదని, ఆ పని ఏదో మనమే చేసుకోవాలని ఉపాధ్యాయులకు సూచిస్తూ, కలెక్టర్ నే స్వయంగా పార చేతబట్టి చెత్తను తొలగిస్తుండటంతో అక్కడ ఉన్న అధికారులు, ఉపాధ్యాయులు నిర్ఘాంత పోయారు. దీంతో మొక్కలు నాటకుండానే వెనకాల ఖాళీ స్థలాలను వదిలేసి ముందు భాగంలో గోతులు తీయడంతో అలా కాకుండా క్రమ పద్ధతిలో హాస్టల్ ఆవరణలో పండ్ల చెట్లు, మునగ చెట్లు, తులసి చెట్లు పెంచాలని , విద్యార్థులకు కూడా ఉద్యానవనం పై ఆసక్తి పెరిగేలా ఉపాధ్యాయులు చొరవతీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగ భవాని, ఎంపీడీవో రవీంద్రబాబు, డి డబ్ల్యు ఓ విజేత, మండల వ్యవసాయ అధికారిని నీరుడు అన్నపూర్ణ, ఏ ఈ ఓ శ్రావణి, సిడిపిఓ ఏం తార, ఎంపీ ఓ గాంధీ, అంగన్వాడి సూపర్వైజర్ నిర్మల, అంగన్వాడి టీచర్ పద్మావతి, పంచాయతీ కార్యదర్శి శ్వేత, ఈజీఎస్, మిషన్ భగీరథ అధికారులు పాల్గొన్నారు.

## ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలి


### భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



టేకులపల్లి, జూలై 4 (జనం సాక్షి):
ప్రభుత్వం అందిస్తున్న సహాయంతో ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులు మక్కువ చూపించే విధంగా వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలని, వాణిజ్య పంటలే కాకుండా తక్కువ ఖర్చుతో అధిక లాభాలు పొంది కూరగాయలు, మునగ, చేపలు పెంచుకునే పద్ధతులపై అవగాహన కల్పించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మండల అధికారులకు సూచించారు. టేకులపల్లి మండలంలోని కోయగూడెం ఆశ్రమ పాఠశాలను గురువారం ఆకస్మికంగా సందర్శించి తిరిగి వెళ్తున్న క్రమంలో శాంతి నగరం రోడ్డు ప్రక్కన ఓ రైతు తన వ్యవసాయ భూమిలో పచ్చిమిర్చి మొక్కలు నాటు పెట్టి అరకు తో పాటు చేస్తుండగా తన వాహనాన్ని నిలిపివేసి నేరుగా ఆ రైతు వద్దకు వెళ్లి తను చేస్తున్న పంట వివరాలను అడిగి తెలుసుకున్నారు. శాంతినగర్ కు చెందిన చేతుల కన్నయ్య అనే రైతు వ్యవసాయంలో తనకు గత సంవత్సరం మిర్చిలో రెండున్నర లక్షలు అప్పు అయినట్లు తెలిపారు. ప్రభుత్వం అందించే సహాయంతో వాణిజ్య పంటలే కాకుండా కూరగాయలు చేపలు కూడా పెంచాలని కలెక్టర్ రైతుకు సూచించారు.పలు రకాల కొత్త వ్యవసాయ పద్ధతులపై పంటలపై రైతులకు అవగాహన పెంచాలని మండల వ్యవసాయ అధికారానికి తెలిపారు.రైతు కన్నయ్య మాట్లాడుతూ తనకు ప్రభుత్వం నుంచి ఎలాంటి , సహాయం పొందలేదని తన వ్యవసాయ భూమికి అన్ని పత్రాలు ఉన్నా కానీ తనకి ఇంకా పట్టాదారు పాసుపుస్తకం అందలేదని,ఎన్నోసార్లు మండలాధికారుల చుట్టూ తిరిగినా కానీ ఎలక్షన్ కోడ్ ఉందని, అధికారులు బదిలీలపై వెళ్లారని ,పలు కారణాలవల్ల పాస్ పుస్తకం అందలేదన్నారు. దయచేసి తన భూమికి పట్టాదారు పాస్ పుస్తకం ఇవ్వాలని కలెక్టర్ కు విన్నవించు కున్నారు. వెంటనే స్పందించిన కలెక్టర్ స్థానిక తహసీల్దార్ నాగ భవాని,మండల అధికారులకు రైతు కన్నయ్యకు పట్టాదారుపాస్ పుస్తకాలకు సంబంధించిన పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.

## మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

•పనులు మూడు నెలల్లో పూర్తి చేయాలి • రాష్ట్ర నీటి పారుదల , పౌర సరఫరాల మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి..



మేళ్లచెరువు (జనంసాక్షి):
మైనార్టీ సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మేల్ల చెరువు లో ముస్లిం కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అలాగే ముస్లిం మత పెద్దలతో కలసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కమ్యూనిటీ హాల్ నిర్మాణం 3 నెలలో పూర్తి చేయాలని కమిటీ చైర్మన్ మునవర్ ను ఆదేశించారు. ఈ ప్రాంత మైనార్టీలు పెళ్లిళ్లు, శుభ కార్యాలయాలు ఈ కమ్యూనిటీ హాల్ ఎంతో ఉపయోగ పడుతుందని, అన్ని కులాలు, మతాలు, వర్గాల ప్రజలు ఐక్యతతో మెలగాలని ఈ సందర్బంగా మంత్రి పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో రోడ్లు, అలాగే రైల్వే లైన్ నా హయాంలో చేపట్టామని గుర్తు చేశారు. రైల్వే డబుల్ లైన్ త్వరలో జరుగనున్నాయని అలాగే హైదరాబాద్ నుండి విజయవాడ ఆరు లైన్లు పనులు త్వరలో జరుగనున్నాయని మంత్రి తెలిపారు.తదుపరి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ మాట్లాడుతూ కోదాడ, హుజూర్ నగర్ నియోజక వర్గాల్లో శంకుస్థాపనలు, ముస్లిం కమ్యూనిటీ హాల్స్, క్రిష్టియన్ సమసదుల స్థల పరిశీలనలు చేయడం జరిగిందని చేపట్టబోయే పనులలో ఎక్కడకూడా రాజీ పడకుండా పనులు వేగవంతంగా జరగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ శ్రీనివాస్, ఈ.ఈ. ఆర్.అండ్.బి భాస్కర్, కమిటీ చైర్మన్ మునవర్, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## హైవే వెంట రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్లు పరిశీలన

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్




నల్గొండ, జులై 04(జనంసాక్షి):
నల్లగొండ సబ్ డివిజన్ పరిధిలోని చిట్యాల, నార్కట్ పల్లి, కట్టంగూర్, నకేరేకల్, కేతపల్లి పోలీస్ స్టేషన్ లను సందర్శించి పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు,పోలీసు స్టేషన్ పరిధిలోని స్థితిగతులు గురించి యస్.ఐలను అడిగి తెలుసుకుని, రిసెప్షన్, స్టేషన్ రైటర్, లాక్ అప్, యస్.హెచ్.ఓ రూమ్ తదితర ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు ఎప్పుడు అందుబాటు లో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందిస్తూ, భాదితులకు తగు న్యాయం జరిగేలా పనిచేయాలని ఆదేశించారు.హైవే వెంట దొంగతనాలు జరగకుండా పగలు రాత్రి పెట్రొలింగ్ నిర్వహించాలని, సి.సి కెమెరాల ఏర్పాటు చేసుకునేలా ప్రజలకు, వ్యాపార సముదాయాల నిర్వహులకు అవగాహన పెంచాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ ప్రచారం చేయాలని ఆదేశించారు. హైవే వెంట అక్రమ గంజాయి రవాణా జరగకుండా అను నిత్యం నిఘా ఏర్పాటు చేసి నిత్యం తనిఖీలు నిర్వహించాలని అన్నారు. పగలు,రాత్రి 24/7 పెట్రొలింగ్ మరియు బీట్లు నిర్వహించాలని బ్లూకోర్ట్స్, పెట్రో మొబైల్ పోలీసు సిబ్బంది అనుక్షణం ప్రజలకు అందుబాటులో ఉంటూ డయల్ 100 ఫిర్యాదులపై వెంటనే స్పందించి ఆపదలో ఉన్న వారిని తక్షణమే ఆదుకొవాలని అన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదు దారులతో మర్యాద పూర్వకంగా వ్యవహరి%శీ%చి బాధితులకు తగు న్యాయం జరిగేలా పోలీస్ సిబ్బంది పని చేయాలని, సామాన్యుడు పోలీస్ స్టేషన్ కి వస్తే తగు న్యాయం జరుగుతుంది అనే నమ్మకం కలగజేసేల పని చేయాలని,అప్పుడే ప్రజలలో పోలీస్ శాఖ పైన నమ్మకం కలుగుతుంది అన్నారు.అనంతరం రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే నేషనల్ హైవే పైన యాక్సిడెంట్ ఫ్రోన్,బ్లాక్ స్పాట్ ఏరియాలను పరిశీలించిన సందర్భంగా మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, ప్రధాన చౌరస్తాలో రేడియం స్టిక్కర్లతో కలిగిన భారీ కేడ్లను, కీలకమైన కూడళ్ళ వద్ద లైటింగ్, స్పీడు నియంత్రణ కోసం మలుపుల దగ్గర సూచికలు, బ్లింకింగ్ లైట్స్, బోలర్స్ ఏర్పాటు లాంటి ప్రమాదాల నివారణ చర్యలకు తగు ప్రణాళిక ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ఎప్పటికప్పుడు సంబంధిత అధికారుల సమన్వయంతో ప్రమాదాల నివారణ చర్యలు తీసుకుంటునట్లు తెలిపారు.వాహనదారులు ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటిస్తూ ఉండాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్పి వెంట నల్లగొండ డి.యస్.పి శివ రాం రెడ్డి,చిట్యాల సి.ఐ నాగరాజు, నకరేకల్ సీఐ రాజశేఖర్,చిట్యాల యస్.ఐ సైదా బాబు, నార్కట్ పల్లి యస్.ఐ అంతి రెడ్డి, కట్టాంగూర్ యస్.ఐ శ్రీను, కేతపల్లి యస్.ఐ శివ తేజ్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# విపణి



## రికార్డుల వద్ద ప్రారంభమై.. ఫ్లాట్‌గా ముగిసిన సూచీలు

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో ఆరంభంలోనే రికార్డు లాభాలతో ప్రారంభమైన సూచీలు..

గరిష్ఠాల వద్ద లాభాల స్వీకరణతో గురువారం స్వల్ప లాభాలకే పరిమితమయ్యాయి. అయినప్పటికీ జీవనకాల గరిష్ఠాల వద్ద వరుసగా నాలుగో రోజూ సూచీలు లాభాల్లో ముగియడం గమనార్హం.

సెన్సెక్స్ ఉదయం ఆరంభంలోనే 80,321.79 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 80,392.64 పాయింట్ల వద్ద సరికొత్త గరిష్ఠాలను నమోదు చేసింది. చివరికి 62.87 పాయింట్ల లాభంతో 80,049.67 వద్ద ముగిసింది. నిఫ్టీ 15.65 పాయింట్లు లాభపడి 24,302.15 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.50గా ఉంది. సెన్సెక్స్‌లో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఐసీఐసీఐ బ్యాంక్, టాటా మోటార్స్, సన్‌ఫార్మా, టీసీఎస్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, ఎల్‌అండ్‌టీ, టెక్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 86.79 డాలర్లు, బంగారం ఔన్సు 2,365 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి.



# అనంత్ అంబానీ - రాధికా మర్చెంట్ 'మామెరు' ఫంక్షన్.. ఏంటీ వేడుక?





ముంబయి: రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ ఇంట పెళ్లి సందడి అంబరాన్నంటుతోంది. మరికొన్ని రోజుల్లో ఆయన చిన్న కుమారుడు అనంత్ అంబానీ - రాధికా మర్చెంట్ వివాహం జరగనుంది.

ఈ జంట నిశ్చితార్థం మొదలు.. ప్రతి వేడుకా అందరినీ ఆకట్టుకుంటోంది. తాజాగా బుధవారం రాత్రి వీరికి 'మామెరు' వేడుక నిర్వహించారు. ఈ సెలబ్రేషన్స్‌కు బాలీవుడ్ నటీనటులు హాజరై సందడి చేశారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో ఈ వేడుక ఏంటా అని నెటిజన్లు తెగ సెర్చ్ చేస్తున్నారు.

**'మామెరు' ముచ్చట ఇదీ..**

మామెరు అనేది గుజరాతీ సంప్రదాయ వేడుక. దీని ప్రకారం.. వివాహానికి ముందు వరుడు తల్లి పుట్టింటివాళ్లు/మేనమామలు సంప్రదాయబద్ధంగా కాబోయే వధూవరులకు కానుకలు తీసుకొచ్చి ఆశీర్వదిస్తారు. అనంత్-రాధిక జంటకు నిన్న ఈ వేడుక నిర్వహించారు. ఇందులో నీతా తల్లి పూర్ణిమ దలాల్, ఆమె సోదరి మమత తదితరులు అంబానీ ఇంటికి వచ్చి కాబోయే దంపతులకు బహుమతులు ఇచ్చి ఆశీర్వదించారు. ఈ వేడుకను అంబానీ కుటుంబం ఎంతో ప్రత్యేకంగా చేసింది.

**అమ్మ ఆభరణాల్లో మెరిసిన రాధిక..**

ఈ వేడుకలో పెళ్లికూతురు రాధిక మర్చెంట్ ప్రముఖ డిజైనర్ మనీశ్ మల్హోత్రా రూపొందించిన రాణీ పింక్ లెహంగాలో మెరిసిపోయారు. ఈ లెహంగా బోర్డర్‌పై దుర్గాదేవి శ్లోకాలను బంగారు తీగలతో ప్రత్యేకంగా ఎంబ్రాయిడరీ చేశారు. ఈ ఫంక్షన్‌లో రాధిక తన తల్లి నగలను వేసుకున్నారు. ఇక, ఈ వేడుకలో ముకేశ్ అంబానీ మనవలు, మనవరాళ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. డ్యాన్సలు చేస్తూ సందడి చేశారు. బాలీవుడ్ తారలు జాన్వీ కపూర్, మానుషి చిల్లర్ తదితరులు హాజరయ్యారు.

**సోనియా గాంధీకి ఆహ్వానం..**

అనంత్-రాధిక వివాహానికి ఇప్పటికే అంబానీ కుటుంబం ఆహ్వానాలను మొదలుపెట్టింది. తొలి పత్రికను నీతా అంబానీ వారణాసిలోని కాశీ విశ్వనాథుని పాదాల వద్ద ఉంచి ఆశీస్సులు తీసుకున్నారు. ఆ తర్వాత ముంబయిలోని పలువురు రాజకీయ, సినీ ప్రముఖులను ముకేశ్ అంబానీ స్వయంగా వెళ్లి ఆహ్వానించారు. తాజాగా గురువారం కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ నివాసం 10 జన్‌పథ్‌కు వెళ్లారు. సోనియా కుటుంబాన్ని ఈ వివాహ వేడుకకు ఆహ్వానించారు.

**జులై 12న అనంత్-రాధికా మర్చెంట్ పెళ్లి వేడుక** జరగనుంది. ముంబయిలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్ ఇందుకు వేదిక కానుంది. మూడు రోజుల పాటు వివాహ వేడుకలు జరగనున్నాయి. జులై 12న ముఖ్య ఘట్టమైన 'శుభ్ వివాహ్'తో మొదలయ్యే ఈ సెలబ్రేషన్స్.. జులై 13న 'శుభ్ ఆశీర్వాద్', జులై 14న 'మంగళ్ ఉత్సవ్'తో ముగుస్తాయి.







## గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 5.25 | ₹ 5.27 |

## బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

| ₹67,000 (22 క్యారెట్లు) | ₹73,090 (24 క్యారెట్లు) |
|---|---|

చెన్నై

| ₹67,600 (22 క్యారెట్లు) | ₹73,750 (24 క్యారెట్లు) |
|---|---|

## వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్

₹ 97,500

## జుడియో, మింత్రాకు పోటీగా.. భారత్‌లోకి షీయెన్ బ్రాండ్ రీఎంట్రీ!

చైనాకు చెందిన ఫాస్ట్ ఫ్యాషన్ బ్రాండ్ షీయెన్.. మళ్లీ భారత్‌లోకి అడుగుపెట్టనుంది. రిలయన్స్ రిటైల్ వెంచర్స్‌తో ఏడాదిక్రితం కుదిరిన ఒప్పందం నేపథ్యంలో మరికొన్ని వారాల్లో ఈ బ్రాండ్ దుస్తులు మళ్లీ దర్శనమివ్వనున్నాయి. రిలయన్స్ రిటైల్ సంస్థ వీటిని ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ స్టోర్లలో విక్రయించనుంది. దేశీయంగా ఈ ఫాస్ట్ ఫ్యాషన్ విభాగంలో మింత్రా, టాటా గ్రూపునకు చెందిన జుడియో ఆధిపత్యం కొనసాగుతోంది. ఈనేపథ్యంలో షెయిన్ బ్రాండ్‌ను రిలయన్స్ తీసుకొస్తుండడం గమనార్హం. ఈ విభాగంలో షీయెన్ ఇప్పటికే గ్లోబల్ లీడర్‌గా ఉంది. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపుపొందిన షీయెన్ బ్రాండ్‌ను క్రిస్ జు 2008లో చైనాలో స్థాపించారు. భారత్‌తో పాటు ప్రపంచదేశాల్లో ఈ దుస్తులు బాగా ప్రాచుర్యం పొందాయి. 2020లో చైనాతో సరిహద్దు ఘర్షణల నేపథ్యంలో ఈ బ్రాండ్‌ను భారత్ నిషేధించింది. సరిగ్గా నాలుగేళ్ల విరామం తర్వాత రిలయన్స్ రిటైల్ భాగస్వామ్యంతో ఈ బ్రాండ్ మళ్లీ భారత్‌లోకి అడుగుపెట్టనుంది. దేశీయంగా ఈ బ్రాండ్ కార్యకలాపాలన్నీ రిలయన్స్ రిటైలే చూడనుంది. షెయిన్ ఎలాంటి పెట్టుబడులూ పెట్టడం లేదు. కంపెనీ లాభాల్లో వాటా మాత్రమే లైసెన్సు ఫీజుగా రిలయన్స్ చెల్లించనుంది. డేటా కూడా దేశీయంగానే స్టోర్ చేస్తారు. దీనిపై షీయెన్‌కు ఎలాంటి కంట్రోల్ ఉండదు. దేశీయంగా ఫాస్ట్ ఫ్యాషన్ మార్కెట్ వేగంగా వృద్ధి చెందుతోంది.

# రాష్ట్రానికి ఆర్థిక సాయం చేసి ఆదుకోండి

### ఎపికి బడ్జెట్‌లో కేటాయింపులు పెంచండి
### రాష్ట్ర పునర్నిర్మాణానికి తోడ్పాటు అందించండి
### విబజన సమస్యలపైనా దృష్టి సారించండి
### ప్రధాని మోడీ, కేంద్రమంత్రులకు సిఎం చంద్రబాబు వినతి
### బిజబిజీగా ఢిల్లీ పర్యటనలో చంద్రబాబు



**న్యూఢిల్లీ,జూలై4 (జనంసాక్షి):** కష్టాల్లో ఉన్న రాష్ట్రానికి ఆర్థిక సాయం కోరడంతో పాటు మౌలిక వసతుల కల్పన, అమరావతి నిర్మాణం, పోలవరం పూర్తి చేయడానికి తోడ్పాటు అందించాలని సిఎం చంద్రబాబు ప్రధాని మోడీని, మంత్రులను కోరారు. అనంతపురం-అమరావతి ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణంతో పాటు, కీలక రహదారుల మరమ్మతులు, పట్టణ, గ్రామీణ పేదల ఇళ్లు, జల్‌జీవన్ మిషన్ కింద ఇంటింటికీ తాగునీటి సరఫరా వంటి ముఖ్యమైన అంశాలపై విజ్ఞప్తులు చేశారు. దిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. ప్రధాన మంత్రి నరేంద్రమోదీతో సమావేశమయ్యారు. ఈనెల చివరి వారంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టనున్న వేళ రాష్ట్ర అవసరాలను ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రానికి ఆర్థిక సాయం సహా, రాష్ట్ర పునర్‌నిర్మాణానికి అవసరమైన సహకారంపై చర్చించారు. గత ప్రభుత్వం విధ్వంసంతో రాష్ట్రం ఎదుర్కొంటున్న ఇబ్బందుల్ని ప్రధాన మంత్రికి నివేదించారు. ప్రధానితో సమావేశానికి ముందు కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్‌ను కలిసిన సీఎం.. ఆ తర్వాత మరికొందరు మంత్రులను కలిసి వినతులు సమర్పించారు. కేంద్ర మంత్రులు కె.రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, శ్రీనివాస వర్మ, రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్, బీసీ జనార్ధన్‌రెడ్డితో పాటు పలువురు ఎంపీలు చంద్రబాబు వెంట ఉన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో సుమారు అరగంట పాటు సమావేశం జరిగింది. ఏపీకి సంబంధించిన పలు కీలక అంశాలపై ఇరువురు చర్చించినట్లు తెలుస్తోంది. పోలవరం,అమరావతి నిర్మాణానికి కేంద్ర నుంచి ఆర్థిక సాయాన్ని అందించాలని బాబు కోరినట్లు సమాచారం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఆయనకు వివరించారు. విభజన హామీల అమలుతో పాటు పోలవరం నిర్మాణం, మౌలిక వసతుల కల్పన, ప్రాజెక్టుల మంజూరుపై చర్చించారు. అలాగే, కేంద్ర బడ్జెట్‌లో నిధుల కేటాయింపు, పారిశ్రామిక రంగాలకు రాయితీ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు సహకారం అందించాలని కోరారు. దాదాపు అరగంట పాటు సాగిన సమావేశంలో చంద్రబాబు డిమాండ్లపై ప్రధాని సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. అంతకు ముందు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌తో భేటీ అయిన చంద్రబాబు.. వివిధ అంశాలపై మాట్లాడారు. మధ్యాహ్నం కేంద్ర మంత్రులు అమిత్ షా, నితిన్ గడ్కరీ, శివరాజ్ సింగ్ చౌహాన్‌తో సమావేశం అయ్యారు. సాయంత్రం కేంద్రమంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్, హర్దీప్ సింగ్ పురీతో భేటీ అవుతారు. ఇదిలావుంటే సీఎం చంద్రబాబు శుక్రవారం ఉదయం 9 గంటలకు నీతి ఆయోగ్ సీఈవో సుబ్రహ్మణ్యం, ఉదయం 10 గంటలకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఉదయం 10:45 గంటలకు కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా, మధ్యాహ్నం 12:30 గంటలకు కేంద్ర మంత్రి అథవాలేతో భేటీ అవుతారు. అనంతరం పలువురు పారిశ్రామికవేత్తలతో పాటు జపాన్ రాయబారితో సీఎం భేటీ అవుతారు. సాయంత్రం ఢిల్లీ నుంచి హైదరాబాద్ చేరుకుంటారు. అటు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సైతం ఢిల్లీలో పర్యటిస్తున్నారు. గురువారం మధ్యాహ్నం ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. ఆయనతో పాటు కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఇతర కేంద్ర మంత్రులను సైతం కలవనున్నారు. రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ నిధులు సహా విభజన హామీల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాల్సిందిగా విజ్ఞప్తి చేయనున్నారు. ఈ నెల 6న ఇరు రాష్ట్రాల సీఎంల భేటీ సందర్భంగా విభజన హామీలు, పెండింగ్ అంశాలు చర్చించనున్న క్రమంలో ఈ అంశాన్ని కూడా ప్రధాని దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలుస్తోంది. సీఎం రేవంత్‌తో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సైతం ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం ఢిల్లీకి వచ్చిన చంద్రబాబు.. శుక్రవారం కూడా పలువురు కేంద్ర పెద్దలను కలిసి ఏపీకి చెందిన అంశాలపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఏపీ పునర్ నిర్మాణం, కేంద్రం మద్దతు సహకారం ఎజెండాగా చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటన సాగుతోంది.ఇదిలావుంటే విజయవాడ తూర్పు బైపాస్ రోడ్డుకు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అనుమతి ఇచ్చినట్లు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ వెల్లడించారు. రెండ్రోజుల ఢిల్లీ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పలువురు కేంద్రమంత్రులను కలుస్తున్నారు. అందులో భాగంగా కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో భేటీ అయ్యినట్లు ఎంపీ తెలిపారు. చంద్రబాబు నిర్వహించిన సమావేశంలో రాజధాని అవుటర్ రింగ్ రోడ్డు సహా ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ నుంచి నిడమానూరు.వరకు ఫ్లై ఓవర్ ఏర్పాటుకు కేంద్ర మంత్రి పచ్చజెండా ఊపినట్లు ఎంపీ చెప్పారు. వీటన్నింటిపై త్వరలోనే ఆదేశాలు రానున్నట్లు కేశినేని శివనాథ్ చెప్పుకొచ్చారు.

# గంజాయి నిర్మూలనకు ప్రత్యేక విభాగం

### యాంటీ నార్కోటిక్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు
### ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు
### వందరోజుల ప్రణాళికతో ముందుకు
### తాత్కాలిక, దీర్ఘకాలిక ప్రణాళికలు అమలు
### లోతుగా చర్చించిన కేబినేట్ సబ్‌కమిటీ
### నిర్మూలనకు కఠినంగా వ్యవహరిస్తామన్న హోంమంత్రి అనిత



**అమరావతి,జూలై4(జనంసాక్షి):** గంజాయి కట్టడికి కఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఠిన చర్యలకు దిగుతోంది. గంజాయి నివారణపై ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ గురువారం సమావేశమై చర్చించింది.. బోర్డర్లల్లో చెక్ పోస్టులను పటిష్టం చేయాలని అధికారులకు మంత్రివర్గ ఉపసంఘం సూచించింది. గంజాయి సాగుని అరికట్టేలా చర్యలు చేపట్టాలని మంత్రులు అన్నారు. గంజాయి సాగు చేసే పేదలు, గిరిజనులకు ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది కేబినెట్ సబ్ కమిటీ.. ఇగంజాయి సాగు చేయాలని గిరిజనులను కొందరు ప్రోత్సహిస్తున్నారని మంత్రి అనిత మండిపడ్డారు.. పేద గిరిజనులు కాఫీ సాగు వైపు కాకుండా.. గంజాయి సాగు వైపు మళ్లించేలా కొందరు ప్రలోభాలకు గురి చేస్తున్నారని.. గత ప్రభుత్వం సెబ్ ఏర్పాటు చేసినా గంజాయితో పాటు ఇసుక, ఎర్ర చందనం అక్రమ రవాణ బాధ్యతలు కూడా సెబ్ కే కేటాయించారని ఆరోపించారు.అయితే, గంజాయి నివారణకు కఠిన చర్యలు తీసుకుంటాం అని ప్రకటించారు మంత్రి అనిత.. యాంటీ నార్కోటిక్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తాం అన్నారు. ఐజీ స్థాయి అధికారి పర్యవేక్షణలో ఏర్పాటు చేస్తామని.. గంజాయి కట్టడికి.. ఫిర్యాదులు చేయడానికి టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. గంజాయికి బాధితులకు డి-ఎడిక్షన్ సెంటర్లపై ఫోకస్ పెడతాం. సరైన ఉపాధి, విద్యా సౌకర్యం లేకపోవడం వల్ల గిరిజన యువత పక్కదారి పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. 80 శాతం గిరిజనులే గంజాయి క్యారియర్లుగా ఉన్నారు. జైళ్లల్లో 15 ఏళ్ల నుంచి గంజాయి రవాణా చేసిన గిరిజన యువకులు ఉన్నారు. గంజాయిని ప్రొత్సహిస్తోన్న కింగ్ పిన్ల మీద ఫోకస్ పెడతాం అని హెచ్చరించారు. 100 రోజుల్లో గంజాయిని వీలైనంత వరకు కట్టడి చేసేలా ప్రణాళిక సిద్ధం చేస్తాం. గంజాయిని అరికట్టేలా పొరుగు రాష్ట్రాల సీఎంలతో మాట్లాడేందుకు కార్యాచరణ సిద్ధమవుతాం అన్నారు. కరోనా ఉన్న రెండేళ్ల కాలంలో అప్పటి ప్రభుత్వం గంజాయి కట్టడిని పూర్తిగా వదిలేసిందని విమర్శించారు.. ఏడేళ్ల బాలుడు కూడా గంజాయి వినియోగించే పరిస్థితి.. అందుకే మేం సీరియస్ గా తీసుకున్నాం. డిపార్ట్‌మెంట్‌లో కూడా ఇంటర్నల్ ఇంటెలిజెన్స్ పెట్టుకుంటాం. గంజాయి సాగు విషయంలో ఏ పార్టీ వాళ్లు ఉన్నా ఊపేక్షించం.. కఠిన చర్యలు ఉంటాయి. గంజాయిపై ప్రభుత్వం యుద్ధం మొదలైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్రంలో గంజాయి నిర్మూలనకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపుడి అనిత వెల్లడించారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో గంజాయి నియంత్రణకు ఏర్పాటుచేసిన ఉపసంఘం సమావేశం అయ్యింది. మంత్రులు అనిత, సంధ్యారాణి, లోకేశ్ తదితరులు, అధికారులు చర్చించారు. గంజాయి నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. అనంతరం మంత్రి అనిత మీడియాతో మాట్లాడారు. ఇదివరకు స్పెషల్‌ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరోకు అనేక బాధ్యతలు అప్పగించడం వల్ల గంజాయిపై ప్రత్యేక దృష్టిని సారించలేదని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం యాంటీ నార్కోటిక్ టాస్క్‌ఫోర్స్ ను ఏర్పాటు చేయాలని కమిటీ నిర్ణయించిందని వెల్లడించారు. ఇందులో రాష్ట్రస్థాయిలో ఐజీ స్థాయి అధికారిని, జిల్లా స్థాయిలో ఎస్పీని నియమించి వారికి ప్రత్యేక సిబ్బందిని అందజేసి పదిరోజుల్లో కార్యచరణ ప్రారంభిస్తామని అన్నారు. ప్రస్తుతం గంజాయి నిర్మూలనకు జిల్లా స్థాయిలో ఉన్న టోల్ ఫ్రీలు కాకుండా రాష్ట్రస్థాయిలో ఒకే టోల్ ఫ్రీ నంబర్‌ను వారం రోజుల్లో ఏర్పాటు చేస్తామని ఆమె వివరించారు. గంజాయి విక్రయిస్తున్న వారినే కాకుండా సరఫరా చేస్తున్న వారిపై , సాగు చేస్తున్న వారిపై దృష్టిని సారిస్తామని ఆమె అన్నారు. గంజాయి నిర్మూలనకు వందరోజుల పాక్షిక ప్రణాళిక, రెండు సంవత్సరాల్లో పూర్తిగా నిర్మూలనకు లాంగ్ టర్మ్ ప్రణాళికను రూపొందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రజలు గంజాయి నిర్మూలన సామాజక బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ నిర్మూలన కంటే నియంత్రణ దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో పలువురు మంత్రులు, అధికారులు పాల్గొన్నారు.

జనంసాక్షి

# జాతీయం అంతర్జాతీయం

## విశాఖ వైకాపా భేటీలో ఓటమిపై పోస్ట్‌మార్టమ్

### 8న ఘనంగా వైఎస్ జయంతి వేడుకలు
### వెల్లడించిన మాజీమంత్రి అమర్‌నాథ్

**విశాఖపట్టణం,జూలై4 (జనంసాక్షి):** కూటమి ప్రభుత్వ హనీమూన్ ముగిసిన తర్వాత మా యాక్షన్ మొదలు పెడతామని మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత తొలిసారిగా విశాఖ ఎండాడలోని వైసీపీ కార్యాలయంలో గురువారం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఎన్నికల్లో వైఫల్యాలు, నేతల తీరుపై చర్చించారు. అలాగే వైఎస్‌ఆర్ జయంతి నిర్వహణపై కూడా చర్చించారు.అనంతరం గుడివాడ అమర్‌నాథ్ మీడియాతో మాట్లాడుతూ.. ఈ నెల 8వ తేదీన ప్రపంచవ్యాప్తంగా వైఎస్‌ఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఎన్నికల ఫలితాలపై ఇప్పటికే వైఎస్ జగన్ సమీక్ష మొదలుపెట్టారని చెప్పారు. నియోజకవర్గ స్థాయిలో నాయకులతో సమావేశాలు పెట్టే ఆలోచన చేస్తున్నామని తెలిపారు. ఓటమికి గల కారణాలను విశ్లేషించు కుంటున్నామని పేర్కొన్నారు. వైసీపీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడుతుందని పేర్కొన్నారు. ప్రజలకు అండగా వైఎస్ జగన్ నిలబడతారని స్పష్టం చేశారు. వైసీపీ కార్యకర్తలు, నాయకుల కష్టాలను వైఎస్ జగన్ దృష్టికి తీసుకెళ్తామని గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. మేనిఫెస్టోలని 99 శాతం హామీలను అమలు చేసిన వైసీపీపై ప్రజల్లో అభిమానం ఉందని తెలిపారు. కూటమి ప్రభుత్వం హనీమూన్ ముగిసిన తర్వాత తమ యాక్షన్ ఉంటుందని స్పష్టంచేశారు.

## ఇవిఎంలు ధ్వంస చేసిన వ్యక్తికి పరామర్శలా

### హెలికాప్టర్‌లో వెళ్లి మరీ పలకరింపులా
### జగన్‌పై హోంమంత్రి అనిత విమర్శలు

**అమరావతి,జూలై4(జనంసాక్షి):** ఈవీఎం ధ్వంసం, హత్యాయత్నం కేసులో అరెస్ట్ అయి నెల్లూరు సెంట్రల్ జైలులో ఉన్న మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కలవడంపై హోంమంత్రి అనిత ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈవీఎం పగులగొట్టి మాజీ ఎమ్మెల్యే జైలుకు వెళ్తే ఆయన్ను పరామర్శ చేయడానికి జగన్ రూ.25 లక్షలు ఖర్చు పెట్టి మరీ వెళ్ళారని ఎద్దేవా చేశారు. ప్రతిపక్షంలోకి వచ్చాక జైల్లో ఉన్న పిన్నెల్లిని హెలికాప్టర్‌లో వెళ్లి మరీ పరామర్శించారన్నారు.ములాఖత్ లు ముగిసిన తర్వాత కూడా మానవతా దృక్పథంతో జగన్‌కు అనుమతి ఇచ్చామని చెప్పుకొచ్చారు. అనుమతి వచ్చే అవకాశం లేదని తెలిసి కూడా జగన్ వెళ్లారంటే గొడవ పెట్టుకోవడానికే అని మండిపడ్డారు. జైలు నుంచి బయటకొచ్చిన జగన్ ఏదేదో మాట్లాడారన్నారు. ములాఖాత్‌లపై జైళ్ల ఐజీ నుంచి కూడా నివేదిక తెప్పించుకుని పరిశీలిస్తామన్నారు. తనపైప కూడా గత ప్రభుత్వం అట్రాసిటీ కేసులు పెట్టిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో అక్రమంగా పెట్టిన కేసులపై విచారణ చేస్తామని తెలిపారు. న్యాయపరంగా చర్చించి తదుపరి నిర్ణయం తీసుకుంటామని హోంమంత్రి అనిత వెల్లడించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
05.07.2024

## శ్రీపాదరావు సేవలు మరువలేనివి

**స్మారక విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్ బాబు**



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గంలోని మహాదేవపూర్ మండల ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాద రావు స్మారక విగ్రహాన్ని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆవిష్కరించారు. అనంతరం శ్రీపాద స్మారక విగ్రహానికి మంత్రి శ్రీధర్ బాబు పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు.

**విద్యుత్తులైన్స్ ఏర్పాటు చేయాలని వినతి**

పెద్దపల్లి రామగిరి మండలం లద్నాపూర్ గ్రామములో ఎస్సీ కాలనీ, గ్రామపంచాయతీ వెనకాల కొత్తగా చేపట్టిన గృహ నిర్మాణాలకు కరెంటు లైన్ నూతనంగా ఏర్పాటు చేయాలని ఐటీ మినిస్టర్ దుద్దిల్ల శ్రీధర్ బాబు ని గ్రామస్తులు కోరారు. వెంటనే స్పందించి కరెంటు ఏఈ కి ఫోన్ చేసి ఎస్టిమేషన్ కాపీ నా ఆఫీస్ కు పంపండి నేను నా నిధుల నుండి ఎమ్మెల్యే ఫండ్స్ ను రిలీజ్ చేసి మీకు పంపుతానని తెలుపడం జరిగింది. తాము అడిగిన వెంటనే స్పందించి విద్యుత్తు లైన్లో ఏర్పాటుకు చర్యలు చేపట్టిన మంత్రికి గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.

## ఈవీఎంలను పరిశీలించిన కలెక్టర్

**నిజామాబాద్, బ్యూరో,జులై 04 (జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం సందర్శించారు. త్రైమాసిక తనిఖీలలో భాగంగా ఈవీఎం గోడౌన్ ను పరిశీలించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ ను తెరిపించి, బ్యాలెట్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను పరిశీలించారు. పార్లమెంటు ఎన్నికలు ముగిసిన మీదట గోడౌన్ లో భద్రపరిచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వివరాల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

## ఆసుపత్రిలో కలెక్టర్ తనిఖీ

**జగిత్యాల బ్యూరో, జూలై 04,(జనంసాక్షి):** ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి ఆసుపత్రి రికార్డులను, పరిసరాలను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పరిశీలించారు. గురువారం రోజున కోడిమ్యాల మండలంలో ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి ఓ.పి సేవలు, ఆన్ లైన్ రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలో ప్రసూతి సేవలను, వైద్య సేవలను మెరుగు పరచాలని, డాక్టర్లు సమయ పాలన పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట జగిత్యాల ఆర్ డి ఓ మధుసుధన్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి సమియుద్దీన్, సంబంధిత అధికారులు, ఎమ్మార్వో, ఎంపీడీఓ, మున్సిపాలిటీ సిబ్బంది, వివిధ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పదవి లేకున్నా ప్రజాసేవలో ముందుంటా...

**మాజీ జెడ్పిటిసి రవి..**



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** రాష్ట్ర వ్యాప్తంగా జడ్పిటిసిల పదవి కాలం గురువారంతో ముగిసింది. ఈ సందర్భంగా వేములవాడ అర్బన్ మండల జడ్పిటిసిని అనుపురం గ్రామస్తులంతా కలిసి ఆయన గజమాలతో సన్మానించి స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ నాయకుడు పదవి విరమణ చేసినంత మాత్రాన బాధ్యత ముగిసినట్లు కాదని పదవి ఉన్నా లేకున్నా ప్రజలకు మీ సేవలు అవసరమన్నారు. గడిచిన ఐదు సంవత్సరాలలో మీ సేవలు అందరికీ గుర్తుండిపోతాయన్నారు. వారు ఇంకా ఉన్నతమైన పదవులను అధిరోహించి అణుపురం గ్రామానికి కాకుండా వేములవాడ అర్బన్ మండలానికి మరిన్ని సేవలను అందించాలని ఆకాంక్షించారు. మీరు చేసే ఏ పనిలో అయిన గ్రామస్తులంతా కలిసి మీకు వెన్నుదన్నుగా ఉంటామన్నారు. అనంతరం మ్యాకల రవి మాట్లాడుతూ మండలానికి సేవ చేసే అవకాశం కల్పించిన మాజీ ఎమ్మెల్యే రమేష్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనుపురం గ్రామస్తులు సహకారంతోనే ప్రస్తుతం ఈ స్థాయిలో ఉన్నారని, పదవి లేకున్నా ప్రజాసేవలో ముందుంటానన్నారు. తనకు వెన్నంటే ఉండి ప్రతి పనిలో సహకరించిన తాజా మాజీ సర్పంచ్ కొండపల్లి వెంకట రమణ రావు కు గ్రామపంచాయతీ పాలక వర్గానికి గ్రామంలోని సంఘ సభ్యులకు, గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

# అధైర్యపడొద్దు..అండగా ఉంటాం

**నేత కార్మికులు ఎట్టిపరిస్థితుల్లోనూ ఆత్మస్థైర్యం కోల్పోవద్దు**

- చేతినిండా పని కల్పించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి
- టెక్స్ టైల్ పార్కులో యజమానులతో ఆది శ్రీనివాస్, ప్రభుత్వ విప్‌సమావేశం



**రాజన్న సిరిసిల్ల బ్యూరో, జూలై 4(జనంసాక్షి):**
నేత కార్మికులు ఆత్మస్థైర్యం కోల్పోవద్దని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలంలోని బద్దేనపల్లి టెక్స్ టైల్ పార్కులో యజమానులతో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విప్ టెక్స్ టైల్ పార్కులో ప్రస్తుత పరిస్థితి ఏమిటి? ఎన్ని పరిశ్రమల్లో క్లాత్ ఉత్పత్తి అవుతుంది? ఎందరికి ఉపాధి కల్పిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. అనంతరం టెక్స్ టైల్ పార్కులోని ఒక పరిశ్రమలో క్లాత్ ఉత్పత్తి విధానాన్ని పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. సిరిసిల్లాలోని నేత కార్మికుల సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. కార్మికులకు ఉపాధి చేతి నిండా పని కల్పించడమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని వివరించారు. ఈ క్రమంలో టెక్స్ టైల్ పార్కులోని యజమానులతో సమీక్షా సమావేశం నిర్వహించామని పేర్కొన్నారు. నేత కార్మికుల సమస్యలపై సమగ్రంగా అధ్యయనం చేసిన తరువాతనే పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ఆలోచన చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు యజమానులు మాట్లాడారు. తమకు విద్యుత్ బిల్లులో 50 శాతం సబ్సిడీ ఇవ్వాలని, పరిశ్రమల ఏర్పాటుకు ఎన్ఓసీ ఇప్పించాలని, కామన్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని తదితర అంశాలను విప్ దృష్టికి వారు తీసుకెళ్లారు. దీంతో విప్ స్పందిస్తూ ఈ విషయాలన్నీ సీఎం రేవంత్ రెడ్డి, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్ళి చర్చిస్తామని స్పష్టం చేశారు. నేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకం కాదని, యజమానులకు సైతం బకాయిలు విడతల వారీగా విడుదల చేయిస్తున్నామని తెలిపారు. నేత కార్మికుల సమస్యలు, భవిష్యత్ కార్యాచరణ పై చర్చించేందుకు త్వరలో అన్ని సంఘాల నాయకులు, కార్మికులు, యజమానులు, ఆసాములతో సమావేశం ఏర్పాటు చేస్తామని ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. సమావేశంలో చేనేత జౌళి శాఖ ఆర్ డీడీ వెంకట్రావు, ఏడీ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ విద్య

**పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



మంథని, (జనంసాక్షి ) : పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని ఎక్లాస్పూర్ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలను గురువారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సందర్శించారు. పాఠశాలకు 11 కె.వి లైన్ కు చుట్టూ ఫెనిషింగ్, గ్రౌండ్ లో మట్టి, బయట నుండి వచ్చే వాటర్ పోవుటకు డ్రైనేజీ, జెడ్పి నిదుల నుంది 15 లక్షలు మంజూరు చేసి పూర్తి కానీ తరగతి గదులను పూర్తి చేయుటకు ఆదేశాలు జారీ చేశారు. ఆయన వెంట డిఇఓ మాధవి, ఎంఈఓ పాఠశాల హెచ్ఎం జ్యోతి ,సిబ్బంది రవి దొమ్మటి, సంతోష్ పాల్గొన్నారు.

**స్యాండ్ ట్యాక్సీ ప్రారంభం**

మంథని అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో జూలై 5న ఉదయం 7 గంటల నుంచి ఆన్లైన్ స్యాండ్ ట్యాక్సీ ఇసుక విధానాన్ని ప్రారంభిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మంథని మండలం విలోచవరం గ్రామంలోని ఇసుక రీచ్ నుంచి స్యాండ్ టాక్సీ విధానాన్ని మంథని అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ప్రారంభిస్తున్నామని, మంథని పరిధిలో ఇసుక అవసరమున్న వినియోగదారులు ఆన్ లైన్ మన ఇసుక వాహనం పోర్టల్ ద్వారా బుక్ చేసుకోవాలని, ఒకరోజు లోపల ఇసుక అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మంథనిలో ప్రైవేట్ వాహనాల ద్వారా ఇసుక సరఫరా చేయడానికి వీలులేదని స్యాండ్ ట్యాక్సీ ద్వారా మాత్రమే ఇసుక పొందాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

**వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ను సందర్శన**

పెద్దపల్లి జిల్లా మంథని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఉన్న మంథని ఎం.ఎల్.ఎస్ పాయింట్ ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎం.ఎల్.ఎస్ పాయింట్ వద్ద జిల్లా కలెక్టర్ స్టాక్ రిజిస్టర్, ఇష్యూ రిజిస్టర్, గూడ్స్ రిజిస్టర్ రికార్డులను, ఆన్ లైన్ రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలకు, అంగన్వాడీ కేంద్రాలకు బియ్యం సరఫరా విధానాన్ని కలెక్టర్ ఆరా తీశారు. స్టేజ్ 2 కాంట్రాక్టర్ ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు, అంగన్వాడీ కేంద్రాలకు బియ్యం సరఫరా చేస్తున్నామని, రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్ వారు ఎం.ఎల్.ఎస్ పాయింట్ కు వచ్చి ఈపాస్ యంత్రం ద్వారా స్టాక్ తీసుకుని వెళ్తారని ఎం.ఎల్.ఎస్. పాయింట్ అధికారి డిప్యూటీ తహసిల్దార్ టి.మీనా భాయ్ కలెక్టర్ కు వివరించారు.

# ఏసీబీ వలలో అవినీతి అధికారులు

**ఏసీబీకి పట్టుబడ్డ ఇద్దరు ఉద్యోగులు**



**కరీంనగర్ బ్యూరో, జులై 03 (జనం సాక్షి)** ప్యాడి సెంటర్ నిర్వహణలో తనకు రావాలసిన 91 లక్షల కమిషన్ డబ్బుల కోసం పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన రాజు యాదవ్ డి.సి.ఎం.ఎస్ మేనేజర్ వేంకటేశ్వర రావును సంప్రదించగా 15 లక్షలు లంచం డిమాండ్ చేశారు. దీంతో అతను చేసేదేమిలేక ఏసిబి అధికారులను సంప్రదించారు. వారి సూచనల మేరకు డి.సి.ఎం.ఎస్ కార్యాలయంలో లక్ష రూపాయల లంచం తీసుకుంటుండగా డి.సి.ఎం.ఎస్ మేనేజర్ వేంకటేశ్వర రావు, క్యాషియర్ కుమారస్వామిలను ఏసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. వారి వద్ద నుంచి లక్ష రూపాయల నగదు సీజ్ చేశారు. ఫింగర్ ప్రింట్ టెస్టు రిపోర్ట్ కూడా పాజిటివ్ వచ్చింది. బాధితుడు రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని వలపన్ని లక్ష రూపాయల లంచం తీసుకుంటుండగా మేనేజర్ వేంకటేశ్వర రావు, క్యాషియర్ కుమారస్వామిలను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నమని ఏసిబి డీఎస్పీ రమణమూర్తి తెలిపారు. వీరిద్దరినీ ఏసిబి కోర్టులో హాజరు పరుస్తామన్నారు.

## ఆర్ఓబిని త్వరగా పూర్తిచేయాలి

**నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్**



**కరీంనగర్ బ్యూరో, జులై 03 (జనం సాక్షి)**
అర్థాంతరంగా నిలిచిపోయిన తీగలగుట్టపల్లి ఆర్ఓబి నిర్మాణ పనులు తిరిగి ప్రారంభం కావడంతో ఒకటో డివిజన్ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ గురువారం రోజున స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అర్థాంతరంగా నిలిచిపోయిన ఆర్ఓబి పనుల విషయాన్ని ఇటీవల స్థానిక ఎంపీ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకువెళ్లి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ విషయంలో సానుకూలంగా స్పందించిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అధికారులతో మాట్లాడి ఆర్ఓబి నిర్మాణ పనులు వెంటనే మొదలుపెట్టడానికి చర్యలు తీసుకోవాలని, అక్కడి ప్రాంతంలో గుంతల రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరడంతోనే మళ్లీ నిర్మాణపనులు మొదలుపెట్టారన్నారు. తిరిగి ప్రారంభమైన ఆర్ఓబి పనులను పరిశీలించడానికి , స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి రావడం జరిగిందన్నారు. ఇక్కడి ప్రాంతంలో జటిలంగా ఉన్న ఆర్ఓబి సమస్యను పరిష్కరించిన, పనులను ప్రారంభించడానికి సహకరించిన కేంద్ర హోం శాఖ మంత్రి బండి సంజయ్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు ఒడ్నాల కోటేశ్వర్, కైలాస నవీన్, గాండ్ల నరేష్, జి. వీరన్న, సురేందర్ రెడ్డి, జె.కర్ణాకర్, కె.సత్యనారాయణ, ప్రవీణ్ పాల్గొన్నారు.

## శాంతి నెలకొల్పేందుకు కృషి చేయాలి

ఎస్.జైశంకర్ భేటీ అయ్యారు. భారత్-చైనా సరిహద్దులో, ముఖ్యంగా లద్దాఖ్‌తోపాటు వాస్తవాధీన రేఖ వెంబడి నెలకొన్న వివాదాల పరిష్కార మార్గాలపై ఇరువురు నేతల బృందం చర్చించింది."ఎల్ఏసీని గౌరవించడం, సరిహద్దులో శాంతిని నెలకొల్పడం ఎంతో అవసరం. పరస్పర గౌరవం, పరస్పర మనోభావాలు, పరస్పర ప్రయోజనాలు అనే మూడు అంశాలు ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలను నిర్దేశిస్తాయి' అని విదేశాంగ మంత్రి జై శంకర్ 'ఎక్స్'లో పోస్టు చేశారు. వీటితోపాటు సరిహద్దులో నెలకొన్న ఇతర సమస్యలపైనా వీలైనంత త్వరగా పరిష్కరించుకోవాలన్నారు

# బంద్ విజయవంతం

నీట్‌పరీక్ష, ఎన్‌టిఎ ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. పిడిఎస్‌యు రాష్ట్ర కోశాధికారి సురేష్, ఎన్ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు సందీప్,బి వై ఎం రాష్ట్ర కార్యదర్శి విఠల్ ఆధ్వర్యంలో బంద్ విజయంతమైంది సైదాపూర్‌లో ఏఐఎస్ఎఫ్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ ఆధ్వర్యంలో విద్యా సంస్థల బంద్ నిర్వహించారు.రుద్రంగి మండల కేంద్రంలో ఎన్ఎస్‌యూఐ అఖిలపక్షం విద్యార్థి సంఘల పిలుపు మేరకు జిల్లా ప్రధాన కార్యదర్శి దిలీప్ ఆధ్వర్యంలో బంద్ చేపట్టారు సిరిసిల్లలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్, ఏఐ ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అంగూరి రంజిత్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు సాయిప్రసాద్ పాల్గొన్నారు.'ఖని'లో దేశవ్యాప్త విద్యా సంస్థల బంద్ విజయవంతమైంది. విద్యార్థి,యువజన సంఘం నాయకులు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి బైరిమల దుర్గాప్రసాద్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కొంటూ సాగర్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన ప్పటి నుండి ఎటువంటి పరీక్షలు నిర్వహించిన ఆ పోటీ పరీక్షల పేపర్లు లీక్ అవ్వడం విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తున్నారని మండిపడ్డారు.కోనరావుపేట మండల కేంద్రంలో ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ పిలుపు మేరకు నీట్ పరీక్ష రద్దు చేసి మళ్ళీ నిర్వహించాలని విద్య సంస్థల బంద్ చేయడం జరిగింది. ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు రాజూరి వెంకటేష్ ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు రాకేష్ విద్యార్థి సంఘాల నాయకులు పౌల్,రాజు, వినయ్, రంజిత్,సృజన్, రాహుల్ పాల్గొన్నారు



గోదావరిఖనిలో..



కామారెడ్డిలో..



కోనరావుపేటలో..



రుద్రంగిలో..



సైదాపూర్‌లో..

# తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య

**త్యాగశీలికి ఊరూరా ఘన నివాళులు**



మంథనిలో..

తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్యలని వక్తలు పేర్కొన్నారు. మహనీయుడి వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు. కామారెడ్డిలో కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కలెక్టర్ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. జగిత్యాలలో భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కణిక కొమురయ్య జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. కలెక్టరేట్ సమీకృత సముదాయంలో చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ముస్తాబాద్ కేంద్రములో వర్ధంతి సందర్భంగా గ్రామ పంచాయతీ ప్రధాన కూడలి వద్ద మండల గొల్ల కుర్మా యాదవ సంఘం అధ్యక్షులు రాగం నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కామ్రేడ్ దొడ్డి కొమురయ్య త్యాగం మరువలేనిదని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. సిరిసిల్లాలోని వాసవి కళ్యాణ మండపంలో వర్ధంతి కార్యక్రమానికి ఆది శ్రీనివాస్ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని గోకుల్ నగర్ కురుమ సంఘం భవనంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా కురుమ సంఘం ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మహనీయులకు అశ్రునివాళి అర్పించారు. దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా మంథని పట్టణంలోని దొడ్డి కొమురయ్య విగ్రహానికి పెద్దపల్లి జెడ్పి చైర్మన్ కుత్త మధుకర్ గురువారం పూలమాల వేసి నివాళులు అర్పించారు. దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శమని అదనపు కలెక్టర్లు జే.అరుణ శ్రీ, జి.వి శ్యామ్ ప్రసాద్ లాల్ తెలిపారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోనిర్వహించిన కార్యక్రమంలో త్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



జగిత్యాలలో..



పెద్దపల్లిలో..



కమాన్‌పూర్‌లో..



కమాన్‌పూర్‌లో..



ముస్తాబాద్‌లో..



సిరిసిల్లలో..

# ముగిసిన రైతుబంధు సభలు

- సాగులో ఉన్న ఐదెకరాల భూమికే ఇవ్వాలి
- తీర్మానించిన సమావేశాలు

ఊరూరా కొద్దిరోజులుగా రైతుబంధుపై నిర్వహిస్తున్న సమావేశాలు గురువారంతో ముగిశాయి. మెజారిటీ సమావేశాలు సాగులో ఉన్న ఐదెకరాల భూమికే రైతుబంధు ఇవ్వాలని తీర్మానించాయి.ముస్తాబాద్‌లో వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ తన్నీరు ఆధ్వర్యంలో రైతు భరోసా బతుకమ్మపై ప్రజా సేకరణ కార్యక్రమం నిర్వహించారు జిల్లా సహకార అధికారి బుద్ధ నాయక్ పరిధిలో రైతులంతా ఐదు ఎకరాల లోపు రైతులకు సాగులో ఉన్నటువంటి వారికే బోనస్ ఇవ్వాలని తీర్మానించారు సైదాపూర్‌లో విశాల సహకార పరపతి సంఘం లిమిటెడ్ వెన్నంపల్లి సంఘ కార్యాలయంలో అధ్యక్షులు బిల్లా వెంకట్ రెడ్డి అధ్యక్షతన రైతు బంధు- రైతు భరోసా కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. బోధన్‌లో రైతుబంధు ప్రత్యేక మహాజన సభలు ముగిశాయి పట్టాపాస్‌కు పది ఎకరాల వరకు రైతుబంధు అందించాలని తీర్మానించారు ఈ కార్యక్రమంలో జాడి సహకార సంఘం చైర్మన్ అత్తయ్య, వైస్ చైర్మన్ అన్నుబాయి తదితరులు పాల్గొన్నారు ఎడపల్లిలో రైతులు సాగు భూమికే రైతుబంధు ఇవ్వాలని ఏకగ్రీవంగా తీర్మానాలు చేయడం జరిగిందని జిల్లా సహకార సంఘం అధికారి శ్రీనివాస రావు స్పష్టం చేశారు. ఎడపల్లి, జైతాపూర్‌లలో సభలు నిర్వహించారు వేములవాడలో రైతుల అభ్యున్నతికి కృషి చేయాలని పాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి తెలిపారు. పట్టణంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక మహాజన సభ నిర్వహించారు.రైతుల బాగుకోసం, రైతు బంధు, రైతు భీమా, రైతు భరోసా కల్పించాలని కోరారు. దేశానికి వెన్నుముక రైతేనని, రైతును రాజుగా చూడాలని అన్నారు. పాలకవర్గం సభ్యులు వైస్ చైర్మన్ తుం లక్ష్మీకాంతారావు, డైరెక్టర్లు తోట రాజు, జేసింత, కొండ వెంకటేష్, అమృత, దొబ్బల మల్లేశం, నల్ల సంజీవ రెడ్డి, రొక్కం లచ్చిరెడ్డి, ఉత్కరు సురేందర్ రెడ్డి, గుగులోతు బులవ్వ, దొంతగాని రాజయ్య గౌడ్, చిందనీ రమేష్, రైతులు, ఉన్నారు.




బోధన్‌లో..



ఎడపల్లిలో..



ముస్తాబాద్‌లో..



సైదాపూర్‌లో..



వేములవాడలో..

## ప్రధాని మోదీకి బీసీసీఐ ప్రత్యేక బహుమతి

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని టీమ్ ఇండియా క్రికెటర్లు ఇవాళ కలిసిన విషయం తెలిసిందే. టీ20 ప్రపంచకప్ గెలిచిన అనంతరం స్వదేశానికి చేరుకున్న రోహిత్ సేన.. ఉదయం 11 గంటలకు ప్రధాని నివాసంలో మోదీతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మోదీకి బీసీసీఐ ప్రత్యేక బహుమతి అందించింది. 'నమో' నెంబర్ 1 పేరున్న ప్రత్యేక టీమ్ ఇండియా జెర్సీని అందజేసింది. భారత ఆటగాళ్ల సమక్షంలో బీసీసీఐ సెక్రటరీ జైషా, అధ్యక్షుడు రోజర్ బిన్నీ ఈ జెర్సీని మోదీకి ప్రెజెంట్ చేశారు.




## అల్కారజ్, గాఫ్ ముందంజ

### డబుల్స్‌లోనూ నాగల్‌కు నిరాశ

లండన్: ఇటీవలే ముగిసిన ఫ్రెంచ్ ఓపెన్‌లో సత్తాచాటి టైటిల్ నెగ్గిన నయా స్పెయిన్ బుల్ కార్లొస్ అల్కారజ్ గ్రాస్‌కోర్టులోనూ జోరు కొనసాగిస్తున్నాడు. వింబుల్డన్‌లో డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగిన అల్కారజ్ బుధవారం జరిగిన పురుషుల సింగిల్స్ రెండో రౌండ్‌లో 7-6 (7/5), 6-2, 6-2తో అలెగ్జాండర్ వుకిక్ (ఆస్ట్రేలియా)ను వరుస సెట్లలో ఓడించి మూడో రౌండ్‌కు దూసుకెళ్లాడు. తొలి రౌండ్లో కాస్త ప్రతిఘటించిన వుకిక్ ఆ తర్వాత స్పెయిన్ కుర్రాడి జోరు ముందు నిలబడలేకపోయాడు. డేనిల్ మెద్వెదెవ్ 6-7 (3/7), 7-6(7/4), 6-4, 7-5తో ముల్లర్ (ఫ్రాన్స్)ను చిత్తుచేసి రెండో రౌండ్‌కు చేరాడు. మహిళల సింగిల్స్ రెండో రౌండ్‌లో కోకో గాఫ్ 6-2, 6-1తో టొడొనిను ఓడించింది. పురుషుల సింగిల్స్‌లో తొలి రౌండ్‌లోనే వెనుదిరిగిన భారత ఆటగాడు సుమిత్ నాగల్.. డబుల్స్‌లోనూ నిరాశపరిచాడు. డబుల్స్ తొలి రౌండ్‌లో నాగల్-లజోవిచ్ ద్వయం 2-6, 2-4తో మార్టిన్-మునర్ జోడీ చేతిలో పరాభవం పాలైంది. పురుషుల డబుల్స్ తొలి రౌండ్‌లో రోహన్ బోపన్న, మాథ్యూ ఎబ్డెన్ జోడీ 7-5, 6-4తో హాస్, అరెండ్స్ ద్వయంపై గెలిచి ముందంజ వేసింది.




## ఇదొక గొప్ప గౌరవం

బార్బడోస్ నుంచి పొట్టి ప్రపంచ కప్ ట్రోఫీతో స్వదేశంలో అడుగుపెట్టిన భారత జట్టుకు అభిమానులు నీరాజనాలు పలుకుతున్నారు. ఢిల్లీ విమానాశ్రయంలో దిగడంతో మొదలైన అభినందనల వెల్లువ ఇంకా రెట్టింపు అవుతోంది. వరల్డ్ కప్ ట్రోఫీతో ఉదయం ప్రధాని నరేంద్ర మోడీని కలిసిన భారత జట్టు సభ్యులు తమ విజయానికి దక్కిన గౌరవమర్యాదలను చూసి పొంగిపోతున్నారు. ప్రధాని నివాసంలో బ్రేక్‌ఫాస్ట్.. ఫొటో సెషన్ తర్వాత విరాట్ కోహ్లీ ప్రైమ్ మినిస్టర్ మోడీకి ధన్యవాదాలు తెలిపాడు. అల్పాహారం తర్వాత ప్రధానికి షేక్ హ్యాండ్ ఇస్తూ దిగిన ఫొటోను విరాట్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టాడు. ఆ ఫొటోకు 'గౌరవనీయులైన ప్రధాని నరేంద్ర మోడీ గారిని కలవడం నిజంగా గొప్ప గౌరవం. మమ్మల్ని ప్రధాని నివాసానికి ఆహ్వానించినందుకు థ్యాంక్యూ సర్' అని క్యాప్షన్ రాశాడు.

వరల్డ్ కప్ ట్రోఫీతో ప్రధాని మోడీని కలవడం పట్ల లెగ్ స్పిన్నర్ యజ్వేంద్ర చాహల్ సైతం సంతోషం వ్యక్తం చేశాడు. 'జట్టు సభ్యులతో కలిసి ప్రధాని నరేంద్ర మోడీగారిని కలవడం ఎంతో గర్వంగా ఉంది. ప్రోత్సాహకరమైన మీ మాటలకు ధన్యవాదాలు సర్' అని చాహల్ తన పోస్ట్‌లో వెల్లడించాడు.

## ముంబైలో 'విక్టరీ పరేడ్

పొట్టి ప్రపంచ కప్ ట్రోఫీతో స్వదేశంలో అడుగుపెట్టిన భారత జట్టుకు అడుగడుగునా అపూర్వ స్వాగతం లభిస్తోంది. గురువారం ఉదయం ప్రధాని నరేంద్ర మోడీ నివాసంలో అల్పాహారం ఆరగించిన రోహిత్ బృందం.. ప్రధానితో ఫొటో సంబురంలో పాల్గొంది. అనంతరం అశేష అభిమానుల మధ్య విజయోత్సవ పరేడ్ కోసం భారత జట్టు ముంబైకి బయల్దేరింది. ఈ నేపథ్యంలో నిర్వాహకులు అభిమానులకు ఎలాంటి ఆటంకాలు ఎదురవ్వకూడదనే ఉద్దేశంతో ముందస్తుగా కొన్ని ఆదేశాలిచ్చారు. అవేంటంటే.?
చారిత్రాత్మకమైన ఈ సెలబ్రేషన్స్‌లో పాల్గొనాలనుకునే అభిమానులు మెరైన్ డ్రైవ్‌కు సాయంత్రం 4:30 గంటల లోపే చేరుకోవాలి. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రజా రవాణాను ఆశ్రయించండి. అక్కడికి వచ్చాక అందరూ ప్రొమనెడ్ వైపు మాత్రమే జమ కావాలి. టీమిండియా ఆటగాళ్ల పరేడ్ బస్సు వెనకాలగానీ, బస్సుకు సమీపంగా గానీ ఎవరూ పరుగెత్తకూడదు. రోడ్డు పక్కన ఉన్న స్తంభాలు ఎక్కడం, డివైడర్ల మీద నొల్చోవడం, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం వంటి చర్యలకు ఎవరూ పాల్పడకూడదు. ఇక వాంఖడే స్టేడియంలో భారత జట్టును బీసీసీఐ సత్కరించనుంది. అందరికి ప్రవేశం ఉచితం కాబట్టి.. ఈ వేడుకను కండ్లారా చూడాలనుకునేవాళ్లంతా సాయంత్రం 6:30 గంటలకు ముందే స్టేడియంలో ఉండాలి.
రాత్రి 7:00 గంటలకు బీసీసీఐ పెద్దలు టీమిండియా సభ్యులను, హెడ్‌కోచ్ పదవి కాలం ముగించుకున్న రాహుల్ ద్రవిడ్, ఇతర సహాయక బృందాన్ని సన్మానించనున్నారు. ఇప్పటికే కెప్టెన్ రోహిత్ శర్మ భారీగా ఈ పరేడ్‌కు హాజరవ్వాలని ఫ్యాన్స్‌కు పిలుపు నిచ్చాడు. దాంతో, ముంబైవాసులంతా పెద్ద సంఖ్యలో వరల్డ్ కప్ విజేతలకు స్వాగతం పలికేందుకు సిద్ధమైపోయారు.

## భారత్-పాకిస్థాన్ మ్యాచ్ లాహోర్‌లో




ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ వచ్చే ఏడాది పాకిస్థాన్‌లో జరుగనున్నది. ఫిబ్రవరి 19 నుంచి మార్చి 9 వరకు కొనసాగనున్నది. ఫైనల్ 9న జరుగనుండగా.. ఏదైనా కారణంతో రద్దయితే మార్చి 10న రిజర్వ్ డే నిర్ణయించారు. ఈ టోర్నీ కోసం ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ విండో కోసం ప్రయత్నిస్తున్నది. ఇదిలా ఉండగా.. వచ్చే ఏడాది మార్చి 1న లాహోర్ వేదికగా చిరకాల ప్రత్యర్థి పాక్ ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా భారత్‌తో కీలకమైన మ్యాచ్‌కు పీసీబీ షెడ్యూల్‌ను సిద్ధం చేసింది. అయితే, డ్రాఫ్ట్ షెడ్యూల్‌కు బీసీసీఐ ఇంకా గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు. ఈ విషయాన్ని ఐసీసీ బోర్డు సీనియర్ సభ్యుడు ఒకరు జాతీయ మీడియాకు తెలిపారు.
1996 తర్వాత తొలిసారిగా పాకిస్థాన్ ఐసీసీ ప్రధానమైన టోర్నీకి ఆతిథ్యం ఇస్తున్నది. ఐసీసీ టోర్నమెంట్‌కు పాక్‌కు భారత జట్టును పంపుతుందా? లేదా? అనేది తేలాల్సి ఉంది. ఇప్పటికైతే ఈ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని తెలుస్తున్నది. గతంలో కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతి లభిస్తేనే ఆ దేశానికి జట్టును పంపనున్నట్లు బీసీసీఐ స్పష్టం చేసింది. సమాచారం ప్రకారం.. పీసీబీ చైర్మన్ మొహ్సిన్ నక్వీ 2025 ఛాంపియన్స్ ట్రోఫీకి సంబంధించిన 15 మ్యాచుల షెడ్యూల్‌ను ఐసీసీకి అందజేశారు. ఇందులో భద్రత, రవాణా సంబంధిత కారణాలతో భారత్ మ్యాచులన్నీ లాహోర్‌లోనే నిర్వహించేలా డ్రాఫ్ట్‌ను సిద్ధం చేసింది.
దీనిపై ఐసీసీ బోర్డు సభ్యుడు ఒకరు మాట్లాడుతూ.. 15 మ్యాచుల ఛాంపియన్స్ ట్రోఫీ ముసాయిదాను పీసీబీ సమర్పించిందని తెలిపారు. లాహోర్‌లో ఏడు, కరాచీలో మూడు, రావల్పిండిలో ఐదు మ్యాచులు జరుగుతాయన్నారు. ఇక ఛాంపియన్స్ ట్రోఫీలో పాల్గొనే ఎనిమిది జట్లను రెండుగ్రూపులుగా విభజించారు. పాక్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్‌తో కలిసి భారత్ గ్రూప్-ఏలో ఉన్నది. ఇక గ్రూప్-బీలో ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్, ఆఫ్ఘనిస్థాన్ ఉన్నాయి. ఇటీవల ఐసీసీ ఈవెంట్ ఛీఫ్ క్రిస్ టెట్లీ ఇస్లామాబాద్‌లో పీసీబీ చైర్మన్ నక్వీతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా భద్రతా, ఇతర ఏర్పాట్లపై చర్చించారు.

## కెరీర్ ముగిసినట్టేనా?

### ఇషాన్ కిషన్‌కి మరో భారీ దెబ్బ..



యువ క్రికెటర్ ఇషాన్ కిషన్ ఎంత మంచి ఆటగాడో ప్రత్యేకంగా చెప్పుకోనవసరం లేదు. మూడు ఫార్మాట్లలోనూ (టీ20, వన్డే, టెస్టు) సత్తా చాటి.. భారత జట్టుకి అత్యంత విలువైన ఆటగాడిగా అవతరించాడు. కొన్నిసార్లు తానే సింగిల్ హ్యాండెడ్‌గా జట్టుని గెలిపించిన సందర్భాలూ ఉన్నాయి. అలాంటి ఇషాన్ కెరీర్ ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. బీసీసీఐ సెలక్టర్లు అతనిని జట్టులోకి తీసుకోవడానికి ఏమాత్రం ఆసక్తి చూపించడం లేదని అనిపిస్తోంది. ఇందుకు తాజాగా చోటు చేసుకున్న పరిణామాలే కారణం.
జింబాబ్వేతో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడేందుకు గాను యువ ఆటగాళ్లతో కూడిన భారత జట్టు ఇప్పటికే అక్కడికి వెళ్లింది. అయితే.. ఈ జట్టులో చివరి నిమిషంలో కొన్ని మార్పులు చేయాల్సి వచ్చింది. టీ20 వరల్డ్‌కప్‌లో భాగమైన యశస్వీ జైస్వాల్, శివమ్ దూబే, సంజూ శాంసన్.. బెరిల్ హరికేన్ కారణంగా బార్బడోస్‌లోనే చిక్కుకుపోవడంతో.. వారి స్థానంలో మరో ముగ్గురిని బీసీసీఐ ఎంపిక చేసింది. వారే హర్షిత్ రాణా, జితేష్ షింగ్, సాయి సుదర్శన్. జింబాబ్వేతో జరగబోయే తొలి రెండు మ్యాచ్‌ల్లో వీళ్లు భారత జట్టులో భాగం కానున్నారు. ఐపీఎల్‌లో ఈ ముగ్గురు మంచి ప్రదర్శన కనబరచడం వల్లే.. జట్టులో స్థానం సంపాదించారు.
అయితే.. ఎన్నోసార్లు తానేంటో నిరూపించుకున్న ఇషాన్ కిషన్‌ని ఎందుకు ఎంపిక చేయలేదన్నది ఇక్కడ మిలియన్ డాలర్ ప్రశ్నగా మారింది. సౌతాఫ్రికా టూర్ వరకూ అతడు అన్ని ఫార్మాట్లలోనూ ఆడాడు. కానీ.. ఆ టూర్‌కి విశ్రాంతి అడిగినప్పటి నుంచి ఇషాన్‌కి కొత్త కష్టాలు మొదలయ్యాయి. ఆ టూర్, టీ20 వరల్డ్‌కప్ మధ్య చాలానే జరిగాయి. ముఖ్యంగా.. దేశవాళీ క్రికెట్‌లో ఆడటం లేదని అతనిపై బీసీసీఐ ఫైర్ అయ్యింది. ఐపీఎల్-2024పైనే అతను ఎక్కువ దృష్టి పెట్టాడు. దాంతో.. అతని సెంట్రల్ కాంట్రాక్ట్‌ను బీసీసీఐ రద్దు చేసేసింది. ఇంకా ఇతర పరిణామాల దృష్ట్యా.. బీసీసీఐ సెలక్టర్లు అతనిని పూర్తిగా పక్కన పెట్టేశారు.
క్రీడా వర్గాల సమాచారం ప్రకారం.. ఇషాన్‌ని సెలక్టర్లు ఏమాత్రం పట్టించుకోవడం లేదని తెలుస్తోంది. పొట్టి ఫార్మాట్ ఎంపిక ప్రక్రియలో.. అతడు లిస్టులోనే లేడన్న వాదనలు వినిపిస్తున్నాయి. వికెట్ కీపర్ల జాబితాలో రిషభ్ పంత్ అగ్రస్థానంలో ఉంటే.. ఆ తర్వాత సంజూ శాంసన్, ధృవ్ జురేల్, జితేశ్ శర్మ వరుసగా ఉన్నట్లు తెలిసింది. ఈ నలుగురి తర్వాత ఇషాన్ అని, అంతలా అతని పరిస్థితి దిగజారిందని మాట్లాడుకుంటున్నారు. ఇషాన్‌తో పాటు శ్రేయస్ అయ్యర్‌ని కూడా బీసీసీఐ పట్టించుకోకపోవడం గమనార్హం. దేశవాళీ క్రికెట్‌ని చిన్నచూపు చూడట మే.. వారి కెరీర్‌కి గండి కొట్టిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## మౌలిక వసతులు కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి


**మల్కాజిగిరి,జూలై4 (జనంసాక్షి) :** గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని భవాని నగర్‌లో రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని ఆ కాలనీవాసులు బుధవారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కాలనీ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు.గత కొంతకాలంగా కాలనీలో మౌలిక వసతులతో పాటు సిసి రోడ్లు డ్రైనేజీ ఇతర పనులు పెండింగ్లో ఉన్నాయని నిధులు మంజూరు చేసి త్వరితగతిన పూర్తి చేయాలని కాలనీవాసులు ఎమ్మెల్యేలు కోరారు. సానుకూలంగా స్పందించిన ఆయన అధికారులతో చర్చించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేకల రాము యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సేవకు పదవులే ఉండనక్కరలేదు

### ప్రజా సేవ చేయడం ఒక సాహసం ఒక ధైర్యం

### ప్రజాప్రతినిధుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి




**నందిగామ జూలై 4 (జనం సాక్షి) :** ప్రజలకు సేవ చేయడానికి రాజకీయ పదవులే ముఖ్యం కాదని, పదవులు కొంతమేరకు అధికారాన్నియని, రాజకీయాల్లో కొనసాగే ప్రతి నాయకుడు పదవులు ఉన్నా లేకున్నా ప్రజాసేవలో, నిత్యం ప్రజల మధ్యలో ముందుండాలని, ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం అవ్వాలని మహబూబ్నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి సూచించారు. గురువారం కొత్తూరు మండలం ఇన్ముల్ నర్వ జేపీ దర్గా లో కొత్తూరు జెడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జడ్పిటిసి, ఎంపీటీసీ ప్రజాప్రతినిధుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా నందిగామ పాత్రికేయులు సన్మానించారు.

## అధికారుల అండదండలతో జోరుగా అక్రమ నిర్మాణాలు

### ఫిర్యాదులు బుట్ట దాఖలు చేస్తున్న వైనం

- 111 జీవోకు నిబంధనలకు తూట్లు
- బొల్లె వాని చెరువుకు పొంచిఉన్న ముప్పు



**శంషాబాద్, జూలై 4 (జనంసాక్షి) :**
ఫిర్యాదులు ఇచ్చిన వెంటనే అవి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవలసిన అధికారులు మీనా మేషాలు లెక్కిస్తున్నారు. అక్రమార్కులు అధికారుల అండదండలతో జోరుగా అక్రమ నిర్మాణాలు చేస్తున్నారు. ఫిర్యాదు చేసిన వాటిని బుట్టలు దాఖలు చేస్తున్నారు. కింది స్థాయి నుంచి జిల్లా స్థాయి అధికారుల వరకు అదే తంతు నడుస్తున్నది. ఫలితంగా అక్రమ నిర్మాణాలు ఎక్కడపడితే అక్కడే 111 జీవోకు తూట్లు పొడుస్తున్నారు. చర్యలు తీసుకోవాల్సిన అధికారులను అక్రమ నిర్మాణాదారులకు వతస్సు పలుకుతున్నారు. శంషాబాద్ మండల పరిధిలోని చౌదరి గూడ గ్రామ రెవెన్యూ లో అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. అక్రమ నిర్మాణాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తున్నది. చౌదరిగూడ గ్రామ పరిధిలోని సర్వేనెంబర్ 183 లో 3.20 ఎకరాల భూమిలో జీవో 111 నిబంధనలకు వ్యతిరేకంగా భారీ నిర్మాణాలు నిర్మిస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు. క్రింది భాగంలో ఉన్న బొల్లెవాని చెరువుకు వరద ప్రవాహాన్ని అడ్డుకుంటూ నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాల వల్ల చెరువుకు ప్రమాదం పొంచి ఉందని ఉపరితనంలో నిర్మిస్తున్న వాటిని కూల్చి వేయాలని ఇచ్చిన ఫిర్యాదులను అధికారులు పట్టించుకోవడం లేదు. స్థానిక పంచాయతీ కార్యదర్శి ఏ మాత్రం పట్టించుకోవడంలేదని మండల పంచాయతీ అధికారి ఆ తర్వాత డివిజనల్ జిల్లా పంచాయతీ అధికారికి పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు శూన్యం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినా తరువాత అధికారుల పాలనలో అక్రమ నిర్మాణాలు గతంలో ఎన్నడూ లేని విధంగా జోరుగా కొనసాగుతున్నాయి.
అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి



### తాళ్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు

111 జీవో పరిధిలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడానికి సంబంధిత అధికారులు వెనకడుగు వేస్తున్నారు. వారి చర్యలు అక్రమార్కులతో కుమ్మక్కైనట్లు కనిపిస్తున్నాయి. బొల్లె వాని చెరువు ఉపరితలంలో అక్రమ నిర్మాణం వల్ల చెరువుకు ప్రమాదం పొంచి ఉందని చర్యలు తీసుకోవాలని పలు మార్లు స్థానిక గ్రామ కార్యదర్శికి ఫిర్యాదు చేసినా స్పందించ లేదు. ఆ విషయంపై మండల పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేశాను. తర్వాత రాజేంద్రనగర్ డిఎల్‌పిఓకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోవడంలేదని నేరుగా డిపిఓకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. వారు సానుకూలంగా స్పందించి చౌదర్‌గూడ గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఎంపీఓ, డిఎల్‌పిఓలపై విచారణ జరిపి, అక్రమ నిర్మాణాలను అడ్డుకుంటామన్నారు.

## ఐక్యమత్యంతోనే గ్రామాల అభివృద్ధి

### పీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్.



**మొయినాబాద్, జూలై 4 (జనం సాక్షి) :** మొయినాబాద్ మండల పరిధిలోని నక్కలపల్లి, ఎతుబార్ పల్లి, తోలుకట్ట, గ్రామాల మౌలిక సదుపాయాల కొరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్ గారు సొంత నిధులు వెచ్చించి, నక్కలపల్లి గ్రామం నుండి తోల్కట్ట చౌరస్తా వరకు రహదారిని మరమ్మతులు చేయించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కడ ఉన్నా ఏ హోదాలో ఉన్న పుట్టిన ఊరును ,కన్నతల్లిని ఎప్పటికీ మరవద్దని, గ్రామాలలో ప్రేమాభిమానాలకు కొదువ ఉండదని, సొంత గడ్డకు సేవ చేసుకునే భాగ్యం కలిగినందుకు ఆనందంగా ఉందని,మూడు గ్రామాల ప్రజల అనుబంధం ,ఐకమత్యంతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని, మూడు గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐకమత్యంగా ముందుకు వచ్చి గ్రామ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ముందుకు రావాలని, భవిష్యత్తులో గ్రామాల నాయకులు అందరూ గ్రామాల అభివృద్ధికి శ్రమించాలని అన్నారు. గతంలో తాను ప్రాతినిధ్యం వహించిన ప్రాంతానికి సేవ చేయాలనే ఉద్దేశంతో ముందుకు రావడం హర్షించదగ్గ విషయమని మూడు గ్రామాల ప్రజలు ఆయనను అభినందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన పిసిసి సభ్యులు షాబాద్ దర్శన్ గారు మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రంలో గ్రామాల పరిస్థితి దయనీయంగా మారిందని ఎక్కడ చూసినా గ్రామాల కనెక్టివిటీ రోడ్లన్నీ అధ్వానంగా మారినాయని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాలు కల్పించి గ్రామాలు అభివృద్ధి వైపు దూసుకు వెళ్లే విధంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారంటీలు అమలు చేసే ప్రక్రియ కొనసాగుతుందని ,అతి త్వరలో రైతు రుణమాఫీ జరుగుతుందని, అర్హత కలిగిన లబ్ధిదారులందరికీ 6 గ్యారంటీల పథకాలు అందుతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మొయినాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తమ్మలి మానయ్య గారు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌండ్ల నిరంజన్ గౌడ్, కిసాన్ సెల్ అధ్యక్షులు బొక్క వెంకట్ రెడ్డి గారు, ఫిషర్ మాన్ కమిటీ మండల అధ్యక్షులు బిక్షపతి ముదిరాజ్, తోల్కట్ట మాజీ సర్పంచ్ బొలిగిద్ద సత్యనారాయణ, నక్కలపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు గౌరీ రవి, ఎత్తుబారుపల్లి మాజీ ఉపసర్పంచ్ బిక్షపతి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు గౌరీ కృష్ణ ,కొండ నరసింహులు గౌడ్, దేవదాస్, శ్రీశైలం, జంగయ్య, మహమ్మద్ జహంగీర్, బుచ్చయ్య, ఎల్లయ్య, గౌరీ శ్రీకాంత్, రవి ,రాజేష్ గౌడ్, ఎండి హరీఫ్, రాఘవేందర్, మహమ్మద్ అహ్మద్ ,కుమ్మరి సురేష్, సంగి మల్లేష్, ప్రభాకర్, లక్ష్మణ్, అర్జున్, రాజేష్, మల్లేష్, పెంటయ్య, గోపాల్, గ్రామ ప్రజలు మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
05 జూలై 2024

# ప్రభుత్వ భూములు ఆక్రమించిన వారిపై చర్యలు

- హుజూర్‌నగర్ నియోజక వర్గాన్ని రాష్ట్రంలో అగ్రగామిగా నిలుపుతా
- టియుఎఫ్ఐడిసి ద్వారా రూ.25 కోట్ల పనుల మంజూరు
- రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హుజూర్ నగర్, జులై 4 (జనంసాక్షి):** ప్రభుత్వ భూములు ఆక్రమించిన వారిపై చర్యలు తప్పవని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లీ అర్చన తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హుజూర్ నగర్ నియోజక వర్గాన్ని అగ్రగామిగా నిలిపేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తానని అన్నారు. గత ప్రభుత్వం హుజూర్ నగర్, కోదాడ, నేరేడు చర్ల మున్సిపాలిటీలకు టియుఎఫ్ఐడిసి నిధులను నిలిపివేసిందని మున్సిపల్ ముఖ్య కార్యదర్శి దానకిశోర్ తో సమీక్ష నిర్వహించారు. తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్ ద్వారా రూ. 25 కోట్ల లు మంజూరు చేయడం జరిగిందని వీటి ద్వారా పాత పనులను త్వరగా పూర్తి చేసి అలాగే కొత్త పనులను మొదలుపెట్టాలని పనులను నాణ్యతతో చేపట్టాలని మంత్రి సూచించారు. హుజూర్ నగర్ మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ భూముల ఆక్రమణ పై సత్వర చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను మంత్రి ఆదేశించారు. హుజూర్ నగర్ పట్టణానికి ఐటిఐ, మినీ స్టేడియం మంజూరు చేయడం జరిగిందని స్థల పరిశీలనకు స్థానిక ఆర్.డి.ఓ, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్, చైర్పర్సన్, వైస్ చైర్మన్ కమిటిగా ఏర్పడి స్థల పరిశీలన చేయాలని ఆదేశించారు. పట్టణ నడి బొడ్డున స్టేడియం స్థలం చూడాలని అదేవిధంగా రామస్వామి గుట్ట వద్ద స్థలాలను ఆక్రమించిన వారిని గుర్తించి వివరాలు అందించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అంతకు ముందు హుజూర్ నగర్ రామస్వామి గుట్ట వద్ద క్రిష్టియన్ల సమాధుల తోట స్థల పరిశీలనను జిల్లా కలెక్టర్, స్థానిక ప్రజాప్రతినిధులు, క్రిష్టియన్ ల పెద్దలతో కలసి స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ సంపత్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు , ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు బ్లాక్‌ల కోసం పోరాటం!

(ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి)




సింగరేణి ఐక్యకార్మిక సంఘాల ఆధ్వర్యంలో హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో గనులు ప్రవేటీకరణరించడానికి వ్యతిరేకంగా రౌండ్ టేబుల్ జరిగింది. హెచ్ఎంఎస్, ఐఎఫ్టియు, ఏఐఎఫ్టియు తెలంగాణ ఉద్యోగుల సంఘం, టిఎన్టియుసి ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో జరిగిన రౌండ్ టేబుల్‌కు రియాజ్ అహ్మద్ అధ్యక్షత వహించారు. సమావేశం లో ప్రొఫెసర్ హరగోపాల్, కోదండరాం, విమలక్క, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ అనురాధ బోసు, టి శ్రీనివాస్, కామెర గట్టయ్య, పెద్దపల్లి సత్యనారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఐదు డిమాండ్లను సాధించడానికి కార్యాచరణను రూపొందించడం జరిగింది. ఈ ఐదు డిమాండ్లలో మొదటిది కేంద్రం తలపెట్టిన బొగ్గు బ్లాక్‌ల వేలం ప్రక్రియ నుండి తెలంగాణ బొగ్గు బ్లాక్ లను తొలగించాలి. రెండు తెలంగాణ భూ కడుపులో ఉన్న బొగ్గు బ్లాక్లు సింగరేణికే కేటాయించాలి. మూడవది ఓపెన్ కాస్ట్ పేరిట జరుగుతున్న సాగుభూముల విధ్వంసాన్ని ఆపాలి నాలుగు ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులకే ప్రాజెక్టులను కేటాయించాలి. ఐదు రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి 5 కొత్త భూగర్భగనులను తెరచి పరుగుపందెం ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి అని సంఘాల ఐక్యవేదిక నిర్ణయం తీసుకుంది. భవిష్యత్తు పోరాటాల కార్యచరణ, తీర్మానాలు చేశారు. ఈ నెల 7, 2024 నుండి జులై 25 వరకు సింగరేణి వ్యాప్తంగా జీఎం ఆఫీసుల ముందు ధర్నాలు, రెండు, అదే నెల 29న, కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు ఒకరోజు నిరాహార దీక్ష, మూడు ఆగస్టు మొదటి వారంలో ఇందిరాపార్క్ వద్ద ఒకరోజు దీక్ష, నాలుగు ముఖ్యమంత్రి గారిని కలవడం జరుగుతుంది. ఐదు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రిని కలవడం ఆరు ఆగస్టు నెలలో కోల్బెల్ట్ ప్రాంతంలో ఐదు బహిరంగ సభలు 1న మందమర్రిలో 2న శ్రీరాంపూర్‌లో 3న గోదావరిఖనిలో 4న భూపాలపల్లిలో 5న కొత్తగూడెం కేంద్రం దిగి రాకపోతే కలిసివచ్చే సకల జనుల సమ్మె పిలుపుకు నిర్ణయం తీసున్నారు. రౌండ్ టేబుల్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను కార్మిక సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ రియాజ్ అహ్మద్ ప్రకటించారు.

# విభజన సమస్యలు పరిష్కారం కావాల్సిందే..

- ఇద్దరు సిఎంల మధ్య చర్చలు స్వాగతిస్తున్నా
- మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ వెల్లడి



**హైదరాబాద్, జూలై4 (జనంసాక్షి) :** విభజన సమస్యలు పరిష్కరించాలని తానూ కోరుకుంటున్నట్లు బిఆర్ఎస్ నేత, మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ చెప్పుకొచ్చారు. ఈనెల 6న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ముఖ్యమంత్రుల సమావేశం ప్రగతి భవన్‌లో ఏర్పాటు చేయడం సంతోషకరమని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఎన్డీయే కూటమిలో చంద్రబాబు కీలకమైన వ్యక్తిగా మారారు. రెండు రాష్ట్రాలకు ప్రయోజనం చేకూరే విధంగా కేంద్ర ప్రభుత్వంపై ఇద్దరు సీఎంలు ఒత్తిడి తేవాలని మాజీ మంత్రి కోరారు. చంద్రబాబు, రేవంత్ రెడ్డి సహచరులు కాబట్టి ఈ సమావేశంలో విభజన అంశాలు కొలిక్కి వస్తాయని అందరూ అనుకుంటున్నారు. సందర్భంగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ..' ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయి 10సంవత్సరాలైంది. అయినా ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి. రాష్ట్రం విడిపోయిన సమయంలో తెలంగాణకు చెందిన ఏడు మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో కలిపారు. ఏడు మండలాలను కలపకపోతే సీఎంగా బాధ్యతలు తీసుకోనని ప్రధాని మోడీకి అప్పట్లో చంద్రబాబు చెప్పారు. ఇప్పుడయినా మా మండలాలను మాకు ఇవ్వాలి. కృష్ణా, గోదావరి నదులపై కూడా ఇద్దరు ముఖ్యమంత్రులు చర్చించి నిర్ణయం తీసుకోవాలి. ఇరురాష్ట్రాలకు చెందిన ఆస్తుల పంపిణీ అంశం పరిష్కరించాలని కోరుతున్నా. హైదరాబాద్ చుట్టుపక్కల చాలా విలువైన ప్రభుత్వ ఆస్తులు ఉన్నాయి. వాటిని తెలంగాణ ప్రజలు కాపాడుకోవాలి. మేము విజయవాడలో గుంట జాగా అడుగుతున్నామా, తిరుపతిలో వాటా ఇవ్వమంటున్నామా?. తెలంగాణ, ఏపీ ప్రజల మధ్య మళ్లీ విభేదాలు లేకుండా ఈనెల 6న తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమావేశం నిర్వహించాలి' అని అన్నారు.

## సింగరేణి ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా

# ఐఎన్‌టీయూసీ మహాధర్నా

- మందమర్రి జిఎం ఆఫీస్ ముట్టడి

(మందమర్రి, జనం సాక్షి)



సింగరేణి ప్రవేటికరణకి వ్యతిరేకంగా మొదటి విడతగా సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియాలలో జిఎం ఆఫీస్ల ముందు గురువారం మహా ధర్నా కార్యక్రమంలో భాగంగా ఐఎన్టియుసి మందమర్రి వైస్ ప్రెసిడెంట్ దేవి భూమయ్య అధ్యక్షత మందమర్రి జిఎం ఆఫీస్ ముందు మహా ధర్నా జిఎం ఆఫీస్ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జిఎం కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఐఎన్టియుసి సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కాంపెల్లి సమ్మయ్య మాట్లాడుతూ 100 ఏళ్ల చరిత్ర ఉన్న సింగరేణి ను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసి ఇక్కడ వేలాది కార్మికుల నోట్లో మట్టి కొట్టాలని చూస్తుందని కేంద్ర ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. అంతే కాకుండా కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక మరియు సింగరేణి ప్రాంత అభివృద్ధి వ్యతిరేక చర్యల వల్ల తెలంగాణా బిడ్డలు గడిచిన పది సంవత్సరాలలో ఎటువంటి అభివృద్ధి లేకుండా అప్పుల తెలంగాణ గా గత బిఆర్ఎస్ పాలకులు చేసి నిరుద్యోగుల జీవితాల తో ఆడుకున్నారని .

అధికారం లో ఉన్న 10 ఏళ్లు కేంద్రం లో ఉన్న బి. జే. పి తో అంటకాగి,ఎంఎం డిఆర్ -2015 చట్టానికి తెలంగాణ ప్రాంత బిఆర్ఎస్ 13 మంది ఎం.పి లు మద్దతు తెలియజేసి ప్రయివేటీకరణ ను ప్రోత్సహించారని, పేదలను కొట్టి పెద్దలకు సంపద ను దోచి పెట్టాలన్న సిద్ధాంతం తో కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందని. ఇదేనా వికసిత్ భారత్ ఇటువంటి స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారని, 100 ఏళ్లు చరిత్ర 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యం గల సింగరేణి ఉనికే లేకుండా చేస్తాము అని ఆలోచిస్తే మరో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున లేస్తుందని . ఎంఎం డిఆర్‌ఆక్ట్ లో 17( ఏ )క్లాస్ ప్రకారం బొగ్గు బ్లాకుల ను ప్రభుత్వ రంగ సంస్థలకు అలాట్ చేసే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉన్నదని తెలిసి కూడా వేలం వేయడం దేనికి సంకేతమని అంతే కాకుండా సింగరేణి సంస్థ కు బొగ్గు ఉత్పత్తి లో అపార అనుభవం ఉందని కోల్ ఇండియాకి దీటుగా ఉత్పతి సాధిస్తుందని వరుస లాభాలు గడిస్తూ, కార్మికులు కష్టపడేతత్వం గల వాళ్ళు ఉండి మంచి అధికారులు కూడా ఉన్నపుడు ఇవ్వన్నిటినీ పరిగణ లోనికి తీసుకోకుండా పెట్టుబడి దారుల జేబులు నింపడమేనా బి.జే.పి అంత్యోదయ నినాదమని, గతంలో కాంగ్రెస్ నాయకురాలు దివంగత నేత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ఈ బొగ్గు గనులను ప్రభుత్వ రంగ సంస్థలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి ఉంటే ఇప్పుదున్న బి.జే పీ మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థల ను వారి స్నేహితులైన పెద్ద పెద్ద పెట్టుబడి దారులకు అప్పజెప్పుతున్నారని, అందుకే ఐఎన్టియుసి తరుపున ఈ బొగ్గు బ్లాకుల విషయమై తెలంగాణ ముఖ్య మంత్రి ని ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క గార్ని,ఐటి శాఖ మంత్రి వర్యులు శ్రీధర్ బాబు మరియు కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డి ని అలాగే ప్రభుత్వ పెద్దలను ఈ సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేల ను కలిసి బొగ్గు బ్లా సింగరేణి సంస్థ కే ఇవ్వాలని కోరుతామని .

ఒకవేళ కేంద్ర ప్రభుత్వం సింగరేణి సంస్థ కు ఇట్టి బొగ్గు బ్లాకుల ఇవ్వని ఎడల మా ఇంటెక్ జాతీయ అధ్యక్షులు సంజీవ రెడ్డి గ నాయత్వములో సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో విడతల వారీగా పోరాటాలు చేయటం కోసం కార్యాచరణ చేశామని అందులో బాగంగా మొదటి విదుత లో బాగంగా బుధవారం ఆఫీస్ యందు మహా ధర్నా, ఆఫీస్ ముట్టడి కార్యక్రమం నిర్వహించామని తదుపరి కార్యాచరణ కూడా త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు. ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య మాట్లాడుతూ సింగరేణి కార్మికుల పొట్ట కొట్టాలని చూస్తున్న మోడీకి కార్మికులు తప్పక గుణపాఠం చెబుతారని, జనక్ ప్రసాద్ పిలుపు మేరకు ఎటువంటి పోరాటాలకైన ఐఎన్ టి యు సి శ్రేణులు ఎల్లపుడూ సిద్ధంగా వుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పుల్లురి లక్ష్మణ్, కేంద్ర కమిటీ నాయకులు మిట్ట సూర్య నారాయణ, వెంకటస్వామి,ఏరియా కార్యదర్శులు బత్తుల వేణు, భిక్షపతి, నాయకులు కారుకురి తిరుపతి, శంకర్ రావు,కల్పన, జాడి లలిత, శనిగరపు రాములు, .రమేష్, సాంబయ్య, సదయ్య, శివ, సుదర్శన్ రెడ్డి, దొడ్ల కిషోర్, హనుమండ్ల రాజేంద్ర ప్రసాద్ , కలమండ స్వామి, కృష్ణమోహన్, కన్నయ్య, ఇదునూరి బాపు, సంగ బుచ్చయ్య, రవి కిరణ్, గొర్ల శ్రీనివాస్, వై.సత్యనారాయణ, జగన్నాథ్ చారి, సంపత్, చంద్రమౌళి,చిలక రాజనర్సు, పెద్దపల్లి రాజన్న, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# వెలిచాలను కలిసిన కార్పొరేటర్లు

**కరీంనగర్, జూలై 4 (జనంసాక్షి) :** కరీంనగర్ కాంగ్రెస్ కార్పోరేటర్లు కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. తమతమ డివిజన్లలో చేపట్టి అర్ధాంతరంగా ఆగిపోయిన పనులు, ప్రజలు పడుతున్న ఇబ్బందులను రాజేందర్ రావు దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే పెండింగ్లో ఉన్న పనులకు సంబంధించిన నిధులను విడుదల చేసి పనులను పూర్తి చేయాలని కోరారు. కార్పొరేటర్ల విజ్ఞప్తి మేరకు సానుకూలంగా స్పందించిన వెలిచాల రాజేందర్ రావు... ఈ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటివరకు చేపట్టిన పనులే కాకుండా ఇంకా చేపట్టాల్సిన పనులపై ప్రణాళికలు సిద్ధం చేసి కరీంనగర్ అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. తమ సమస్యను ఓపికగా విని సానుకూలంగా స్పందించిన వెలిచాల రాజేందర్ రావుకు కరీంనగర్ 11వ డివిజన్ కార్పొరేటర్ ఆకుల నర్మదా నర్సన్న కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు.

# తెలంగాణలో పుంజుకుంటాం



*తెలంగాణలో పుంజుకుంటామని, ఏపీలో ఆరాచక పాలనకు చరమగీతం పాడామని, టీడీపీ కూటమి అఖండ మెజార్టీతో అధికారంలోకి వచ్చిందని టీడీపీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు వంచ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఏపీలో టీడీపీ అధికారం చేపట్టిన నేపథ్యంలో తెలంగాణలోనూ కార్యకర్తల్లో ఉత్సాహం వచ్చింది. ఇదే నేపథ్యంలో తెలంగాణలో పార్టీకి పునరుత్తేజం తీసుకొచ్చేందుకు, కార్యకర్తల్లో ధైర్యం నింపేందుకు ఆయన 'జనంసాక్షి'తో మాట్లాడారు. ఆ మాటల సారాంశం ఆయన మాటల్లోనే..*

*- కరీంనగర్ బ్యూరో, జూలై 4 (జనంసాక్షి) :*

- ఏపీలో కౌరవ సభ స్థానంలో గౌరవ సభ ఏర్పడింది
- తెలంగాణ నుంచి టీటీడీ బోర్డు మెంబర్ అవకాశం కల్పించాలి
- 'జనంసాక్షి'తో టీడీపీ కరీంనగర్ పార్లమెంటు నియోజక వర్గ అధ్యక్షులు వంచ శ్రీనివాస్ రెడ్డి

Interview

ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి చంద్రబాబు నాయుడు అలుపెరుగని పోరాటం చేశారు. ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షునిగా ఎమ్మెల్యే పళ్ళ శ్రీనివాస్ రావుని నియమించారు. మరి తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పరిస్థితి ఏంటని, తెలంగాణలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎవరని ఆ నియామకం ఎప్పుడు జరుగుతుందని కార్యకర్తలు ఎదురుచూస్తున్నారు. తెలంగాణలో పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రణాళికలు రచిస్తున్నారు తెలంగాణలో ఈసారి పక్కా వ్యూహంతో తిరిగి తెలుగుదేశం పార్టీ పుంజుకునేందుకు సిద్ధమవుతుంది. పూర్వపు ఉత్సాహంతో నాయకులు పని చేయాల్సిన అవసరం ఉంది. తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్ష పదవి కోసం మొదటి నుంచి పార్టీకి పని చేస్తున్న వారికి అవకాశం ఇవ్వాలి. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ అసాధారణ గెలుపు తెలంగాణలో పార్టీ కేడర్‌లోనూ జోష్ నింపింది. అదే ఉత్సాహంతో తెలంగాణ రాష్ట్రంలో పార్టీని తెలంగాణ అంతటా విస్తరిస్తాం. పార్టీ తెలంగాణ అంతటా బలోపేతమై ప్రతిపక్ష బీఆర్ఎస్‌కు చెక్ పెట్టేలా ముందుకు వెళ్లాలని అధినాయకత్వం సమాలోచనలు చేస్తున్నది. కొద్దిరోజుల క్రితం చంద్రబాబు నాయుడు తెలంగాణ తెలుగుదేశం పార్టీ నేతలతో హైదరాబాదులో ఆయన నివాసంలో ప్రత్యేక భేటీ అయ్యారు. తెలంగాణలో రాజకీయ పరిస్థితులపై ఆరా తీశారు.

## పార్టీకి కొత్త నాయకత్వం అవసరం

తెలంగాణలో పార్టీకి అధ్యక్షులు లేక కార్యక్రమాలు స్తంభించిపోయాయి. ఎనిమిది నెలలుగా తెలంగాణ తెలుగుదేశం పార్టీ చీఫ్ పదవి ఖాళీగా ఉంది. అయితే ఈసారి యువతకు అధ్యక్షుడు బాధ్యతలు అప్పగిస్తారని తెలిసింది. పార్టీలో సీనియర్ నాయకులు పోలిట్ బ్యూరో సభ్యులు అరవింద్ కుమార్ గౌడ్, జాతీయ అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే, పోలిట్ బ్యూరో సభ్యులు బక్కిని నరసింహులు, జాతీయ అధికార ప్రతినిధి తిరునగిరి జోష్ణ, సామ భూపాల్ రెడ్డి, పొగాకు జయరాం అధ్యక్ష పదవిని ఆశిస్తున్నారు. వీరు పేర్లను చంద్రబాబు నాయుడు పరిశీలిస్తున్నట్టు త్వరలోనే తెలంగాణ తెలుగుదేశం పార్టీకి అధ్యక్షున్ని నియమిస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. అధ్యక్ష పదవి అంటే ఆర్థిక, అంగబలంతో పాటు సమర్థవంతమైన నాయకత్వాన్ని కలిగి ఉండి పార్టీని నడపగల సత్తా కలిగి ఉన్న వారిని చేయాలి. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థులను పోటీలో దింపనున్నాం.

## ఏపీలో నామినేటెడ్ పోస్టుల కోసం ఆశలు

కష్ట కాలంలో పార్టీని అంటిపెట్టుకొని ముందుకు నడిపించిన వారికి తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులుగా లేక మరే ఇతర నామినేటెడ్ పోస్టులలో అవకాశం కల్పిస్తారని ఆశగా చూస్తున్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో నేను చేసిన సేవలను గుర్తించి పార్టీలో చేసిన పదవులకు గుర్తింపుగా తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యునిగా నియమించాలి. రెండుసార్లు కార్పొరేటర్‌గా పోటీ చేయడం, యువత ప్రచార కార్యదర్శిగా, పార్లమెంటు ప్రధాన కార్యదర్శిగా, గత రెండు సంవత్సరాల నుండి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులుగా యాక్టివ్ గా పని చేస్తూ పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్నాను. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులుగా అవకాశం కల్పించాలని కార్యకర్తలు, నాయకులు కోరుతున్నారు.

# చల్లగరిగలో ఆస్కార్ గ్రంథాలయం ప్రారంభం

- పాల్గొన్న ఎమ్మెల్యే జీఎస్సార్, ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్..
- సభలో చంద్రబోస్ కు సన్మానాలు, అభినందనలు..



**చిట్యాల/ జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం చల్లగరిగ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆస్కార్ గ్రంథాలయం గురువారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, సినీ గేయ రచయిత, ఆస్కార్ అవార్డు గ్రహీత కనుకుంట్ల చంద్రబోస్ తో కలిసి గ్రంథాలయ భవనాన్ని ప్రారంభించారు. ఆస్కార్ అవార్డు కు గుర్తుగా సినిగేయ రచయిత చంద్రబోస్, సుచిత్ర దంపతులు తమ సొంత నిధులతో రూ.36 లక్షలు ఖర్చు చేసి, స్వగ్రామమైన చల్లగరిగలో నూతన గ్రంథాలయ భవన నిర్మాణాన్ని నిర్మించారు. బుధవారం సాయంత్రమే చంద్రబోస్ సుచిత్ర దంపతులు హైదరాబాద్ నుండి బయల్దేరి చల్లగరిగకు చేరుకున్నారు. గురువారం ఉదయం నూతన గ్రంథాలయ భవనంలో వేద పండితుల సమక్షంలో హోమాలు కాల్చుతూ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని చంద్రబోస్‌తో కలిసి గ్రంథాలయ భవనాన్ని ప్రారంభించి, గ్రంథాలయం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చంద్రబోస్‌ను ఎమ్మెల్యే సత్యనారాయణరావు అభినందించారు. శివాలయం, గ్రంథాలయం అభివృద్ధికి తన వంతుగా 10 లక్షల రూపాయలు కేటాయిస్తున్నట్లు ఎమ్మెల్యే సభాముఖంగా చెప్పారు.

## చంద్రబోస్ దంపతులకు ఘన సన్మానం

రూ.36 లక్షల వ్యయంతో గ్రంథాలయ భవన నిర్మాణాన్ని ఆరు నెలల వ్యవధిలోనే నిర్మించి పాఠకులకు అందుబాటులోకి తీసుకువచ్చిన చంద్రబోస్ సుచిత్ర దంపతులను ఈ సందర్భంగా పలువురు ముఖ్యులు, ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. శాలువాలు, మెమొంటో లతో అధికారులు, గ్రామస్తులు, చిన్ననాటి స్నేహితులు, గురువులు, బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని ఘన సన్మానం చేశారు. ఆస్కార్ అవార్డుతో ప్రపంచ ఖ్యాతి పొందిన చంద్రబోస్ మరిన్ని అవార్డులు సొంతం చేసుకోవాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు.

## విద్యార్థినిలకు బహుమతులు అందజేసిన చంద్రబోస్

గ్రంథాలయ భవనం ప్రారంభోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని ఆయా పాఠశాలల విద్యార్థినిలకు గ్రంథాలయంపై పోటీ పరీక్షలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు చంద్రబోస్ చేతుల మీదుగా ప్రథమ రూ.2వేలు, ద్వితీయ రూ.15వందలు, తృతీయ వెయ్యి రూపాయలు, కన్సొలేషన్ గా రూ. 500లు నగదు బహుమతులను అందజేశారు. అదేవిధంగా ఇదే గ్రామానికి చెందిన జాలిగపు అవినాష్ అనే వ్యవసాయ శాఖ ఉన్నతాధికారి స్థానిక ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు గోల్డ్, సిల్వర్ మెడల్ తో పాటు నగదు బహుమతులు ఏర్పాటు చేయగా, ఈ బహుమతులను చంద్రబోస్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ డైరెక్టర్ నరసింహారెడ్డి, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, తెలంగాణ పౌర గ్రంథాలయ శాఖ డైరెక్టర్ ఏ.వి.ఎన్. రాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి తూర్పాటి శ్రీలత, స్థానిక స్పెషల్ ఆఫీసర్ రామకృష్ణ, కుటుంబసభ్యులు కనుకుంట్ల నర్సయ్య, రాజేందర్, కోటి తో పాటు విజయ్ నాయక్, రాజా, కామిడి సతీష్ రెడ్డి, నర్సింహమూర్తి, రాంమోహన్, శ్రీహరి, దావు వీరారెడ్డి, గూట్ల తిరుపతి, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370